www.peoplesnews.in

పీపుల్స్ న్యూస్

హైదరాబాద్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 180 మంగళవారం, నవంబర్ 17, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



అమెరికా ఆధిపత్యంపై
ఆసియాలో నిరసనలు

● ట్రంప్ పర్యటనకు ఫిలిప్పీన్స్‌లో వ్యతిరేకత ● పశ్చిమాసియా యుద్ధం ఆపాలని, అమెరికా జోక్యం నిలిపివేయాలని డిమాండ్

మనీలా,నవంబర్ 16 : ఆసియా దేశాలపై ఆధిపత్యం కోసం అమెరికా అనుసరిస్తున్న రాజకీయ, ఆర్థిక వ్యూహాలకు వ్యతిరేకంగా ఫిలిప్పీన్స్ రాజధాని మనీలాలో నిరసనలు వెల్లువెత్తాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పర్యటన నేపథ్యంలో వామపక్ష సంఘాలు, విద్యార్థులు, కార్మికులు ఆందోళనలు నిర్వహించారు. పశ్చిమాసియా యుద్ధాన్ని నిలిపివేయాలని, అమెరికా జోక్యాన్ని అడ్డుకోవాలని, అమెరికా

మిగతా2లో...

ఆర్టీసీ పగ్గాలు చేపట్టిన
అనిల్ కుమార్

తెలంగాణ ఆర్టీసీ నూతన వైస్ చైర్మన్, ఎండీగా బాధ్యతల స్వీకరణ

వై. నాగిరెడ్డి స్థానంలో నియామకం..

బస్‌భవన్‌లో బాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐపీఎస్ అధికారి


2లో



విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్టుగా
సరఫరా ఉండాలి

రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకోవాలి

రైతులు, గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ అందించాలి

అధికారులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశం

హైదరాబాద్,నవంబర్ 16 : రాష్ట్రంలో విద్యుత్ వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో డిమాండ్‌కు అనుగుణంగా సరఫరా ఉండేలా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ డిమాండ్, సరఫరా మధ్య వ్యత్యాసం లేకుండా చూడాలని, రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని సూచించారు. రానున్న రబీ సీజన్‌లో రైతులతో పాటు గృహ, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు నిరంతరాయంగా విద్యుత్ అందించాలని స్పష్టం చేశారు.సోమవారం హైదరాబాద్‌లోని

మిగతా2లో...

రామోజీ సేవలు చిరస్మరణీయం

రామోజీ జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తాం: చంద్రబాబు

తొమ్మిది రంగాల్లో విశిష్ట సేవలందించిన వారికి ఎక్సలెన్స్ అవార్డులు ప్రదానం:కేంద్ర హోంమంత్రి అమిత్ షా



అమరావతి,నవంబర్ 16: రామోజీ సంస్థల వ్యవస్థాపకుడు రామోజీరావు సమాజానికి అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా కొనియాడారు. వ్యక్తులు తమ కృషి, పట్టుదలతో సంస్థలుగా, వ్యవస్థలుగా ఎదుగు తారని, అలాంటి అరుదైన వ్యక్తుల్లో రామోజీ రావు ఒకరని పేర్కొన్నారు. రామోజీరావు 90వ జయంతిని పురస్కరించు కుని సోమవారం విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో నిర్వహించిన రామోజీ ఎక్సలెన్స్

మిగతా2లో...

పోలీసు బ్యాండ్లతో దేశ సమైక్యతకు
సంగీత సవ్వడి

హైదరాబాద్‌లో 27వ అఖిల భారత పోలీసు బ్యాండ్ పోటీలు ప్రారంభం

25కు పైగా బృందాలు.. 1,500 మంది కళాకారుల ప్రతిభా ప్రదర్శన


2లో

కుటుంబంపై నిజాలు చెప్పేందుకే
ఆత్మకథ: సోనియా

'బిలాంగింగ్' పుస్తకాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ అగ్రనేత

తల్లిదండ్రుల అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురైన రాహుల్



న్యూఢిల్లీ,నవంబర్ 16: తన కుటుంబంపై ఎన్నో ఏళ్లుగా తప్పుడు కథనాలు ప్రచారంలోకి వచ్చాయని, వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతోనే ఆత్మకథ రాసినట్లు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తెలిపారు. 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పేరుతో రచించిన పుస్తకాన్ని సోమవారం న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీతో పాటు పలువురు ప్రతిపక్ష నేతలు పాల్గొన్నారు.తన అత్త ఇందిరాగాంధీ, భర్త రాజీవ్‌గాంధీ, పిల్లలు రాహుల్, ప్రియాంక గురించి వాస్తవాలకు దూరంగా అనేక కథనాలు ప్రచారమయ్యాయని సోనియా పేర్కొన్నారు. వాటికి తన అనుభవాల ద్వారా సమాధానం చెప్పాలనే ఉద్దేశంతో పుస్తకం రాసినట్లు వివరించారు. మొదట్లో రచనకు సంకోచించినప్పటికీ రాహుల్, ప్రియాంక ప్రోత్సాహంతో ముందుకు వచ్చినట్లు తెలిపారు.ఇటలీ నుంచి భారత్‌కు వచ్చి కొత్త కుటుంబం, సంస్కృతి, సంప్రదాయాలకు అలవాటు పడిన అనుభవాలను పుస్తకంలో వివరించినట్లు చెప్పారు.

మిగతా2లో...


2లో

ఖేలో ఇండియా గేమ్స్‌కు
పటిష్ఠ ఏర్పాట్లు

డిసెంబర్ 11 నుంచి 22 వరకు తెలంగాణలో జాతీయ క్రీడా పోటీలు

ఆరు నగరాల్లో నిర్వహణ.. సుమారు 8 వేల మంది క్రీడాకారులు, ప్రతినిధుల రాక

ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించేందుకు
అనుమతివ్వాలి

సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఇండియా కూటమి నేతలు

ఎన్నికల సంఘానికి 48 ప్రశ్నలు.. అఫిడవిట్‌లో సమాధానాలు లేవని అభ్యంతరం



2లో

హరీశ్‌రావు అవినీతిపై
విచారణ జరగాలి: కవిత

ప్రజాక్షేత్రంతో పాటు న్యాయపోరాటం చేస్తాం

త్వరలో భైరవ వాహనంతో రాష్ట్రవ్యాప్త యాత్ర


2లో

విద్యుత్ డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాభవన్‌లో ఇంధన శాఖ అధికారులతో రాష్ట్ర విద్యుత్ సరఫరా పరిస్థితిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్, సరఫరా నిర్వహణ, అందుబాటులో ఉన్న వనరులు, మౌలిక సదుపాయాల విస్తరణతో పాటు రానున్న రబీ సీజన్‌కు విద్యుత్ సంస్థలు చేపడుతున్న ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో విద్యుత్ అవసరాలు మరింత పెరిగే అవకాశమున్నందున అందుకు తగిన విధంగా ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. **పెరిగిన విద్యుత్ డిమాండ్** రాష్ట్రంలో ఏటా విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతోందని భట్టి విక్రమార్క తెలిపారు. గత ఏడాది నవంబర్ 16న రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 8,522 మెగావాట్లుగా ఉండగా, ఈ ఏడాది అదే తేదీన 12,802 మెగావాట్లకు చేరిందని పేర్కొన్నారు. అదేవిధంగా అక్టోబర్ 16న 20,018 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైనప్పటికీ విద్యుత్ సంస్థలు సమర్థవంతంగా సరఫరా చేయడం అభినందనీయమన్నారు. డిమాండ్ పెరిగినప్పటికీ వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ అందించడంలో అధికారులు చూపిన పనితీరును ప్రశంసించారు. **రబీ సీజన్‌పై ప్రత్యేక దృష్టి** రానున్న రబీ సీజన్‌లో దీర్ఘకాలిక పొడి వాతావరణం ఉండే అవకాశాలున్నాయని, దీంతో విద్యుత్ వినియోగం ఒక్కసారిగా పెరిగే పరిస్థితులు ఏర్పడవచ్చని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి అవసరమైన విద్యుత్‌ను సమకూర్చుకోవాలని ఆదేశించారు.

ముఖ్యంగా వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రైతులకు సాగు సమయంలో నిరంతర విద్యుత్ అందించడంతో పాటు గృహ, వాణిజ్య, పారిశ్రామిక అవసరాలకు కూడా సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. **జలవిద్యుత్ ఉత్పత్తిలో లోటు ఉన్నా సరఫరా** వర్షాభావ పరిస్థితుల కారణంగా జలవిద్యుత్ ఉత్పత్తిలో సుమారు 4,000 మెగావాట్ల కొరత ఏర్పడినప్పటికీ ఖరీఫ్ సీజన్‌లో రైతులతో పాటు అన్ని రంగాల వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేసినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరాలో ఎదురయ్యే సవాళ్లను అధిగమిస్తూ వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించేందుకు సంస్థలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

కొత్త సబ్‌స్టేషన్ల ఏర్పాటు పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఇందులో భాగంగా దావూద్‌ఖాన్‌గూడ, బడంగ్‌పేట ప్రాంతాల్లో కొత్తగా నిర్మించిన రెండు 33/11 కేవీ సబ్‌స్టేషన్లను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు. విద్యుత్ డిమాండ్ పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థలను సమర్థంగా నిర్వహించాలని భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. ప్రజలకు, రైతులకు విద్యుత్ పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఈ సమీక్షలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, టీజీఎన్‌పీడీసీఎల్ ఎండీ జితేష్ వి. పాటిల్, డైరెక్టర్లు శివాజీ, చక్రపాణి, నరసింహతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించేందుకు అనుమతివ్వాలి

న్యూఢిల్లీ,నవంబర్ 16 :ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించేందుకు అనుమతించాలని ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టును కోరారు. ఈ మేరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు, ఎన్నికల సంఘం ఐటీ విభాగం డైరెక్టర్ జనరల్‌కు 48 ప్రశ్నలు సంధించేం దుకు అనుమతి ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీతో పాటు మరో పది మంది కూటమి నేతలు ఈ అభ్యర్థనలో భాగస్వాములయ్యారు.ఎన్నికల సంఘం సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో తమ సందేహాలకు సరైన సమాధానాలు ఇవ్వలేదని ఇండియా కూటమి నేతలు అభ్యంతరం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ నిర్వహించాలని ఎవరు నిర్ణయించారు? అందుకు ఎప్పుడు ఆమోదం తెలిపా రు? ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చేందుకు ఉపయోగించే ఫారం-6లో మార్పులు చేయాలని ఎవరు నిర్ణయిం చారు? ఈ నిర్ణయాలకు ఎన్నికల కమిషనర్లందరి ఆమోదం ఉందా? అనే ప్రశ్నలను లేవనెత్తారు.అలాగే ఎన్నికల సంఘానికి చెందిన ఈఆర్ఓనెట్, ఈసీఐనెట్ డిజిటల్ వ్యవస్థలను కేంద్రీకరించాలనే నిర్ణయం ఎవరు తీసుకున్నారు? ప్రధాన ఎన్నికల కమిషనర్ తీసుకున్న నిర్ణయాలతో మిగిలిన ఇద్దరు కమిషనర్లు ఎన్నిసార్లు విభేదించారు? వారి అభ్యంతరాలు అధికారికంగా నమోదు చేశారా? అనే అంశాలపై వివరాలు కోరారు.గతంలో ఎన్నికల సంఘం దాఖలు చేసిన అఫిడవిట్లు తమ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వలేదని ప్రతిపక్ష నేతలు పేర్కొన్నారు.48 ప్రశ్నలకు సంబంధిత అధికారులు అఫిడవిట్ల రూపంలో సమాధానాలు ఇవ్వాలని కోరారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ నేపథ్యంలో ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయంగా, న్యాయపరంగా చర్చ మరింత వేడెక్కింది.ఎన్నికల సంఘం మాత్రం ఎస్ఐఆర్‌కు సంబంధించిన కీలక నిర్ణయాలన్నీ ముగ్గురు సభ్యుల ఏకాభిప్రాయంతోనే తీసుకున్నామని ఇప్పటికే కోర్టుకు తెలిపింది.ప్రతిపక్ష కూటమి లేవనెత్తిన ప్రశ్నలపై సుప్రీంకోర్టు ఎలా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

రామోజీ సేవలు చిరస్మరణీయం

(మొదటి పేజీ తరువాయి)

అవార్డుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొన్నారు. తొమ్మిది రంగాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ.. కృష్ణా జిల్లాలోని సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన రామోజీరావు తన కృషి, పట్టుదలతో ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. తెలుగు పాఠకులకు ప్రతిరోజూ తాజా సమాచారాన్ని అందించాలనే లక్ష్యంతో ఆయన చేసిన కృషి అభినందనీయమన్నారు. దేశంలోని రాజకీయ, సామాజిక అంశాలపై ఆయనకు లోతైన అవగాహన ఉండేదని, సమస్యలను విశ్లేషించి పరిష్కారాలను సూచించడంలో ప్రత్యేకత చూపేవారని గుర్తుచేశారు.రామోజీరావు సూచించిన రాజకీయ విశ్లేషణలు అనేక సందర్భాల్లో నిజమయ్యాయని అమిత్ షా పేర్కొన్నారు. సినిమా రంగానికి కూడా ఆయన విశేష సేవలు అందించారని, రామోజీ ఫిలింసిటీ సినీ నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను ఒకే చోట కల్పిస్తోందని అన్నారు.ం

రామోజీరావుకు పద్మవిభూషణ్ పురస్కారం రావడం తెలుగు ప్రజలకు, పాత్రికేయ రంగానికి దక్కిన గౌరవమని తెలిపారు. వచ్చే పదేళ్లలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.**రామోజీ జయంతి రాష్ట్ర పండుగ** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. రామోజీరావు జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇకపై ప్రతి సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని వెల్లడించారు.

రామోజీ పేరుతో అవార్డులు ఏర్పాటు చేసి, జయంతి సందర్భంగా ప్రదానం చేయడం మంచి పరిణామమన్నారు.

జర్నలిజం, కళలు, సంస్కృతి, గ్రామీణాభివృద్ధివ్యవసాయం, మహిళా సాధికారత, సైన్స్ అండ్ టెక్నాలజీ, సామాజిక సేవ, యువ ప్రతిభ, విద్య, వైద్యంఆరోగ్యం వంటి రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని గుర్తించి పురస్కారాలు అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో

హరీశ్‌రావు అవినీతిపై విచారణ జరగాలి: కవిత

- **ప్రజాక్షేత్రంతో పాటు న్యాయపోరాటం చేస్తాం**
- **త్వరలో భైరవ వాహనంతో రాష్ట్రవ్యాప్త యాత్ర**

హైదరాబాద్,నవంబర్ 16 : మాజీ మంత్రి హరీశ్‌రావు అవినీతిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఆయన అవినీతికి సంబంధించిన ఆధారాలను సీబీసీఐడీ, కేంద్ర విజిలెన్స్ కమిషన్‌కు అందజేస్తామని తెలిపారు. తప్పు చేసిన వారెవరైనా చట్టప్రకారం శిక్ష పడే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సోమవారం నిజామాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా ఆమె మీడియాతో మాట్లాడారు.**కరువుపై సీఎం నిర్లక్ష్యం** రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కవిత విమర్శించారు. ఇటీవల ప్రధాని మోదీని కలిసిన ముఖ్యమంత్రి రాష్ట్రంలోని కరువు పరిస్థితులు, రైతుల సమస్యలను ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు.

పెండింగ్‌లో ఉన్న బీసీ బిల్లుపై కూడా ప్రధానితో మాట్లాడకపోవడాన్ని తప్పుబట్టారు. రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించి, పంటలు వేయవద్దని సూచించిన రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు.**రాష్ట్రవ్యాప్తంగా భైరవ యాత్ర** ప్రజలకు ఉచిత విద్య, వైద్యం అందించడంతో పాటు అన్ని వర్గాలకు సామాజిక న్యాయం కల్పించడమే తమ పార్టీ లక్ష్యమని కవిత తెలిపారు. పాంచజన్య సంకల్పంలో భాగంగా త్వరలో భైరవ వాహనంతో రాష్ట్రవ్యాప్తంగా యాత్ర చేపడతామని ప్రకటించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించలేదని విమర్శించారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఇంటర్మీడియట్ బోర్డును రద్దు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

పోలీసు బ్యాండ్లతో దేశ సమైక్యతకు సంగీత సవ్వడి



హైదరాబాద్,నవంబర్ 16 : పోలీసు బ్యాండ్లు కేవలం సంగీత ప్రదర్శనలకే పరిమితం కావని, క్రమశిక్షణ, ఐక్యత, దేశభక్తికి ప్రతీకలని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. రంగారెడ్డి జిల్లా సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో సోమవారం 27వ అఖిల భారత పోలీసు బ్యాండ్ పోటీలను ఆయన ప్రారంభించారు.నవంబర్ 16 నుంచి 20 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 25కు పైగా పోలీసు, కేంద్ర సాయుధ బలగాల బ్యాండ్ బృందాలకు చెందిన సుమారు 1,500 మంది పాల్గొంటున్నారు. బ్రాస్ బ్యాండ్, పైప్ బ్యాండ్, బ్యూగిల్ విభాగాల్లో తమ సంగీత ప్రతిభను చాటనున్నారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పోలీసు బ్యాండ్లు బలగాల క్రమశిక్షణ, గౌరవం, ఐక్యతకు ప్రతిబింబాలని పేర్కొన్నారు. ఇలాంటి పోటీలు వివిధ రాష్ట్రాల బలగాల మధ్య స్నేహభావం, సమన్వయం, జాతీయ సమైక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. **ప్రజల కోసం ప్రత్యేక సంగీత ప్రదర్శనలు** నవంబర్ 17న శిల్పారామంలో, 18న లుంబినీ పార్కులో సాయంత్రం ప్రత్యేక బ్యాండ్ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ప్రజలు కూడా ఈ సంగీత వేడుకలను వీక్షించి ఆస్వాదించాలని నిర్వాహకులు కోరారు.

అమెరికా ఆధిపత్యంపై ఆసియాలో నిరసనలు

(మొదటి పేజీ తరువాయి)

నేతృత్వంలోని 'పాక్స్ సిలికా' కార్యక్రమాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు రోజులుగా కొనసాగుతున్న నిరసనల్లో ఆందోళనకారులు, పోలీసుల మధ్య ఘర్షణలు చోటుచేసుకోగా పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.మరోవైపు చైనా ఆగ్నేయాసియా దేశాలతో వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటోంది. చైనా ప్రధాని లీ కియాంగ్ మనీలాలో జరిగిన ఆసియాన్ సమావేశంలో మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఏకపక్ష విధానాలు, రక్షణాత్మక వాణిజ్య ధోరణులు, అంతర్జాతీయ ఘర్షణలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో చైనా, ఆగ్నేయాసియా దేశాలు ఐక్యంగా ఉండాలని, బయటి దేశాల జోక్యాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. గతేడాది చైనా, ఆసియాన్ దేశాల మధ్య వాణిజ్యం లక్ష కోట్ల డాలర్లు దాటిందని తెలిపారు.**క్వాడ్ సమావేశంపై ఆసక్తి** ట్రంప్ పర్యటనలో భాగంగా ఆసియాన్ దేశాల నేతలతో పాటు అమెరికా, భారత్, జపాన్, ఆస్ట్రేలియా సభ్యులుగా ఉన్న 'క్వాడ్' కూటమి సమావేశం కూడా జరగనుంది. రెండేళ్ల తర్వాత ఈ నాలుగు దేశాల నేతలు సమావేశం కానుండటంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ భేటీలో ప్రధాని మోడీ పాల్గొననున్నారు. ఆసియాలో అమెరికా అనుసరిస్తున్న వ్యూహాలకు భారత్ ఎంతవరకు మద్దతు ఇస్తుందన్న అంశంపై ఆసక్తి నెలకొంది.ఇదిలా ఉండగా, చైనా-ఆసియాన్ సంబంధాలు బలోపేతమవుతున్నప్పటికీ ఆగ్నేయాసియా దేశాలు అమెరికాతోనూ వాణిజ్య సంబంధాలను విస్తరించుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. మయన్మార్‌లో సైనిక పాలకులను ఆసియాన్ సమావేశాలకు దూరంగా ఉంచే విధానాన్ని కొనసాగించాలని నేతలు నిర్ణయించారు. శాంతి ప్రణాళికపై పురోగతి సాధిస్తేనే తిరిగి అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు.

కుటుంబంపై నిజాలు చెప్పేందుకే ఆత్మకథ: సోనియా

(మొదటి పేజీ తరువాయి)

పెళ్లి తర్వాత అత్తారింట్లో కొత్త వాతావరణానికి అలవాటు పడటం ప్రతి మహిళకు ఎదురయ్యే అనుభవమేనని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ అంటే తొలినాళ్లలో ఎంతో గౌరవంతో పాటు భయం ఉండేదని, ఆమె నుంచి క్రమశిక్షణ, ధైర్యం నేర్చుకున్నానని గుర్తుచేసుకున్నారు. రాజీవ్‌గాంధీ హత్య గురించి రాయడం తనకు అత్యంత బాధాకరమైన అనుభవమని తెలిపారు.**తల్లిదండ్రుల ప్రేమను గుర్తుచేసుకున్న రాహుల్** ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ తన తల్లిదండ్రులు రాజీవ్, సోనియాల అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. చిన్నతనంలో ప్రతి భోజన సమయంలో తండ్రి ఒడిలో తల్లి కూర్చునేవారని, వారి మధ్య ఉన్న ప్రేమను చూసి అదే సాధారణ కుటుంబ జీవితం అనుకునేవాడినని చెప్పారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల హత్యలు తమ కుటుంబానికి తీరని లోటుగా మిగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాజీవ్ మరణం తర్వాత తల్లి తీవ్ర విషాదంలో కూరుకుపోయారని, ఆ సమయంలో తాను, ప్రియాంక ఆమెకు అండగా నిలిచామని తెలిపారు. సోనియా నాలుగుసార్లు క్యాన్సర్‌ను జయించారని, జీవితంలో ఎప్పుడూ భయపడటం లేదా వెనకడుగు వేయడం చూడలేదని చెప్పారు. "అమ్మా.. నాన్న నిన్ను ఎంతో ప్రేమించారు. నిన్ను చూసి ఆయన ఎంత గర్వపడేవారో చెప్పలేను" అంటూ రాహుల్ భావోద్వేగంగా ప్రసంగించారు.**పుస్తకానికి విశేష స్పందన** నవంబర్ 10న మార్కెట్‌లోకి వచ్చిన 'బిలాంగింగ్' పుస్తకానికి పాఠకుల నుంచి మంచి స్పందన లభించింది. వారం రోజుల్లోనే రెండు లక్షలకు పైగా ప్రతులు అమ్ముడైనట్లు ప్రచురణ సంస్థ హార్పర్ కాలిన్స్ వెల్లడించింది. కార్యక్రమానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, పలువురు ప్రతిపక్ష నేతలు హాజరయ్యారు.

ఖేలో ఇండియా గేమ్స్‌కు పటిష్ఠ ఏర్పాట్లు

హైదరాబాద్,నవంబర్ 16 :

తెలంగాణలో నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్2026ను విజయవంతం చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 11 నుంచి 22 వరకు జరిగే ఈ జాతీయ స్థాయి పోటీల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని సూచించారు. క్రీడాకారులకు నాణ్యమైన వసతి, రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు క్రీడా వేదికలను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ఈ పోటీలు హైదరాబాద్‌లోని పలు స్టేడియాలతో పాటు హనుమకొండ, ఖమ్మం, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ నగరాల్లో జరగనున్నాయి. దేశవ్యాప్తంగా సుమారు 8 వేల మంది క్రీడాకారులు, అధికారులు, సహాయక సిబ్బంది తెలంగాణకు రానున్నారు.**విస్తృత ప్రచారానికి ప్రణాళిక** ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రధాన కూడళ్లు, బహిరంగ ప్రదేశాల్లో హోర్డింగ్‌లు, బెలూన్లతో పాటు క్రీడల మస్కట్, లోగోలను ప్రదర్శించాలని సీఎస్ సూచించారు. శంషాబాద్ విమానాశ్రయం, ప్రధాన రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లలో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. క్రీడల ప్రాముఖ్యతను తెలియజేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా టార్చ్ ర్యాలీలు నిర్వహించాలని పేర్కొన్నారు.**వసతి, రవాణా ఏర్పాట్లు** క్రీడా పోటీల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధం చేయాలని, క్రీడాకారులకు నాణ్యమైన వసతి కల్పించాలని సంజయ్ జాజు ఆదేశించారు. క్రీడాకారులు పోటీలు జరిగే వేదికలకు చేరుకునేందుకు ప్రత్యేక రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాలల నుంచి విద్యార్థులను స్టేడియాలకు తీసుకువచ్చేందుకు కూడా తగిన రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు. యువత పెద్ద సంఖ్యలో భాగస్వాములయ్యేలా ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించాలని, మంత్రి, మాజీ క్రికెటర్ అజహరుద్దీన్ వంటి ప్రముఖ క్రీడాకారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. క్రీడాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనీబాలాదేవి, సమాచార శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్, ఆయా జిల్లాల కలెక్టర్లు పాల్గొన్నారు.

ఆర్టీసీ పగ్గాలు చేపట్టిన అనిల్ కుమార్

- **తెలంగాణ ఆర్టీసీ నూతన వైస్ చైర్మన్, ఎండీగా బాధ్యతల స్వీకరణ**
- **వై. నాగిరెడ్డి స్థానంలో నియామకం.. బస్‌భవన్‌లో బాధ్యతలు చేపట్టిన సీనియర్ ఐపీఎస్ అధికారి**



హైదరాబాద్,నవంబర్ 16 : తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) నూతన వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా సీనియర్ ఐపీఎస్ అధికారి డాక్టర్ అనిల్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని బస్‌భవన్‌లో అధికారుల సమక్షంలో ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉన్నతాధికారుల బదిలీల్లో భాగంగా నవంబర్ 12న అనిల్ కుమార్‌ను ఆర్టీసీ ఎండీగా నియమించింది. ఇప్పటివరకు ఈ బాధ్యతలు నిర్వహించిన వై. నాగిరెడ్డిని పౌరసరఫరాల శాఖ కమిషనర్‌గా బదిలీ చేసింది.1996 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అనిల్ కుమార్ గతంలో తెలంగాణ గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాల ఆపరేషన్స్ డీజీపీగా పనిచేశారు. పోలీసు శాఖలో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన తాజాగా రాష్ట్ర ప్రజా రవాణా సంస్థకు నాయకత్వం వహించనున్నారు.

చైన్‌మెన్ నుంచి కమిషనర్ వరకు
తిరుపతి కనుసైగే శాసనమా?

- అధికారుల కుర్చీల్లో వేరేవారు.. పెత్తనం మాత్రం తిరుపతిదేనా?
- ఎవరికి ఎంత వాటా? ఎవరికి ఏ పని? తెరవెనుక లెక్కలు రాస్తున్నదెవరు?
- సీఎంసీ ఖజానా ప్రజల సొమ్మా? తిరుపతి హుండీకి మళ్లించే ఆదాయమా?
- బిల్డర్లతో తెరవెనుక ఒప్పందాలున్నాయా? అక్రమ నిర్మాణాలకు రక్షణ కవచం ఎవరు?
- అక్రమ సెల్లార్లపై చర్యలు శూన్యం.. ఫిర్యాదులపై అధికారుల మౌనమే సమాధానమా?
- ప్రభుత్వ ఆదాయానికి గండి.. నిర్మాణదారులకు అండ.. ఇదేనా టౌన్‌ప్లానింగ్ పాలన?
- అధికారిక ఫైళ్లపై సంతకాలు అధికారులవి.. నిర్ణయాలు తీసుకునేది తిరుపతేనా?
- వాటాల పంపిణీ ఆరోపణలపై విచారణకు ఉన్నతాధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు?
- సర్కిల్‌లో సాగుతున్న అసలు వ్యవహారాలపై ప్రత్యేక ఆడిట్ చేయించే దమ్ముందా?
- ప్రజల ఫిర్యాదులకు విలువ లేదా? బిల్డర్ల ప్రయోజనాలకే ప్రాధాన్యమా?
- సీఎంసీ ఆదాయం ఎంత? వసూళ్లు ఎంత? ఖజానాకు చేరుతున్నది ఎంత? లెక్కలు బయటపెట్టాలి!
- వ్యక్తుల పెత్తనానికి ప్రభుత్వ శాఖ బందీ అయిందా? కమిషనర్ జోక్యం ఎప్పుడు?
- తిరుపతి ప్రమేయంపై వస్తున్న ఆరోపణల వెనుక నిజాలేంటి? అధికారుల పాత్ర ఎంత?
- దుండిగల్ సర్కిల్‌లో నడుస్తున్నది ప్రభుత్వ పాలనా? వ్యక్తిగత సామ్రాజ్యమా?







కుత్బుల్లాపూర్, నవంబర్ 16 (పీపుల్స్ న్యూస్) :దుండిగల్ సర్కిల్--59లో అసలు అధికారం ఎవరి చేతుల్లో ఉంది? చట్టబద్ధంగా విధులు నిర్వహించాల్సిన అధికారులు ఉన్నప్పటికీ తెరవెనుక మరో వ్యక్తి చక్రం తిప్పుతున్నారన్న ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. చైన్‌మెన్ నుంచి ఉన్నతాధికారుల వరకు తిరుపతి చెప్పిందే వేదమన్నట్టుగా వ్యవహారాలు సాగుతు న్నాయా? ఎవరికి ఎంత వాటా ఇవ్వాలి? ఎవరికి ఏ పని అప్పగి ంచాలి? ఏ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి? ఏ నిర్మాణాన్ని చూసీచూడనట్లు వదిలేయాలి? అన్న వ్యవహారాల్లో కూడా తిరు పతి జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు స్థానికంగా చర్చ నీయాంశమవుతున్నాయి. ఇవి నిజమా? కేవలం ఆరోపణలేనా? అన్నది ఉన్నతాధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

★ అధికారులు బొమ్మలా.. తిరుపతి ఆట ఆడిస్తున్నారా?

ప్రభుత్వ శాఖల్లో ప్రతి అధికారికి నిర్దిష్టమైన బాధ్యతలు, అధికార పరిధి ఉంటాయి. కానీ దుండిగల్ సర్కిల్‌లో మాత్రం అధికారుల నిర్ణయాల వెనుక తిరుపతి ప్రమేయం ఉందన్న ఆరోపణలు వినిపించడం విస్మయానికి గురిచేస్తోంది. చైన్‌మెన్ నుంచి కమి షనర్ స్థాయి వరకు ఆయన మాటే చెల్లుబాటు అవుతోందన్న ప్రచారంపై అధికారులు సమాధానం చెప్పాలి. ప్రభుత్వ వ్యవస్థలో అధికారిక హోదాలు ఒకరివి, పెత్తనం మరొకరిదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

★ వాటాల లెక్కలు ఎవరు రాస్తున్నారు?

ఎవరికి ఎంత వాటా ఇవ్వాలనే లెక్కలు సైతం తిరుపతే సిద్ధం చేస్తున్నారన్న తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవం ఎంత? ఆర్థిక లావాదేవీలు ఏమైనా జరి గాయా? ఎవరెవరి పాత్ర ఉంది? అనే అంశాలపై సమగ్ర విచా రణ జరగాల్సిన అవసరం ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి, సంబంధిత అధికారుల ఆర్థిక లావాదేవీలు, విధుల నిర్వ హణ, అధికారిక రికార్డులను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

★ సీఎంసీ ఖజానా.. తిరుపతి హుండీనా?

సీఎంసీకి రావాల్సిన ఆదాయం ప్రభుత్వ ఖజానాలో జమ కావాలి. కానీ దుండిగల్ సర్కిల్‌లో ఆదాయ వసూళ్లు, భవన నిర్మాణ అనుమతులు, ఉల్లంఘనలపై జరిమానాలు, ఇతర రుసు ముల వ్యవహారాల్లో పారదర్శకత ఉందా? సీఎంసీ ఆదాయానికి గండి పడుతోందా? సంస్థకు రావాల్సిన ఆదాయం ఎక్కడికి వెళ్తోంది? తిరుపతి హుండీలోకి సీఎంసీ ఆదాయం చేరుతోందా? అన్నది ప్రజల్లో తలెత్తుతున్న ప్రశ్న. ఈ తీవ్రమైన ఆరోపణలను ఉన్నతాధికారులు తేలిగ్గా తీసుకోకుండా ఆర్థిక లావాదేవీలపై విచారణ జరిపించాలి.

★ అక్రమ నిర్మాణాలకు రక్షణ కవచం ఎవరు?

సర్కిల్--59 పరిధిలో అక్రమ సెల్లార్లు, అనుమతులకు విరుద్ధంగా కమర్షియల్ భవన నిర్మాణాలు కొనసాగుతున్నాయన్న ఫిర్యాదులు వస్తున్నా క్షేత్రస్థాయిలో చర్యలు ఎందుకు కనిపించడం లేదు? బిల్డర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణల వెనుక ఎవరున్నారు? నిర్మాణాల అనుమతులు, తనిఖీ నివేదికలు, నోటీసులు, జరిమానాలు, వసూళ్ల వివరాలను పరిశీలిస్తే అధికారుల పనితీరుపై స్పష్టత వచ్చే

అవకాశం ఉంది.

★ కమిషనర్ స్పందిస్తారా? విచారణకు ఆదేశిస్తారా?

దుండిగల్ సర్కిల్--59లో తిరుపతి ప్రమేయంపై వస్తున్న ఆరోపణలపై కమిషనర్ తక్షణమే స్పందించాలి. చైన్‌మెన్ నుంచి ఉన్నతాధికారుల వరకు ఎవరి పాత్ర ఎంత ఉందో తేల్చాలి. సీఎంసీ ఆదాయ వసూళ్లు, భవన అనుమతులు, అక్రమ నిర్మాణాలపై తీసుకున్న చర్యలపై ప్రత్యేక ఆడిట్, నిష్పక్షపాత విచారణ చేపట్టాలి. ఆరోపణలు నిర్ధారణ అయితే బాధ్యులపై కఠినమైన శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

కార్తీక మాసం తొలి సోమవారం.. శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజలు...

★ భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్న డాక్టర్ పి. నాగిరెడ్డి దంపతులు, కాలనీ వాసులు



బాలానగర్ నవంబర్ 16 (పీపుల్స్ న్యూస్): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసా పేట సర్కిల్ ఫతేనగరర్ డివిజన్ పరిధిలో కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా ఫతేన గర్ పరిధిలోని శ్రీ హరిహర క్షేత్ర దేవస్థానంలో భక్తి పారవశ్యం వెల్లివిరిసింది. ఈ పవిత్రమైన రోజును పురస్కరించుకుని దేవస్థానంలోని శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిం చారు. తెల్లవారు జాము నుంచే ఆల యానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పరమశివుని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శివనామస్మరణతో ఆలయ ప్రాం గణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఈ సందర్భంగా భరత నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి. నాగిరెడ్డి తన సతీమణితో కలిసి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారికి అభిషేకం నిర్వ హించి, భక్తితో పూజలు చేశారు. అనం తరం స్వామివారిని దర్శించుకొని కుటుంబ సభ్యులు, కాలనీ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ పూజా కార్యక్రమాల్లో కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, భక్తులు పెద్ద సం ఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రుల య్యా రు. కార్తీక మాసంలో శివారాధనకు ఎంతో విశిష్టత ఉందని, ముఖ్యంగా సోమ వారం రోజున పరమశివునికి అభిషేకాలు, దీపా రాధనలు నిర్వహించడం వల్ల ఆధ్యాత్మిక ప్రశాంతత, మానసిక ఆనందం కలుగుతాయని భక్తులు విశ్వసిస్తారు.కార్తీక మాసం సంద ర్భంగా ఆలయాల్లో నిర్వహించే ఇటువంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక చిం తనను పెంపొందించ డంతో పాటు, కాలనీ ప్ర జల మధ్య ఐక్యత, సోదరభావం, భక్తిభావాన్ని మ రింత బలోపేతం చేస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు. భక్తుల సందడితో శ్రీ హరిహర క్షే త్ర దేవస్థానం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

సమాజ అభివృద్ధిలో విలేకరుల పాత్ర కీలకం





★ జర్నలిజంతో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలి

★ కలం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సర్వర్ అహ్మద్

★ జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా జర్నలిస్టులకు సన్మానం







వెంకటాపూర్ లక్ష్మీదేవి పేట నవంబర్ 16 (పీపుల్స్ న్యూస్) :సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని కలం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి సర్వర్ అహ్మద్ అన్నారు.జాతీయ పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో కలాం ఫౌం డేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి.సర్వర్ అ హ్మద్ ఆధ్వర్యంలో స్థానిక విలేకరులను ఘన ంగా సన్మానించారు. ఈ సందర్భంగా సీనియర్ విలేకరి పెండ్యాల ఇందిరాదేవి, నల్లబెల్లి సాంబయ్యపటేల్, కేథీరి భిక్షపతి, బీరెల్లి రమేష్, మామిండ్ల సంపత్‌లను శాలువాలతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ.. విలేకరుల వృత్తి కత్తి మీద సాములాంటిదని, ఎన్నో ఒడిదుడుకులు, సవాళ్ల మధ్య సమాజానికి వాస్తవాలను తెలియ జేసే బాధ్యతాయుతమైన వృత్తి జర్నలిజం అని పేర్కొన్నారు. విలువలతో కూడిన ఈ వృత్తిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, నిష్పక్షపాతంగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే వార్తా కథనాలు రాయాలని సూచించారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విలేకరులు తమ కలాన్ని ఆయుధంగా మలచుకోవాలని, వారికి జరిగే అన్యాయాలను ప్రశ్నిస్తూ బాధితుల పక్షాన నిలబడాలని అన్నారు. సమాజ అభివృద్ధికి, నవ సమాజ నిర్మాణానికి జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.అనంతరం సన్మానం అందుకున్న విలేకరులు మాట్లాడుతూ.. కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సర్వర్ అహ్మద్ సూచించిన విధంగా సమాజ హితం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ప్రజల గొంతుకగా నిలుస్తూ బాధ్యతాయుతమైన జర్నలిజాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు.

జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా విలేకరులను గౌరవించి సత్కరించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో కలం ఫౌండేషన్ కార్యదర్శి పెండ్యాల సలేంద్రం, కోశాధికారి ఎండి.నుల్తానబేగం తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల సీఐ వై. సతీష్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాదిగ





చిట్యాల నవంబర్ (పీపుల్స్ న్యూస్) :లిచిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సీఐ) వై. సతీష్ 46వ జన్మదిన వేడుకలు ఎమ్మార్పీఎస్ మొ గుళ్లపల్లి మండల నాయకులు ఆధ్వర్యంలో చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా నిర్వహిం చారుఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు అంబాల చంద్రమౌళి మాది గలి చిట్యాల పోలీస్ స్టేషన్‌లో సీఐ వై. సతీష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి 46వ జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు అంబాల చంద్ర ేమౌళి మాదిగ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందు బాటులో ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న పోలీసు అధికారిగా సీఐ వై. సతీష్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన నిండు నూరేళ్లు జీవిస్తూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అలాగే, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరుకుం టున్నట్లు ఆయన అన్నారు ఈ జన్మ దిన వేడుకల్లో ఎమ్మార్పీఎస్ ఎం.ఎస్.పి జిల్లా సీని యర్ నాయకులు గాజుల బిక్షపతి మాదిగ, మంద సాంబయ్య మాదిగ,రాం రాంచందర్ మాదిగ, మాదిగ,డోర్నలా రాజేందర్ మాదిగ, మంగళపల్లి శ్రీనివాస్ మాదిగ, అంతడుపుల సారంగపాణి మాదిగ, నిమ్మల భద్రయ్య మాదిగ, జీడి సంపత్ మాదిగ,బండారి రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కూల్చివేతల పేరుతో హడావుడి.. ఆ తర్వాత మళ్లీ
అక్రమ నిర్మాణాలకు పచ్చజెండానా?

- అధికారుల కళ్ల ముందే సెల్లార్ పనులు.. అడ్డుకునే దమ్ము టౌన్‌ప్లానింగ్ శాఖకు లేదా?
- రెసిడెన్షియల్ అనుమతుల చాటున కమర్షియల్ సామ్రాజ్యం.. నిబంధనలు బిల్డర్ల చుట్టాలా?
- కూల్చిన చోటే మళ్లీ నిర్మాణాలు.. టౌన్‌ప్లానింగ్ చర్యలన్నీ ఉత్తుత్తి తంతులేనా?
- అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నా ఏసీపీకి కనిపించడం లేదా? లేక చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా?
- మామూళ్ల ఆరోపణల ముసుగులో అక్రమాలకు అండ.. ఉన్నతాధికారులు విచారణకు సిద్ధమా?
- సెల్లార్ నుంచి కమర్షియల్ భవనం వరకు ఉల్లంఘనలేనా? అనుమతుల ఫైళ్లను బయటపెట్టాలి!
- కూల్చివేతలు ఒకవైపు.. నిర్మాణాలు మరోవైపు.. సర్కిల్--55లో అధికారుల పర్యవేక్షణ గాలికొదిలేశారా?
- ప్రజల ఫిర్యాదులకు స్పందన కరువు.. నిర్మాణదారుల పనులకు మాత్రం అడ్డే లేదా?
- ఇంటి నంబర్ 1215పై ఉన్నతాధికారుల విచారణ ఎప్పుడు? బాధ్యులపై చర్యలు ఎప్పుడు?





➡ కూల్చివేతలు చేసినా మళ్లీ నిర్మాణాలేనా?

అక్రమ నిర్మాణాలపై కూల్చివేతలు చేపట్టినప్పటికీ వాటి ప్రభావం క్షేత్రస్థాయిలో కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. కూల్చివేతల అనంతరం కూడా నిర్మాణాలు తిరిగి కొనసాగుతున్నాయనే ఆరోపణలు అధికారుల పర్యవేక్షణ తీరుపై అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. కూల్చివేతలతో బాధ్యత ముగిసినట్లుగా వ్యవహరిస్తున్నారా? తిరిగి నిర్మాణాలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ ఎందుకు చేపట్టడం లేదు? అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

➡ రెసిడెన్షియల్ అనుమతులతో కమర్షియల్ బాగోతం!

నివాస భవన నిర్మాణానికి అనుమతులు తీసుకుని సెల్లార్‌తో పాటు వాణిజ్య అవసరాలకు అనుగుణంగా భవనాన్ని నిర్మిస్తు న్నారనే ఆరోపణలు ఉన్నాయి. అనుమతుల్లో పేర్కొన్న నిర్మాణ స్వరూపం ఏమిటి? క్షేత్రస్థాయిలో జరుగుతున్న నిర్మాణం ఏమిటి? అనుమతులకు విరుద్ధంగా పనులు సాగుతున్నాయా? అనే అంశాలపై అధికారులు తక్షణమే విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది.

➡ మామూళ్ల ఆరోపణలపై విచారణ ఎప్పుడు?

అక్రమ నిర్మాణాల వెనుక భారీగా ముడుపుల వ్యవహారం నడుస్తోందని స్థానికంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణల్లో వాస్తవమెంత? అధికారుల పాత్ర ఏమైనా ఉందా? అన్న అంశాలను ఉన్నతాధికారులు నిష్పక్షపాతంగా విచారి ంచాలి. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసు కోవాలి. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపైనా శాఖాపరమైన చర్యలు చేపట్టాలి.

➡ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సమాధానం చెప్పాలి!

సర్కిల్--55 పరిధిలో అక్రమ నిర్మాణాలు, కూల్చివేతల అనంతరం తిరిగి చేపడుతున్న పనులపై టౌన్‌ప్లానింగ్ ఏసీపీ ప్రత్యేక దృష్టి సారించాలి. ఇంటి నంబర్ 1215 వద్ద అనుమతి పత్రాలను పరిశీలించి, నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేయాలి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నట్లు నిర్ధారణ అయితే తక్షణమే పనులు నిలిపివేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.కూల్చివేతలు చేయడం ఒక ఎత్తయితే, మళ్లీ అక్రమ నిర్మాణాలు తలెత్తకుండా చూడటం అధికారుల అసలు బాధ్యత. కూల్చివేతల తర్వాత కూడా నిర్మాణాలు పెరు గుతుంటే ఆ చర్యల ప్రయోజనం ఏమిటి? సర్కిల్--55లో అక్ర మ నిర్మాణాలకు అడ్డుకట్ట పడుతుందా? లేక నిర్మాణ దా రుల ఇష్టారాజ్యమే కొనసాగుతుందా? ఉన్నతాధికారులు స్పం దించి వాస్తవాలను ప్రజల ముందుంచాల్సిన సమయం ఆసన్నమైంది.

విలేకరుల అవమానం పట్ల రైతుల ఆగ్రహం

- జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా విలేకరులకు అవమానం
- మంత్రి సీతక్క ముందు అగౌరవం
- పలువురు విలేకరులను గౌరవించలేదంటూ మంత్రి సీతక్క పై అసహనం
- మంత్రి సీతక్క మాటను లెక్కచేయని పిఎ పిఏసిఎస్ చైర్మన్ సూర్యనారాయణ



వెంకటాపూర్ లక్ష్మీదేవి పేట నవంబర్ 16(పీపుల్స్ న్యూస్) :ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని లక్ష్మీదేవి పేట గ్రామంలో విలేకరులకు అవమానం పట్ల రైతులు అగ్రహం వ్యక్తం చేశారు. పిఎసిఎస్ చైర్మన్ పదవి ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి హాజరు కావడంతో న్యూస్ కవరేజ్ కోసం విలేకరులం దరూ కార్యక్రమానికి హాజరయ్యారు. ఆ కార్యక్ర మంలో సభ మొత్తం అందరు కూర్చున్న ప్పటినుగాను సుమారుగా 20 మంది విలేక రులు వేదిక ముందు నిల్చోని వార్తలు రాసు కుంటు ఇబ్బంది పడ్డారు. నిలబడి వేచి ఉన్నప్పటి గాను అక్కడున్న మంత్రి సీతక్క పీఎసి ఎస్ చైర్మన్ సూర్యనారాయణ చాలాసేపు పట్టించుకున్న వారే లేరు. ఏకంగా పత్రిక దినోత్సవం సందర్భంగా విలేకరులకు అవమానం జరగడంతో అక్కడున్నవారు మంత్రి సీతకపై అసహనం వ్యక్తం చేశారు. ఒక గౌరవ మంత్రిగా సీతక్క ఉన్నప్పటి గాను ఆమె తీరు పట్ల అక్కడ ఉన్న అధికారులు రైతులు విలేకరులకు సపోర్టుగా ముందుకు వచ్చారు. వెంటనే సీతక్క స్పందించి పిఎస్ఏ చైర్మన్ సూర్యనారాయణకు చెబితే ఆయన పట్టించుకోకుండా వదిలేశారు. అంటే వెంటనే అక్కడున్న రైతులు విలేకరుల పరిస్థితి చూడలేక కుర్చీలు తెచ్చి గౌరవించారు.ఇలాంటి కార్యక్ర మాల్లో విలేకరులకు అవమానం జరగడం పట్ల జర్నలిస్టుల సంఘాలు మొత్తం ఖండిస్తున్నాయి. వెంటనే విలేకరులకు క్షమాపణ చెప్పాలని పలువురు డిమాండ్ చేశారు.

మహిళా భద్రత విభాగం డీజీగా డాక్టర్ సౌమ్య మిశ్రా బాధ్యతల స్వీకరణ

- మహిళలు, చిన్నారుల భద్రతకు మరింత ప్రాధాన్యం.. ఇప్పటికే అమలవుతున్న కార్యక్రమాల బలోపేతమే లక్ష్యం

హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 16 (పీపుల్స్ న్యూస్) :తెలంగాణ మహిళా భద్రత విభాగం (ఉమెన్ సేఫ్టీ వింగ్) డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా డాక్టర్ సౌమ్య మిశ్రా బాధ్యతలు స్వీకరించారు. సోమవారం హైదరాబాద్ లక్డీకాపూల్‌లోని మహిళా భద్రత విభాగం కార్యాలయంలో ప్రస్తుత డీజీ చారు సిన్హా నుంచి ఆమె బాధ్యతలు చేపట్టారు.1994 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారిణి అయిన డాక్టర్ సౌమ్య మిశ్రా రాష్ట్రంలో మహిళలు, బాలికల భద్రత, రక్షణ, సాధికారతకు సంబంధించిన కార్యక్రమాలకు నాయకత్వం వహించనున్నారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల నివారణ, బాధితులకు అండగా నిలవడం, ప్రజల్లో భద్రతపై అవగాహన కల్పించడం వంటి అంశాలకు మహిళా భద్రత విభాగం ప్రాధాన్యత ఇస్తోంది.మహిళలు, చిన్నారులకు సురక్షితమైన వాతావరణం కల్పించడంతోపాటు లింగ వివక్ష, మహిళలపై హింస వంటి సమస్యల నివారణకు ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించడంపై ఈ విభాగం దృష్టి సారిస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖలు, సంబంధిత సంస్థల సమన్వయంతో భద్రతా కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తోంది.డాక్టర్ సౌమ్య మిశ్రా నాయక త్వంలో ఇప్పటికే అమలవుతున్న కార్యక్ర మాలను మరింత బలోపేతం చేయడంతోపాటు మహిళ ఓలు, బాలికలకు భద్రతపై భరోసా కల్పించే దిశగా చర్యలు చేపట్టనున్నారు. మహిళలు, చిన్నారులు గౌరవంగా, భద్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవించే సమాజ నిర్మాణానికి తెలంగాణ పోలీస్ శాఖ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

హుడా ట్రక్ పార్క్ వేలం ప్రతిపాదనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి ..ప్రజల అవసరాలకే వినియోగించాలి..

- సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ

బాలానగర్ నవంబర్ 16 (పీపుల్స్ న్యూస్) :కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట మెట్రో మాల్ సమీపంలో ఉన్న విలువైన హుడా ట్రక్ పార్క్ స్థలాన్ని వేలం వేసే ప్రతిపాదనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని సీపీఐ కూకట్‌పల్లి మండల కార్యదర్శి జి. కృష్ణ డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన ప్రభుత్వ స్థలాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిం చడం సమంజసం కాదని, వాటిని ప్రజా ప్రయోజనాల కోసం వినియో గించడమే ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ స్థలాన్ని ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపా యాల కల్పనకు, యువత క్రీడా అభివృద్ధికి కేటాయించాలని కోరారు. ఈ మేరకు సోమవారం కూకట్‌పల్లి మండల సీపీఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సీపీఐ శ్రీశ్రీనగర్ శాఖ కార్యదర్శి కె. మనోచారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జి. కృష్ణ మాట్లాడుతూ.. మూసాపేట, కూకట్‌పల్లి పరిసర ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే జనసాంద్రత పెరిగి, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా అవసరాలకు సంబంధించిన సదుపాయాలు, యువతకు ఆటస్థలాల కొరత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. హుడా ట్రక్ పార్క్ స్థలం భవిష్యత్తులో స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగక రంగా మారే అవకాశం ఉందని, అలాంటి విలువైన స్థలాన్ని వేలం వేస్తే ప్రజా అవసరాలకు వినియోగించుకునే అవకాశాలు శాశ్వతంగా దూరమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములు కేవలం ఆదాయం సమకూర్చుకునే వనరులుగా కాకుండా, ప్రజల సంక్షేమానికి ఉపయోగపడే ఆస్తులుగా చూడాలని సూచించారు. గతంలో కూడా ఈ స్థలాన్ని వేలం వేసేందుకు ప్రయత్నాలు జరిగినప్పుడు వామపక్ష పార్టీలు, స్థానిక ప్రజలు తీవ్రంగా



వ్యతిరేకించారని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా గతంలో చేపట్టిన వేలం ప్రతిపాదనలను పునరాలోచించి, ప్రజల అభిప్రాయాల కు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ స్థలాన్ని ప్రైవేటు వ్యక్తులకు కేటాయించకుండా ప్రభుత్వ ఆధీనంలోనే ఉంచి, స్థానికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువతకు క్రీడా ప్రాంగణం, ప్రజలకు అందుబాటులో ఉండే సామాజిక అవసరాల కేంద్రం, ప్రభుత్వ సేవలను అందించే కార్యాలయాల ఏర్పాటుకు ఈ స్థలాన్ని వినియోగిస్తే పరిసర ప్రాంతాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు.

ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం సీపీఐ నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం వేలం ప్రతిపాదనను విరమించుకోకపోతే స్థానిక ప్రజలను, ప్రజాసంఘాలను కలు పుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తా మని నాయకులు హెచ్చరించారు. ప్రజల ఆస్తులను ప్రజలకే ఉపయోగపడేలా చూ డాలని, అభివృద్ధి పేరుతో విలువైన ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్ల కుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాం డ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి మండల అధ్యక్షుడు గంగన్న, పాండు, పెంటయ్య, స్థానిక నాయకులు ఉమారాణి, జి. రాములు, దావీద్ తదితరులు పాల్గొన్నారు.

ఈపీఎస్-95 పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 15న దేశవ్యాప్త ఆందోళన....

- 'సంచులు తెరవండి.. పింఛను పెంచండి' నినాదంతో న్యూఢిల్లీలో నిరసన...
- దేశ నిర్మాణంలో 30 నుంచి 40 ఏళ్లపాటు శ్రమించిన విశ్రాంత ఉద్యోగులకు గౌరవప్రదమైన పింఛను అందించాలని డిమాండ్





బాలానగర్ నవంబర్ 16 (పీపుల్స్ న్యూస్) :దేశవ్యాప్తంగా ప్రభుత్వ, సహకార, ప్రైవేటు రంగాలకు చెందిన సుమారు 196 రకాల పరిశ్రమలు, ఉత్పత్తి మరియు సేవా రంగాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన దాదాపు 80 లక్షల మంది పింఛనుదారులు నేడు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. దేశ అభివృద్ధి కోసం తమ జీవితాల్లోని 30 నుంచి 40 ఏళ్ల విలువైన కాలాన్ని వెచ్చించి, పరిశ్రమల అభివృద్ధికి, జాతీయ సంపద సృష్టికి, దేశ నిర్మాణానికి విశేషంగా కృషి చేసిన ఉద్యోగులు పదవీ విరమణ అనంతరం కనీస గౌరవంతో జీవించలేని పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది. దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతూ ప్రపంచంలో అగ్రశక్తిగా ఎదిగేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, ఆ అభివృద్ధికి పునాదులు వేసిన విశ్రాంత ఉద్యోగులు మాత్రం ఆర్థిక భద్రత లేక ఇబ్బందులు పడటం బాధాకరమని తెలిపింది. తమ జీవితకాల శ్రమతో దేశానికి సేవలందించిన వారికి వృద్ధాప్యంలో గౌరవప్రదమైన జీవనం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేసింది.

➔ పింఛను విధానంపై పునరాలోచించాలి

ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ అనుసరిస్తున్న కొన్ని వైఖరులు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని, అమలులో ఉన్న పింఛను పథకంలోని నిబంధనలకు సరైన ఆధారాలు లేకుండా వ్యవహరిస్తున్నారని కమిటీ తన వినతిపత్రంలో అభ్యంతరం వ్యక్తం చేసింది. సంస్థ వార్షిక నివేదికల్లో వెల్లడైన గణాంకాల ఆధారంగా కూడా తన వైఖరికి తగిన సమర్థన లేదని పేర్కొంది. ఈ అంశాలపై కేంద్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు సమగ్రంగా పునరాలోచించి పింఛనుదారులకు న్యాయం చేయాలని కోరింది. పదవీ విరమణ అనంతరం వృద్ధాప్యంలో జీవన భద్రత కల్పించేలా పింఛను విధానంలో మార్పులు తీసుకురావాలని, లక్షలాది మంది విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ఇకనైనా పరిష్కరించాలని కమిటీ విజ్ఞప్తి చేసింది. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు శాంతియుత ప్రజాస్వామ్య ఆందోళనలను కొనసాగిస్తామని స్పష్టం చేసింది.

మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్‌పై అర్ధరాత్రి స్టంట్లు.. నలుగురిపై కేసు!



- రెండు యాక్టివా స్కూటర్లతో ప్రమాదకర విన్యాసాలు.. ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగిస్తున్న యువకులు
- మైనర్ బాలుడితో సహా నలుగురిని అదుపులోకి తీసుకున్న అత్తాపూర్ పోలీసులు.. కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్

హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 16 (పీపుల్స్ న్యూస్) :నగరంలో రహదారి భద్రతను పక్కనపెట్టి ప్రమాదకర స్టంట్లకు పాల్పడుతున్న యువకులపై అత్తాపూర్ పోలీసులు చర్యలు చేపట్టారు. ఆరాంఘర్ చౌరస్తా నుంచి బహదూర్‌పురా జూ పార్క్ మధ్య ఉన్న మన్మోహన్ సింగ్ ఫ్లైఓవర్‌పై అర్ధరాత్రి వేళ రెండు యాక్టివా స్కూటర్లతో ప్రమాదకర విన్యాసాలు చేస్తూ, ఫొటోలు దిగుతున్న నలుగురిపై కేసు నమోదు చేశారు.

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. నవంబర్ 16న తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో నలుగురు యువకులు రెండు స్కూటర్లపై ఫ్లైఓవర్‌పై ప్రమాదకరంగా స్టంట్లు చేస్తూ పట్టుబడ్డారు. వీరి చర్యలతో ఇతర వాహనదారుల ప్రాణాలకు, ప్రజా భద్రతకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనపై అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 1217/2026గా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్లు 125, 289, 292, 3(5)తో పాటు మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్లు 181, 183, 190(అఅ) కింద కేసు నమోదు చేశారు.

కేసులో పింజరి అలీమ్ (21), షేక్ హుజైఫ్ (22), షేక్ యమాన్ (22)తో పాటు ఒక మైనర్ బాలుడు ఉన్నారు. వీరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు కుటుంబ సభ్యులు, బంధువులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదకర, చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. రహదారులు విన్యాసాలకు వేదికలు కావని, తమ సరదా కోసం ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని పోలీసులు స్పష్టం చేశారు.

పేదల జీవితాల్లో కొత్త వెలుగులు.. ప్రజాప్రభుత్వం "చేయూత"

- పేదల కళ్లలో ఆనందం.. ప్రజాప్రభుత్వ సంక్షేమం
- రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల మందికి నూతన చేయూత పింఛన్లు
- పింఛన్ల మంజూరులో మహిళలకు పెద్దపీట.. 3.5 లక్షల మంది మహిళలకు ఆర్థిక భరోసా
- అర్హులందరికీ పింఛన్లు అందిస్తామని భరోసా
- రాష్ట్రంలో తొలిసారిగా తలసేమియా బాధితులకు చేయూత పింఛన్లు
- రూ.230కే సిమెంట్ బస్తా అందించేలా సీఎం చర్యలు
- మహిళా సంఘాల ద్వారా స్వయం ఉపాధికి ప్రోత్సాహం
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క







ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 16 (పీపుల్స్ న్యూస్) :నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పింఛన్ల ద్వారా ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.సోమవారం ములుగు మండలం ఇంచర్లలోని ఎం.ఆర్. ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ములుగు, వెంకటాపూర్ మండలాలు, ములుగు మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 4.5 లక్షల మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందులో సుమారు 3.5 లక్షల మంది మహిళలే ఉన్నారని, పింఛన్ల మంజూరులో మహిళలకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత కల్పించిందన్నారు. మరో 13 వేల మంది నుంచి దరఖాస్తులు అందాయని తెలిపారు. అర్హత ఉండి ఇప్పటికీ పింఛన్లు అందని వారి దరఖాస్తులను పరిశీలించి తప్పకుండా పింఛన్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.ములుగు జిల్లాలో అర్హులైన వారికి పింఛన్లు అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. గ్రామాల్లో పర్యటించిన సమయంలో ప్రజల నుంచి స్వయంగా దరఖాస్తులు స్వీకరించి అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయించినట్లు పేర్కొన్నారు. వితంతువులు, ఒంటరి మహిళలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోకుండా పింఛన్ల ద్వారా భరోసా కల్పిస్తున్నామన్నారు. గ్రామాల్లో మహిళా సంఘాలు, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో అర్హులను గుర్తించి పింఛన్లు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి సొంత కాళ్లపై నిలబడాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి అన్నారు. మహిళా సంఘాలకు రూ.75 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. బ్యాంకు లింకేజీ రుణాల ద్వారా మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మహిళల పేరిట మంజూరు చేస్తూ వారికి ఆర్థిక, సామాజిక భద్రత కల్పిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయంతో పాటు మహిళా సంఘాలకు బస్సులను కేటాయిస్తూ ఆదాయ వనరులను పెంపొందిస్తున్నట్లు పేర్కొన్నారు.వృద్ధ మహిళలకు సైతం మహిళా సంఘాల్లో సభ్యత్వం కల్పించి, రుణ సదుపాయాలు, జీవనోపాధి అవకాశాలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. కుటుంబ సభ్యుల ఆదరణ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వృద్ధ మహిళలకు సంఘాల ద్వారా అండగా నిలుస్తున్నామన్నారు. మహిళా సంఘాల సభ్యులకు రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలు అందిస్తూ వస్త్ర దుకాణాలు, కిరాణా దుకాణాల నిర్వహణ, కోళ్ల పెంపకం, మేకల పెంపకం వంటి స్వయం ఉపాధి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులపై ఆర్థిక భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిమెంట్ కంపెనీలతో చర్చించి రూ.230కే సిమెంట్ బస్తా అందించేలా చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించడంతో పాటు తక్కువ ఖర్చుతో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకునేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తోందన్నారు.కుటుంబ సంపాదన సభ్యుడిని కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించి ఆయా కుటుంబాలకు అండగా నిలవనున్నట్లు పేర్కొన్నారు.

మహిళలు కష్టాలను అధిగమించి ఆర్థికంగా ఎదగాలని, కుటుంబాలను బలోపేతం చేయాలని మంత్రి సూచించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇంచర్ల గ్రామానికి చెందిన మల్లక్కను ఉదాహరణగా పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులకు అక్షరాస్యత కార్యక్రమాల ద్వారా చదవడం, రాయడం నేర్పిస్తున్నామని, రాష్ట్రవ్యాప్తంగా 12 లక్షల మంది మహిళలు రాత పరీక్షల్లో పాల్గొన్నట్లు తెలిపారు. బ్యాంకు లావాదేవీలు నిర్వహించుకోవడానికి, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవడానికి మహిళల్లో అక్షరాస్యత పెంపొందించడం ఎంతో అవసరమన్నారు.రాష్ట్రంలో తొలిసారిగా రక్త మార్పిడి అవసరమయ్యే తలసేమియా బాధితులకు చేయూత పింఛన్లు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సన్న బియ్యం పంపిణీ, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం వంటి సంక్షేమ పథకాల ద్వారా పేదలకు అండగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామాల్లో సీసీ రోడ్లు, ఇతర రహదారులు, గిరిజన గూడేల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చి పనులు చేపడతామని మంత్రి తెలిపారు. మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమైతే కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని, కుటుంబాల అభివృద్ధితో గ్రామాలు ప్రగతి సాధిస్తాయని మంత్రి సీతక్క అన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మాట్లాడుతూ, ములుగు జిల్లాలో మొత్తం 4,262 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. మండలాల వారీగా ఏటూరునాగారంలో 485 మందికి, గోవిందరావుపేటలో 497 మందికి, కన్నాయిగూడెంలో 81 మందికి, మల్లంపల్లిలో 219 మందికి, మంగపేటలో 667 మందికి, ములుగులో 390 మందికి, తాడ్వాయిలో 340 మందికి, వెంకటాపూర్‌లో 396 మందికి, వెంకటాపురంలో 515 మందికి, వాజేడులో 470 మందికి, ములుగు మున్సిపాలిటీ పరిధిలో 202 మందికి నూతన చేయూత పింఛన్లు మంజూరైనట్లు వివరించారు. పింఛన్ల కోసం అందిన దరఖాస్తులను ఎంపీడీఓలు పరిశీలించిన అనంతరం డీఆర్డీఓ ఆమోదంతో అర్హులకు పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నేడు ములుగు, వెంకటాపూర్ మండలాలు, ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 988 మంది లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను అందజేస్తున్నామని తెలిపారు.

అనంతరం మంత్రి దనసరి అనసూయ సీతక్క మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారికి నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోందన్నారు. ఒంటరి మహిళలు, వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, నేతన్నలు, గీతన్నలతో పాటు తలసేమియా బాధితులకు సైతం పింఛన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ములుగు జిల్లాలో మూడు రోజుల పాటు అన్ని మండలాల్లో పింఛన్ల మంజూరు ఉత్తర్వుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామన్నారు. సిద్ధిపేట నుంచి మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీ లేని రుణాలు, బీమా సదుపాయాలతో పాటు 'అమ్మకు అక్షరమాల' కార్యక్ర మం ద్వారా అక్షరాస్యతను పెంపొందిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ స్వయం సహాయక సంఘంలో చేరి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ములుగు, వెంకటాపూర్ మండలాల్లో గ్రామాల వారీగా, ములుగు మున్సిపాలిటీ పరిధిలో వార్డుల వారీగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్ల మంజూరు ఉత్తర్వులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మున్సిపల్ చైర్‌పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఆసియా, డీఆర్డీఓ చంద్రశేఖర్, మున్సిపల్ కమి షనర్ సంపత్, షాహిన్, స్థానిక సర్పంచ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఒక పాఠశాల.. రెండు పేర్లు..
విద్యాశాఖలో అసలు నిజం ఏది?

- ఎంఈఓ చెబుతున్నది శ్రీ విజ్ఞాన్ విద్యానికేతన్.. క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నది రేడియంట్ (ఆఎఎచీ) హైస్కూల!
- గుర్తింపు పత్రాల్లో ఒక పేరా? పాఠశాల బోర్డుపై మరో పేరా? పేరు మార్పునకు అనుమతులు ఉన్నాయా?
- యాజమాన్యం ఇచ్చిన సమాచారాన్నే అధికారిక సమాధానంగా చెబుతున్నారా? క్షేత్రస్థాయి తనిఖీలు ఎక్కడ?
- పాఠశాల అసలు గుర్తింపుపై ఎంఈఓకే స్పష్టత లేదా? అధికారుల సమాచారానికి ఆధారాలేమిటి?
- పేరు విషయంలోనే గందరగోళమైతే భవన అనుమతులు, ఫైర్ సేఫ్టీ ధ్రువపత్రాల పరిస్థితి ఏమిటి?
- పాఠశాల గుర్తింపు సంఖ్య, అనుమతి పత్రాలు, పేరు మార్పు ఉత్తర్వులు బహిర్గతం చేయాలి!
- చిన్నారుల భద్రతపై ప్రశ్నలు తలెత్తుతున్నా విద్యాశాఖ ఎందుకు మౌనం వహిస్తోంది?
- ఎంఈఓ ఇచ్చిన సమాచారం తప్పని తేలితే బాధ్యత ఎవరిది? జిల్లా విద్యాశాఖ అధికారి సమాధానం చెప్పాలి!
- రికార్డుల నిజం బయటపెట్టాలి.. పాఠశాల పేర్ల గందరగోళానికి విద్యాశాఖ తెరదించాలి!



కుత్బుల్లాపూర్, నవంబర్ 16 (పీపుల్స్ న్యూస్): ఒక పాఠశాల.. రెండు పేర్లు! అధికారుల నోట ఒక పేరు.. క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నది మరో పేరు! అసలు పాఠశాల ఏది? అధికారిక గుర్తింపు దేనికి ఉంది? విద్యాశాఖ రికార్డుల్లో ఏ పేరు నమోదైంది? ఈ కనీస ప్రశ్నలకు కూడా స్పష్టమైన సమాధానం రాకపోవడం విద్యాశాఖ పనితీరుపై అనేక అనుమానాలకు తావిస్తోంది. కుత్బుల్లాపూర్ శ్రీకృష్ణ నగర్‌లోని రేడియంట్ (ఆఎఎచీ) హైస్కూల్ వ్యవహారంలో వెలుగుచూస్తున్న పేర్ల గందరగోళం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

➤ ఎంఈఓ సమాచారం ఒకటి.. క్షేత్రస్థాయి వాస్తవం మరొకటి!



సంబంధిత పాఠశాల పేరు గురించి మండల విద్యాశాఖ అధికారిని సంప్రదించగా 'శ్రీ విజ్ఞాన్ విద్యానికేతన్' అని సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం 'రేడియంట్ (ఆఎఎచీ) హైస్కూల్' పేరుతో పాఠశాల కొనసాగుతున్నట్లు కనిపిస్తోంది. మరి ఈ రెండు పేర్లలో అధికారికంగా గుర్తింపు పొందినది ఏది? ఒకే యాజమాన్యం రెండు పేర్లతో నిర్వహణ సాగిస్తోందా? పేరు మార్పునకు విద్యాశాఖ అనుమతి ఉందా? లేక రికార్డులకు, క్షేత్రస్థాయి పరిస్థితులకు మధ్య వ్యత్యాసం ఉందా? అన్న ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాల్సి ఉంది.

➤ పాఠశాల పేరే తెలియని పరిస్థితి.. తనిఖీలు చేస్తున్నదెవరు?

విద్యాసంస్థల నిర్వహణలో పారదర్శకత అత్యంత కీలకం. పాఠశాల గుర్తింపు, అనుమతులు, విద్యార్థుల వివరాలు, ఉపాధ్యాయుల నియామకాలు అన్నీ అధికారిక రికార్డుల ప్రకారమే ఉండాలి. అలాంటిది పాఠశాల అసలు పేరు విషయంలోనే స్పష్టత లేకపోతే విద్యాశాఖ అధికారులు నిర్వహిస్తున్న తనిఖీల విశ్వసనీయతపై ప్రశ్నలు తలెత్తడం సహజం. ఎంఈఓ సమాచారం ఏ రికార్డు ఆధారంగా ఇచ్చారు? గుర్తింపు ధ్రువపత్రాన్ని పరిశీలించారా? యాజమాన్యం సమర్పించిన పత్రాల ఆధారంగానే వివరాలు వెల్లడించారా? క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారా? అన్నది వెల్లడించాలి.

➤ రికార్డుల్లో ఒక పేరు.. బోర్డుపై మరో పేరా?

పాఠశాల పేరు మార్పు జరిగితే అందుకు సంబంధించిన అధికారిక అనుమతి ఉత్తర్వులు ఉండాలి. గుర్తింపు పొందిన పేరుకు భిన్నంగా మరో పేరుతో విద్యాసంస్థ నిర్వహణ సాగించేందుకు నిబంధనలు అనుమతిస్తున్నాయా? విద్యార్థుల ప్రవేశ పత్రాలు, బోనఫైడ్ ధ్రువపత్రాలు, విద్యా రికార్డుల్లో ఏ పేరు నమోదు చేస్తున్నారు? పాఠశాల గుర్తింపు సంఖ్య ఎవరి పేరుతో ఉంది? ఈ వివరాలన్నింటినీ ప్రజలకు వెల్లడించాల్సిన బాధ్యత విద్యాశాఖపై ఉంది. మాటలతో కాకుండా అధికారిక పత్రాలతోనే ఈ గందరగోళానికి ముగింపు పలకాలి.

➤ పేరుపైనే స్పష్టత లేదు.. ఇక అనుమతుల సంగతేంటి?

పాఠశాల అసలు గుర్తింపుపై సందిగ్ధత నెలకొన్న నేపథ్యంలో భవన నిర్మాణ అనుమతులు, అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రాలు, తరగతి గదుల నిర్వహణ, ఆటస్థలం, విద్యార్థుల భద్రత వంటి అంశాలపై కూడా సమగ్ర పరిశీలన జరగాలనే డిమాండ్ వినిపిస్తోంది. గతంలో ప్రస్తావించిన నిర్మాణ పనులకు సంబంధించి అవసరమైన అనుమతులు ఉన్నాయా? పాఠశాల భవనం విద్యార్థుల వినియోగానికి అన్ని భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉందా? అగ్నిప్రమాదం వంటి అత్యవసర పరిస్థితులు ఎదురైతే చిన్నారుల రక్షణకు అవసరమైన ఏర్పాట్లు ఉన్నాయా? అధికారులు స్పష్టం చేయాలి.

➤ యాజమాన్యం వివరాలే అధికారిక సమాచారమవుతున్నాయా?

ప్రజలు అడిగే ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇవ్వాల్సింది రికార్డుల ఆధారంగా. యాజమాన్యం చెప్పిన వివరాలను ధ్రువీకరించకుండా అధికారిక సమాచారంగా అందిస్తే అది ప్రజల్లో మరింత గందరగోళానికి దారితీస్తుంది. అందుకే సంబంధిత ఎంఈఓ ఇచ్చిన సమాచారం వెనుక ఉన్న ఆధారాలను బయటపెట్టాలి. ఒకవేళ సమాచారం తప్పుగా ఉన్నట్లు తేలితే అందుకు బాధ్యత ఎవరిది? తప్పు సమాచారానికి బాధ్యులైన వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటారా? అన్నది కూడా తేల్చాలి.

➤ జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించాలి!

ఈ వ్యవహారంపై జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే జోక్యం చేసుకుని సమగ్ర విచారణ జరిపించాలి. పాఠశాల అసలు గుర్తింపు పేరు, గుర్తింపు సంఖ్య, గుర్తింపు ధ్రువపత్రం, పేరు మార్పునకు సంబంధించిన ఉత్తర్వులు, భవన అనుమతులు, అగ్నిమాపక భద్రతా పత్రాలను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలి. ఎంఈఓ ఇచ్చిన సమాచారం ఏ అధికారిక రికార్డుల ఆధారంగా ఇచ్చారో స్పష్టత ఇవ్వాలి. నిబంధనల ఉల్లంఘనలు బయటపడితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు చేపట్టాలి.

➤ చిన్నారుల భవిష్యత్తుతో చెలగాటమా? సమాధానం చెప్పాల్సిందే!

ఒక విద్యాసంస్థ పేరుపైనే ఇంతటి గందరగోళం నెలకొంటే దాని నిర్వహణలోని ఇతర అంశాలపై అనుమానాలు తలెత్తడం సహజం. విద్యార్థుల భవిష్యత్తు, భద్రతతో ముడిపడిన అంశాలను అధికారులు తేలికగా తీసుకోకూడదు. ఒకవైపు యాజమాన్యం, మరోవైపు విద్యాశాఖ.. మధ్యలో నిజం తెలియని తల్లిదండ్రులు, విద్యార్థులు ఉండకూడదు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి



- నిజాంపేట్ శ్రీ సాయినాథ్ నగర్ కాలనీలో దెబ్బతిన్న మాన్‌హోళ్లు.. డిప్యూటీ కమిషనర్‌కు కాలనీవాసుల ఫిర్యాదు

కుత్బుల్లాపూర్: నవంబర్ 16 (పీపుల్స్ న్యూస్): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సాయినాథ్ నగర్ కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కాలనీవాసులు డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. గత ఏడాది కాలంగా మొదటి రోడ్డులో డ్రైనేజీ మాన్‌హోళ్లు దెబ్బతిని ఉన్నప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. దెబ్బతిన్న మాన్‌హోళ్లను వెంటనే పునర్నిర్మి ంచాలని, డ్రైనేజీ పైప్‌లైన్లను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని కోరారు. మురుగునీరు రోడ్లపైకి ప్రవహిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దుర్వాసనతో పాటు దోమల బెడద పెరిగి ప్రజారోగ్యానికి ముప్పు ఏర్పడుతోందని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.



ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని, తాత్కాలిక చర్యలతో సరిపెట్టకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆకుల సతీష్ కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణారావు, శ్రీనివాస్, మాధవరావు, అంకం సతీష్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో 27వ అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలు ప్రారంభం





- సంగీతంతో పోలీసుల క్రమశిక్షణ, ఐక్యతకు ప్రతీక.. ఐదు రోజుల పాటు జాతీయ స్థాయి పోటీలు
- ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా డీజీపీ సీవీ ఆనంద్.. 25కు పైగా పోలీస్ బ్యాండ్ల ప్రదర్శనలు

హైదరాబాద్, క్రైమ్ బ్యూరో నవంబర్ 16 (పీపుల్స్ న్యూస్) : దేశవ్యాప్తంగా పోలీసు బలగాల సంగీత ప్రతిభ, క్రమశిక్షణ, ఐక్యతను చాటిచెప్పే 27వ అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలు హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభ మయ్యాయి. సోమవారం రంగారెడ్డి జిల్లా సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో నిర్వహించిన ప్రారంభోత్సవానికి తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. నవంబర్ 16 నుంచి 20వ తేదీ వరకు ఐదు రోజుల పాటు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో, అఖిల భారత పోలీస్ క్రీడా నియంత్రణ మండలి నేతృత్వంలో ఈ పోటీలు జరగనున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల పోలీస్ విభాగాలు, కేంద్రపాలిత ప్రాంతాలు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలకు చెందిన 25కు పైగా బ్యాండ్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నాయి. సుమారు 1,500 మంది బ్యాండ్ సిబ్బంది తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. బ్రాస్ బ్యాండ్, పైప్ బ్యాండ్, బ్యూగిల్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ పోలీస్ బ్యాండ్లు కేవలం సంగీత బృందాలు మాత్రమే కాదని, ఆయా బలగాల క్రమశిక్షణ, గుర్తింపు, గౌరవం, ఐక్యతకు ప్రతీకలని పేర్కొన్నారు. జాతీయ వేడుకలు, కవాతులు, గౌరవ వందనాలు, పోలీసు సంస్మరణ దినోత్సవం వంటి ముఖ్యమైన కార్యక్రమాల్లో పోలీస్ బ్యాండ్ల పాత్ర ఎంతో కీలకమని వివరించారు.

సంగీతానికి భాష, ప్రాంతం, సంస్కృతి వంటి భేదాలు లేవని, ప్రజలకు పోలీసు శాఖను మరింత చేరువ చేయడంలో సంగీతం శక్తివంతమైన మాధ్యమమని తెలిపారు. బ్యాండ్ సిబ్బంది కఠోర సాధన, అంకితభావం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి పోటీలు వివిధ పోలీసు విభాగాల మధ్య స్నేహభావం, ఆరోగ్యకరమైన పోటీ, వృత్తిపరమైన నైపుణ్యం, జాతీయ సమైక్యతను పెంపొందిస్తాయని అన్నారు. 1999లో తొలిసారిగా అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలకు ఆతిథ్యమిచ్చిన సీఆర్‌పీఎఫ్‌కు ఈ పోటీలు ప్రత్యేక ప్రాధాన్యత కలిగి ఉన్నాయి. 2023 నుంచి మహిళా సిబ్బంది పోలీస్ బ్యాండ్ బృందాల్లో ఎక్కువగా భాగస్వాములు కావడం కూడా సాయుధ బలగాల్లో పెరుగుతున్న సమ్మిళిత భాగస్వామ్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

ఈ పోటీల్లో భాగంగా వివిధ రాష్ట్రాల పోలీసు బలగాలు, కేంద్ర బలగాల బ్యాండ్ సభ్యులతో సంయుక్త కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. ప్రజలకు పోలీస్ బ్యాండ్ల సంగీత వైభవాన్ని పరిచయం చేసేందుకు నవంబర్ 17న సాయంత్రం 5.30 గంటలకు హైటెక్స్‌లోని శిల్పారామంలో సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ సమక్షంలో, నవంబర్ 18న సాయంత్రం 5.30 గంటలకు లుంబినీ పార్కులో సంగీత దర్శకుడు తమన్ సమక్షంలో ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించనున్నారు.

ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు ఐజీలు టీ. విక్రమ్, గోపాల్ కృష్ణ, విపుల్ కుమార్, డీఐజీ వీరాజు, ట్రాఫిక్ డీసీపీ రాహుల్ రెడ్డి, మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్, ఏసీపీ చక్రపాణి, సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారులు, వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

స్ట్రోక్, డయాబెటిస్, హార్ట్ ప్రాబ్లమ్స్ అన్నింటికి కారణం పొల్యూషన్, ఇవే కాదు మరికొన్ని సమస్యలొస్తాయంటున్న శాస్త్రవేత్తలు, అవేంటంటే

ఎయిర్ పొల్యూషన్ హెల్త్‌కి మంచిది కాదు. దీని వల్ల ఎన్నో హెల్త్ ప్రాబ్లమ్స్ వస్తాయని గతంలోనే అనేక అధ్యయనాలు చెప్పినప్పటికీ తాజాగా ఓ సమీక్ష ప్రకారం వాయుకు కాలుష్యం అనేది మనలో తీవ్రమైన ఆరోగ్య సమస్యలకి దారితీస్తుందని తెలుస్తోంది. ఇదివరకటి రోజుల్లో ఎయిర్ పొల్యూషన్ అనేది ఊపిరితిత్తుల సమస్యకి కారణంగా ఉండేది. కానీ, తాజాగా సమీక్ష ప్రకారం గుండె,షుగర్ వంటి సమస్యలు కూడా వస్తాయని భారతీయ పరిశోధన నివేదిక వెల్లడించింది.

రోజురోజుకీ పొల్యూషన్ పెరుగుతోంది. దీనిని అరికట్టేందుకు ప్రభుత్వాలు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నా అవన్నీ సక్సెస్ కావట్లేదు. దీంతో పొల్యూషన్ పెరుగుతూనే ఉంది. అయితే, ఈ పొల్యూషన్ వల్ల ఆరోగ్యానికి మంచిది కాదు. ఊపిరితిత్తుల సమస్యలస్తాయనేది అందరికీ తెలిసిన విషయమే కానీ, తాజా సమీక్షలు కొన్ని భయపెట్టే విషయాలని చెబుతున్నాయి. పొల్యూషన్ కారణంగా కేవలం లంగ్స్ మాత్రమే దెబ్బతినవు. దీని



వల్ల గుండె సమస్యలు, టైప్ 2 డయాబెటిస్,స్ట్రోక్, లంగ్ క్యాన్సర్, ప్రెగ్నెన్సీలో సమస్యలు, మానసిక సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నాయి. సెంటర్ ఫర్ రీసెర్చ్ ఆన్ ఎనర్జీ అండ్ క్లీన్ ఎయిర్ రిలీజ్ చేసిన 50 ఏళ్ల(1975 నుండి 2025) వరకూ భారతీయ అధ్యయనాల విశ్లేషణ ప్రకారం వాయు కాలుష్యం కారణం శరీరంలో వివిధ ఆరోగ్య సమస్యలు వస్తున్నట్లుగా తేలింది. సమీక్షించిన 184 అధ్యయనాల్లో 169 అధ్యయనాలు అంటే సుమారు 91.8 శాతం ఎయిర్ పొల్యూషన్ కారణంగానే హెల్త్ ప్రాబ్లమ్స్ వస్తున్నట్లు తేలింది. పొల్యూషన్ పెరిగినప్పుడు గాలిలో సూక్ష్మ ధూళికణాలు ముఖ్యంగా pm2.5 రక్తం ద్వారా శరీరంలోని ఇతర అవయవాలకి పాకి రక్తనాళాల్లో మంట, ఆక్సిడేటివ్ ఒత్తిడిని పెంచుతాయి. ఈ కారణాల వల్ల అది ఇతర అవయవాలపై ప్రభావాన్ని చూపి ఆరోగ్య సమస్యలకి కారణంగా మారుతుంది. పొల్యూషన్ పెరిగితే శ్వాస సమస్యలు వచ్చేవి. కానీ, గాలిలోని ధూళికణాలు రక్తం ద్వారా శరీరంలోకి చేరి అవి గుండె జబ్బులు, టైప్ 2 డయాబెటిస్, ప్రెగ్నెన్సీలో సమస్యలు, మానసిక ఆరోగ్య సమస్యలకి కారణంగా మారుతుందని చెబుతున్నాయి నివేదిక. శ్వాసకోశ వ్యాధులైన ఆస్తమా, క్రానిక్స్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్, బ్రోన్హైటిస్ వంటివి కూడా పొల్యూషన్ కారణంగానే వస్తాయి.

సంపాదకీయం

విమర్శించే జర్నలిస్టులపై కక్ష సాధింపులా?

- ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం ప్రజాస్వామ్య హక్కు..

విమర్శలను సహనంతో స్వీకరించాలి.. పత్రికా స్వేచ్ఛను కాపాడాలి



ప్రజాస్వామ్య వ్యవస్థలో పత్రికా స్వేచ్ఛకు అత్యంత ప్రాధాన్యత ఉంది. ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాలు, అమలు చేసే విధానాలు, ప్రజలపై చూపే ప్రభావాలను విశ్లేషించి లోటుపాట్లను ఎత్తిచూపడం జర్నలిస్టుల ప్రధాన బాధ్యత. అధికారంలో ఉన్నవారు చేస్తున్న పనులను ప్రశంసించడమే కాకుండా, ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న నిర్ణయాలను ప్రశ్నించడం కూడా జర్నలిజంలో అంతర్భాగం. ప్రజల గొంతుకగా నిలవాల్సిన మీడియా వ్యవస్థ స్వతంత్రంగా పనిచేసినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతమవుతుంది. అలాంటి జర్నలిస్టులపై ఆంక్షలు విధించడం, వారి విమర్శలను సహించలేకపోవడం, ప్రశ్నించే స్వరాలను అణిచివేసే ప్రయత్నాలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం.ప్రభుత్వ విధానాలను విమర్శించే జర్నలిస్టులను శత్రువులుగా చూడటం సరైన పద్ధతి కాదు. ప్రభుత్వాలు ప్రజల ఓట్లతో అధికారంలోకి వస్తాయి. ప్రజల కోసం పనిచేయాల్సిన బాధ్యత వాటిపై ఉంటుంది. ఆ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించి ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మీడియాపై ఉంది. పాలకుల నిర్ణయాల్లో తప్పులు ఉన్నప్పుడు వాటిని ఎత్తిచూపడం, ప్రజలకు కలిగే నష్టాలను వివరించడం, అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించడం జర్నలిస్టుల వృత్తిపరమైన ధర్మం. విమర్శలు వచ్చినప్పుడు వాటికి సమాధానం చెప్పడం మానేసి విమర్శకులపైనే ఆగ్రహం వ్యక్తం చేయడం ప్రజాస్వామ్యానికి మేలు చేయదు.**విమర్శలను సహించే ప్రజాస్వామ్యమే బలమైనది**ప్రజాస్వామ్యంలో అధికార పక్షంతో పాటు ప్రతిపక్షానికి, పౌర సమాజానికి, మీడియాకు సమాన ప్రాధాన్యత ఉంటుంది. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడం సహజం. ఆ అభిప్రాయాలను వినడం, వాటిలోని వాస్తవాలను పరిశీలించడం, అవసరమైతే నిర్ణయాలను సవరించుకోవడం పాలకుల బాధ్యత. విమర్శించే వారిని రాజకీయ ప్రత్యర్థులుగా ముద్రవేయడం, వారి ఉద్దేశాలను తప్పుగా చిత్రీకరించడం వల్ల సమస్యలు పరిష్కారం కావు. పైగా ప్రజల్లో ప్రభుత్వంపై అనుమానాలు పెరుగుతాయి.ప్రభుత్వ విధానాలను విమర్శించడం అంటే దేశాన్ని విమర్శించడం కాదు. పాలకుల నిర్ణయాలను ప్రశ్నించడం అంటే దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా వ్యవహరించడం కాదు. ప్రభుత్వం, దేశం రెండూ వేర్వేరు అంశాలని గుర్తించాలి. దేశం పట్ల ప్రేమ, రాజ్యాంగం పట్ల గౌరవం ఉన్నవారే ప్రభుత్వ విధానాల్లోని లోపాలను ఎత్తిచూపవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేకపోతే పాలకుల నిర్ణయాలను పరిశీలించే అవకాశం ఉండదు. అందువల్ల విమర్శలను దేశ వ్యతిరేక చర్యలుగా చిత్రీకరించే ధోరణి ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదకరం.**భారత్ సమ్మిట్ చుట్టూ వీసాల వివాదం**హైదరాబాద్‌లో నిర్వహించిన భారత్ సమ్మిట్-2026 సందర్భంగా విదేశీ ప్రతినిధుల వీసాల వ్యవహారం వివాదానికి దారితీసింది. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమానికి వివిధ దేశాల నుంచి మేధావులు, పరిశోధకులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు హాజరుకావాల్సి ఉంది. అయితే ఆహ్వానాలు అందుకున్న కొందరు విదేశీ ప్రతినిధులకు వీసాలు నిరాకరించడం, మరికొందరికి ఇచ్చిన అనుమతులను రద్దు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి.శశిథరూర్ వెల్లడించిన వివరాల ప్రకారం 315 మంది వక్తల్లో 115 మంది భారత్‌కు రాలేకపోయారు. ఇంత పెద్ద సంఖ్యలో ప్రతినిధులు సదస్సుకు దూరమవడం సాధారణ పరిణామంగా తీసుకోవడానికి వీలులేదు. అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నప్పుడు ప్రతినిధుల రాకపోకలకు సంబంధించిన అంశాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ముందస్తు సమన్వయం అవసరం. వీసాల మంజూరు, నిరాకరణ, రద్దు వంటి అంశాల్లో స్పష్టత ఉండాలి. విదేశీ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొనేందుకు సిద్ధమైన తర్వాత చివరి నిమిషంలో అనుమతులు నిరాకరించబడితే నిర్వాహకులకు ఇబ్బందులు కలగడమే కాకుండా దేశ ప్రతిష్ఠపైనా ప్రభావం పడుతుంది.విదేశీయులకు వీసాలు మంజూరు చేయడం, నిరాకరించడం కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం. దేశ భద్రత, జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. అయితే ఆ నిర్ణయాలు పారదర్శకంగా, సరైన కారణాలతో ఉండాలి. ఇప్పటికే అనుమతులు పొందిన వ్యక్తుల వీసాలను రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే అందుకు తగిన వివరణ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. భద్రతాపరమైన అంశాలను బహిర్గతం చేయాల్సిన అవసరం లేకపోయినా, నిర్ణయాల వెనుక ఉన్న సాధారణ కారణాలను వెల్లడించడం ప్రజాస్వామ్య జవాబుదారీతనంలో భాగం.**ప్రశ్నించినందుకే జర్నలిస్టులపై ఆంక్షలా?**ఈ వివాదంలో నార్వేకు చెందిన జర్నలిస్టు హెలె లింగ్ స్వెండ్సన్ పేరు ప్రస్తావనకు వచ్చింది. 2026 మేలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జర్నలిస్టుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారా అని ఆమె ప్రశ్నించిన అంశం కూడా చర్చలోకి వచ్చింది. ఒక జర్నలిస్టు దేశ ప్రధానమంత్రిని ప్రశ్నించడం తప్పెలా అవుతుంది? ప్రజాస్వామ్య దేశంలో అత్యున్నత పదవిలో ఉన్న వ్యక్తులను కూడా మీడియా ప్రశ్నించగలగాలి. పాలకులు తమ నిర్ణయాలు, విధానాలు, ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానాలు చెప్పాలి. ఇదే ప్రజాస్వామ్యానికి అసలైన స్ఫూర్తి.జర్నలిస్టులు అడిగే ప్రతి ప్రశ్నకు పాలకులు అంగీకరించాల్సిన అవసరం లేదు. ప్రశ్నల్లో తప్పులు ఉంటే వాటిని సరిదిద్దవచ్చు. ఆరోపణల్లో వాస్తవాలు లేకపోతే ఆధారాలతో ఖండించవచ్చు. కానీ ప్రశ్నించిన వ్యక్తులపై ఆగ్రహం వ్యక్తం చేయడం, వారి స్వేచ్ఛను పరిమితం చేసే చర్యలకు పాల్పడటం సరైన విధానం కాదు. ప్రభుత్వ విధానాలను విమర్శించినందుకు జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయనే అభిప్రాయం ఏర్పడితే అది అంతర్జాతీయ స్థాయిలో దేశ ప్రజాస్వామ్య ప్రతిష్ఠను దెబ్బతీస్తుంది.పత్రికా స్వేచ్ఛ అనేది జర్నలిస్టులకు మాత్రమే సంబంధించిన హక్కు కాదు. ప్రజలకు సమాచారం తెలుసుకునే హక్కుతో అది ముడిపడి ఉంటుంది. ఒక వార్తను ప్రచురించే ముందు వాస్తవాలను పరిశీలించడం, అధికారుల నుంచి వివరణ తీసుకోవడం, బాధితుల వాదనలను ప్రజల ముందుంచడం మీడియా బాధ్యత. ప్రభుత్వాల తప్పిదాలను బయటపెట్టినప్పుడు ప్రజలకు వాస్తవ పరిస్థితులు తెలుస్తాయి. అధికార యంత్రాంగంలో జవాబుదారీతనం పెరుగుతుంది. అందువల్ల స్వతంత్ర మీడియా ప్రజాస్వామ్యానికి ఒక బలమైన రక్షణ కవచంగా పనిచేస్తుంది. **రాజకీయ విమర్శలకు ప్రతిగా ఆంక్షలు పరిష్కారం కావు**ప్రస్తుతం దేశంలో రాజకీయ వాతావరణం రోజురోజుకూ వేడెక్కుతోంది. అధికార పక్షాలు, ప్రతిపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు సాధారణమయ్యాయి.

త్యాగం.. సేవకు నిలువెత్తు నిదర్శనం సోనియా గాంధీ

ప్రేమ, కుటుంబ అనుబంధాలు, వ్యక్తిగత విషాదాలు, రాజకీయ పోరాటాలు.. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సాగిన అసాధారణ జీవన ప్రయాణం



భారత రాజకీయ చరిత్రలో కొందరు నాయకుల జీవితాలు కేవలం పదవులు, అధికారాలు, ఎన్నికల విజయాలకే పరిమితం కావు. వారి జీవితాల వెనుక ఎన్నో త్యాగాలు, వ్యక్తిగత బాధలు, కుటుంబ అనుబంధాలు, సిద్ధాంతాల పట్ల నిబద్ధత, దేశం పట్ల అంకితభావం దాగి ఉంటాయి. అలాంటి అరుదైన వ్యక్తిత్వాల్లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఒకరు. ప్రేమతో ప్రారంభమైన ఆమె జీవితం ఎన్నో విషాదాలను, రాజకీయ ఒడిదుడుకులను ఎదుర్కొంటూ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ దిశగా సాగింది.సోనియా గాంధీ రచించిన 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం ఆమె వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా, గత ఆరు దశాబ్దాల భారత రాజకీయ, సామాజిక పరిణామాలను కూడా కళ్లకు కట్టినట్లు వివరిస్తుంది. ఒక మహిళగా, భార్యగా, తల్లిగా, రాజకీయ నాయకురాలిగా ఆమె ఎదుర్కొన్న అనుభవాలు ఈ పుస్తకంలో భావోద్వేగంగా ప్రతిబింబించాయి. ఇది కేవలం ఆత్మకథ కాదు. ప్రేమ, కుటుంబం, బాధ్యత, త్యాగం, రాజకీయ పోరాటం, ప్రజాస్వామ్య విలువల సమ్మేళనంగా నిలిచే జీవిత చరిత్ర.ఇటలీలోని ఒక చిన్న పట్టణంలో సాధారణ కుటుంబంలో జన్మించిన సోనియా, రాజీవ్ గాంధీని వివాహం చేసుకుని భారతదేశానికి వచ్చిన తర్వాత ఇక్కడి సంస్కృతి, సంప్రదాయాలు, కుటుంబ వ్యవస్థను అర్థం చేసుకుంటూ భారతీయ సమాజంలో మమేకమయ్యారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలతో తనకున్న అనుబంధాన్ని ఈ పుస్తకంలో ఆత్మీయంగా వివరించారు. ఇందిరా గాంధీని కేవలం ప్రధానమంత్రిగా కాకుండా ధైర్యం, క్రమశిక్షణ, కర్తవ్యనిష్ఠ కలిగిన నాయకురాలిగా ఆమె అభివర్ణించారు. రాజీవ్ గాంధీలోని సౌమ్యత, మానవత్వం, లౌకిక ప్రజాస్వామ్యంపై ఉన్న నిబద్ధత తనను ఎంతగానో ప్రభావితం చేశాయని పేర్కొన్నారు.**వరుస విషాదాలు.. చెక్కుచెదరని ధైర్యం**గాంధీ కుటుంబం ఎదుర్కొన్న విషాదాలు సోనియా గాంధీ జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేశాయి. 1980లో సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మరణించడం, 1984 అక్టోబర్ 31న ఇందిరా గాంధీ హత్యకు గురికావడం, అనంతరం రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టడం, చివరకు 1991 మే 21న రాజీవ్ గాంధీ హత్యకు గురికావడం వంటి సంఘటనలు ఆ కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టాయి. ఈ ఘటనలను సోనియా తన పుస్తకంలో వివరించిన తీరు పాఠకుల హృదయాలను కదిలిస్తుంది.రాజకీయాలకు దూరంగా ప్రశాంతమైన కుటుంబ జీవితాన్ని కోరుకున్న సోనియా, రాజీవ్ గాంధీ క్రియాశీల రాజకీయాల్లోకి రావడాన్ని కూడా తొలుత ఇష్టపడలేదు. ఆయన మరణం తర్వాత కాంగ్రెస్ పార్టీ నాయకత్వ బాధ్యతలను స్వీకరించేందుకు సైతం నిరాకరించారు. అయితే పార్టీ పరిస్థితులు, ప్రజల ఆకాంక్షలు, రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆమె ప్రజాజీవితంలోకి రావాల్సి వచ్చింది. వ్యక్తిగతంగా ఎన్నో బాధలు ఎదురైనా వాటికి కుంగిపోకుండా బాధ్యతలను స్వీకరించడం ఆమె పట్టుదలకు నిదర్శనం. **సంక్షోభంలో కాంగ్రెస్‌కు అండగా నిలిచిన నాయకత్వం**1997లో సోనియా గాంధీ క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించి, 1998లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ఆ సమయంలో పార్టీ అంతర్గత విభేదాలు, నాయకత్వ సమస్యలు, వరుస ఎన్నికల పరాజయాలతో సతమతమవుతోంది. అటువంటి క్లిష్ట పరిస్థితుల్లో పార్టీ పగ్గాలు చేపట్టి కార్యకర్తల్లో విశ్వాసం నింపడం ఆమె నాయకత్వ సామర్థ్యానికి పరీక్షగా నిలిచింది. విభిన్న అభిప్రాయాలు, రాజకీయ ఒత్తిళ్ల మధ్య పార్టీని ముందుకు నడిపించేందుకు ఆమె చేసిన ప్రయత్నాలు పుస్తకంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు.తన కుటుంబం ఎదుర్కొన్న విమర్శలు, రాజకీయ ప్రత్యర్థుల ఆరోపణలు, ముఖ్యంగా విదేశీ మూలాల పేరుతో ఎదురైన వివాదాలను కూడా ఆమె ప్రస్తావించారు. అయినప్పటికీ రాజకీయాల్లో తనదైన స్థానాన్ని ఏర్పరచుకుని పార్టీని ముందుకు తీసుకెళ్లారు. కుమారుడు రాహుల్ గాంధీ, కుమార్తె ప్రియాంక గాంధీలను ప్రజాసేవ వైపు ప్రోత్సహించిన తీరు కూడా ఈ పుస్తకంలో ఆసక్తికరంగా వివరించారు.**అధికారాన్ని త్యజించి బాధ్యతకు ప్రాధాన్యం**సోనియా గాంధీ రాజకీయ జీవితంలో 2004 సంవత్సరం అత్యంత కీలకమైనది. ఆ ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ కూటమి విజయం సాధించింది. దీంతో ప్రధానమంత్రి పదవిని చేపట్టే అవకాశం ఆమెకు లభించింది. అయితే దేశంలో అత్యున్నతమైన ఆ పదవిని స్వీకరించకుండా డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు అవకాశం కల్పించారు. అధికారాన్ని ఆశించకుండా బాధ్యతకు ప్రాధాన్యం ఇచ్చిన ఈ నిర్ణయం భారత రాజకీయాల్లో ప్రత్యేక చర్చకు దారితీసింది. పదవుల కోసం పోటీ పడే ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆమె తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాజీవితంలో నైతిక విలువల ప్రాధాన్యాన్ని గుర్తుచేస్తుంది. 2004 నుంచి 2014 వరకు యూపీఏ చైర్‌పర్సన్‌గా ఆమె పోషించిన పాత్ర కూడా కీలకమైనది. సమాచార హక్కు చట్టం, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, అటవీ హక్కుల చట్టం, విద్యాహక్కు చట్టం వంటి ప్రజా సంక్షేమ కార్యక్రమాల రూపకల్పన, అమలులో ఆమె చేసిన కృషి ప్రస్తావించదగినది. వివిధ రాజకీయ సిద్ధాంతాలు కలిగిన పార్టీలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి కూటమిని నడిపించడం ఆమె రాజకీయ చతురతకు నిదర్శనం. వామపక్షాలు, మమతా బెనర్జీ, లాలూ ప్రసాద్ యాదవ్, మాయావతి వంటి విభిన్న రాజకీయ శక్తులతో సమన్వయం సాధించడం అంత సులభమైన విషయం కాదు.**ప్రజాస్వామ్యం, లౌకికవాదమే దేశానికి పునాది**ఈ పుస్తకంలో సోనియా గాంధీ పలు వివాదాస్పద రాజకీయ పరిణామాలపైనా తన అభిప్రాయాలను వెల్లడించారు. 1975 అత్యవసర పరిస్థితి సమయంలో చోటుచేసుకున్న పరిణామాలు, వాటిపై ఇందిరా గాంధీ వ్యక్తం చేసిన విచారం, 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత వంటి అంశాలను ప్రస్తావించారు. దేశంలో ప్రజాస్వామ్య సంస్థలు, రాజ్యాంగ విలువలు, సామాజిక ఐక్యత ఎదుర్కొంటున్న సవాళ్లపై కూడా తన ఆందోళనను వ్యక్తం చేశారు.భారతదేశం ఒకే మతం, ఒకే భాష, ఒకే సంస్కృతికి పరిమితమైన దేశం కాదని, భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశానికి అసలైన బలమని ఆమె అభిప్రాయం. లౌకికవాదం, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి విలువలు రాజ్యాంగం మనకు కల్పించిన అమూల్యమైన హక్కులని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతం కావాలంటే రాజకీయ విభేదాలకు అతీతంగా రాజ్యాంగ స్ఫూర్తిని గౌరవించాల్సిన అవసరాన్ని ఈ రచన గుర్తుచేస్తుంది.**భవిష్యత్ తరాలకు విలువైన చారిత్రక గ్రంథం** ఈ పుస్తకంలో ప్రత్యేకంగా కనిపించే అంశం సోనియా గాంధీ తన జీవితాన్ని కేవలం రాజకీయ విజయాల కోణంలో కాకుండా కుటుంబ అనుబంధాలు, ప్రేమ, బాధ్యత, త్యాగం, విమర్శలు, ఆత్మపరిశీలన వంటి అనేక కోణాల్లో ఆవిష్కరించడం. వ్యక్తిగత జీవితంలో ఎన్నో విషాదాలను ఎదుర్కొన్నప్పటికీ ప్రజాజీవితంలో కొనసాగడం, 22 ఏళ్లపాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహించడం, ప్రధానమంత్రి పదవిని త్యజించడం ఆమె రాజకీయ ప్రస్థానంలోని ముఖ్యమైన ఘట్టాలు.నేటి యువత రాజకీయ నాయకుల

మోయినాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారిణిపై ఏసీబీ ఆదాయానికి మించిన ఆస్తుల కేసు

- **రూ.6.76 కోట్లకు పైగా ఆస్తులు గుర్తింపు.. ఎనిమిది ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు**
- **గతంలో రూ.75 వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన అధికారిణి.. బినామీలు, బంధువుల ఆస్తులపైనా ఏసీబీ అరా**



హైదరాబాద్, క్రైమ్ బ్యూరో నవంబర్ 16 (పీపుల్స్ న్యూస్): అక్రమ సంపాదనతో ఆదాయానికి మించి భారీగా ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలపై రంగారెడ్డి జిల్లా మోయినాబాద్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణిపై అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) కేసు నమోదు చేసింది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో భాగంగా సోమవారం అధికారులు ఆమె నివాసంతో పాటు కార్యాలయం, బంధువులు, సన్నిహితులు, బినామీలకు సంబంధించిన మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు.సోదాల్లో స్థిర, చర ఆస్తులకు సంబంధించిన పలు కీలక పత్రాలను ఏసీబీ అధికారులు గుర్తించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో 283.11 చదరపు గజాల విస్తీర్ణంలో రెండు ఖాళీ స్థలాలు, జనగామ జిల్లా పాలకుర్తిలో 424 చదరపు గజాల మరో స్థలం ఉన్నట్లు గుర్తించారు. వీటి మొత్తం విలువ రూ.87.67 లక్షలుగా అంచనా వేశారు.రంగారెడ్డి జిల్లా అత్తాపూర్‌లో రూ.63 లక్షల విలువైన నివాస ఫ్లాట్, రంగారెడ్డి జిల్లాలోనే సుమారు రూ.2.45 కోట్ల విలువైన జీ+2 అంతస్తుల నివాస భవనం ఉన్నట్లు గుర్తించారు. మహబూబ్‌నగర్ జిల్లా కోయిల్‌కొండ మండలంలో ఎకరం పది గుంటల వ్యవసాయ భూమి, దాని విలువ రూ.29.70 లక్షలుగా పేర్కొన్నారు. అయితే ఈ ఆస్తుల మార్కెట్ విలువ అధికారిక విలువ కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని ఏసీబీ వెల్లడించింది.

■ చర ఆస్తులు, పెట్టుబడుల వివరాలు..

సోదాల్లో రూ.5.47 లక్షల నగదు, మహబూబ్‌నగర్‌లోని తుల్జా భవానీ వైన్స్‌లో రూ.50 లక్షల పెట్టుబడి, షేర్లలో రూ.1.30



కోట్ల పెట్టుబడులు ఉన్నట్లు గుర్తించారు. బ్యాంకు ఖాతాల్లో రూ.7,97,238 నిల్వలు, సుమారు 175.1 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.48 లక్షల విలువైన మహీంద్రా ఎక్స్‌యూవీ700, హ్యుందాయ్ క్రెటా కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, రూ.5.10 లక్షల విలువైన గృహోపకరణాలను గుర్తించారు.ఏసీబీ ప్రాథమిక అంచనా ప్రకారం అధికారిణికి సంబంధించిన మొత్తం ఆస్తుల విలువ రూ.6,76,45,738గా ఉంది. మరిన్ని ఆస్తులకు సంబంధించి అధికారులు అదనపు ధ్రువీకరణ చేపడుతున్నారు.

■ గతంలో రూ.75 వేల లంచం తీసుకుంటూ పట్టుబడి..

ఇదే అధికారిణి మోయినాబాద్ మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారిణిగా పనిచేస్తున్న సమయంలో 2026 సెప్టెంబర్ 30న రూ.75 వేల లంచం డిమాండ్ చేసి, పంచాయతీ కార్యదర్శి ద్వారా స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పటుకున్నారు. ఈ ఘటనపై అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. ప్రస్తుతం ఆమె న్యాయ కస్టడీలో ఉన్నట్లు ఏసీబీ వెల్లడించింది.తాజాగా ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఆమెను హైదరాబాద్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట పీటీ వారెంట్‌పై హాజరుపరచనున్నారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని ఏసీబీ స్పష్టం చేసింది.

■ లంచం డిమాండ్ చేస్తే 1064కు ఫిర్యాదు చేయండి.

ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. వాట్సాప్ నంబర్ 9440446106, తెలంగాణ ఏసీబీ సామాజిక మాధ్యమాల ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను రహస్యంగా ఉంచుతామని ఏసీబీ వెల్లడించింది.

కార్తిక మాసంలో 'కోటి సోమవారం' ఇలా చేస్తే- అశ్వమేధయాగం చేసినంత ఫలం!

శివ భక్తులకు కార్తిక మాసం ఎంతో ప్రియమైనది. ఈ మాసంలో వచ్చే సోమవారాలు, ఏకాదశి, పౌర్ణమి, వంటి తిథులు శివారాధనకు, ఉపవాస దీక్షలకు ప్రశస్తమైనవి. కార్తిక మాసంలో సాధారణంగా వచ్చే నాలుగు సోమవారాలు కాకుండా కోటి సోమవారం అని ప్రత్యేకంగా జరుపుకుంటాం. అసలు కోటి సోమవారం ఎలా ఏర్పడుతుంది? కోటి సోమవారం విశిష్టత ఏమిటి? ఈ ఏడాది కోటి సోమవారం ఎప్పుడు వచ్చింది? అనే ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుందాం.





కోటి సోమవారం ఎప్పుడు?

తెలుగు పంచాంగం ప్రకారం సాధారణంగా కార్తిక మాసంలో శ్రవణా నక్షత్రం, సప్తమి తిథి ఏ రోజున కలిసి వస్తే ఆ రోజునే కోటి సోమవారంగా వ్యవహరిస్తారు. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే కోటి సోమవారం, సోమవారం రోజునే రావాలనే నియమం లేదు. సప్తమి, శ్రవణా నక్షత్రం ఏ రోజు ఉంటే ఆ రోజునే కోటి సోమవారంగా జరుపుకుంటారు. ఈ క్రమంలో ఈ ఏడాది నవంబర్ 16, సోమవారం, కార్తిక శుద్ధ సప్తమి, శ్రవణా నక్షత్రం కలిసి వచ్చినందున ఈ రోజునే కోటి సోమవారంగా జరుపుకోవాలని పంచాంగ కర్తలు సూచిస్తున్నారు. విశేషించి ఈ ఏడాది పరమ పవిత్రమైన తొలి కార్తిక సోమవారం రోజునే కోటి సోమవారం రావడం శివ భక్తులకి రెట్టింపు ఆనందాన్ని కలిగిస్తోంది. ఈ సందర్భంగా కోటి సోమవారం విశిష్టత తెలుసుకుందాం.

కోటి సోమవారం విశిష్టత

కార్తీక మాసంలో శ్రవణా నక్షత్రం కూడిన రోజును 'కోటి సోమవారం' అంటారు. ఈ రోజు శివారాధనకు, విష్ణువు ఆరాధనకు అత్యంత విశిష్టమైనది. స్కంద పురాణం ప్రకారం ఈ రోజు కార్తిక సోమవారం వ్రతాన్ని ఆచరించడం వల్ల కోటి జన్మల పాపాలు తొలగుతాయని శాస్త్ర వచనం. ఇంతటి పవిత్రమైన రోజున ఆచరించాల్సిన సత్కర్మల గురించి తెలుసుకుందాం. కోటి సోమవారం రోజు కొన్ని సత్కర్మలు ఆచరించడం వల్ల జన్మాంతర పాపాలు నశించి, సాధకునికి మోక్ష మార్గం సులువవుతుంది అంటారు. ఆ సత్కర్మలు ఏమిటో చూద్దాం.

నదీస్నానం

అసలు పుణ్య నదుల్లో స్నానం అనగానే ముందుగా గుర్తొచ్చేది కార్తిక మాసం. కార్తిక మాసానికి నదీస్నానానికి అలా విడదీయరాని ఆధ్యాత్మిక బంధం ఉంది. కార్తిక మాసంలో వచ్చే సోమవారం లేదా, కోటి సోమవారం రోజు పవిత్ర నదుల్లో ఆచరించే పుణ్య స్నానం కైలాసప్రాప్తిని కలిగిస్తుందని శివపురాణంలో వివరించి ఉంది. ప్రత్యేకించి ఈ ఏడాది రెండుగా ఒకేరోజు రావడం మన అదృష్టం. ఈ కోటి సోమవారం రోజు సూర్యోదయానికి ముందే, నక్షత్రాలు అస్తమించక ముందే పుణ్య నదుల్లో స్నానం చేయడం విశేషమైన ఫలితాన్నిస్తుంది. ఈ రోజు సూర్యోదయానికి ముందే నదీస్నానం ఆచరిస్తే 16 వేల సంవత్సరాలు గంగాస్నానం చేసినంత పుణ్యం వస్తుంది.

చన్నీటి స్నానం

చలి పెరిగే కార్తిక మాసం చన్నీటి స్నానం చేయడం కొంత కష్టం కావచ్చు. కానీ నిల్వ ఉంచిన నీరైతే చల్లగా ఉంటాయి. అదే ప్రవహించే నీరు ఎప్పుడు సమతల ఉష్ణోగ్రతతో ఉండడం వల్ల చక్కగా స్నానం చేయవచ్చు. నదీగర్భాల్లో సహజంగా ఉండే 'వాటర్ కరెంట్స్' నదీజలాలను వెచ్చగా ఉంచుతాయి. ఇక ప్రవహించే నీటిలో స్నానం చేయడం ఆరోగ్యానికి ఎంతో మంచిది. కార్తిక మాసంలో నదీస్నానం ఇటు ఆధ్యాత్మికంగా, అటు ఆరోగ్యపరంగా కూడా శ్రేష్ఠమైనది.

దీపారాధన

కోటి సోమవారం రోజు నదీ తీరాల్లో లేదా శివాలయాల్లో విష్ణువు ఆలయాల్లో కానీ దీపారాధన చేయడం శ్రేష్ఠం. దీపం అజ్ఞాన తిమిరాలను తొలగించి జ్ఞాన ఉషస్సు వైపు నడిపిస్తుంది. అందుకే హిందూ సంప్రదాయంలో దీపారాధనకు అంత ప్రాముఖ్యం ఉంది. ముఖ్యంగా కార్తిక మాసంలో వచ్చే కోటి సోమవారం రోజు శివాలయంలో చేసే దీపారాధన అనేక జన్మల పాపాలను నశింపజేస్తుంది. కన్యాదానం ఉపవాసం. విశేషించి కార్తిక సోమవారం రోజుల్లో భక్తులు ఎక్కువగా ఉపవాసం ఉంటారు. ఇక కోటి సోమవారం, కార్తిక సోమవారం కలిసి వచ్చిన ఈ పవిత్రమైన రోజున ఉదయం నుంచి రాత్రి వరకు ఏమీ తినకుండా ఉపవాసం ఉండాలి. ఆరోగ్య సమస్యలు ఉన్నవారు పాలు, పళ్లు వంటి సాత్విక ఆహారాన్ని తీసుకోవచ్చు. ఉదయం సాయంత్రం దీపారాధవవలన కోట్ల జన్మల పాపాలు తొలగి మోకఅంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

పిల్లలు నడక మొదలుపెట్టారా? - తల్లిదండ్రులుగా మీరు ఈ జాగ్రత్తలు తీసుకోవాలట!

నవమాసాలు మోసి బిడ్డకు జన్మ ఇచ్చిన తర్వాత ఆ తల్లి పడే ఆనందం అంతా ఇంతా కాదు. ఇక ఆ బిడ్డ బుడి బుడి అడుగులు వేస్తుంటే ఎంతగానో మురిసిపోతుంది. ప్రతి అడుగునూ మనసులో ముద్రించుకుంటుంది. అయితే సాధారణంగా పిల్లలు నాలుగు నుంచి పదిహేను నెలల లోపు.. నిలబడడం, కూర్చోవడం, నడవడం ఇలా ఒకదాని తర్వాత మరొకటి నేర్చుకుంటుంటారు. ఇక ఇలా నడిచే సమయంలో పిల్లలకు చిన్న చిన్న దెబ్బలు తగిలే అవకాశం కూడా ఉంది. కాబట్టి వారిని జాగ్రత్తగా కాపాడే బాధ్యత తల్లిదండ్రులదే అంటున్నారు నిపుణులు. ఈ క్రమంలోనే పిల్లలు నడక నేర్చుకునేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.పొడవు డ్రస్సులు వద్దు: పిల్లలు నడిచే సమయంలో పొడవు డ్రస్సులు వద్దంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఈ డ్రస్సులు వేసుకున్నప్పుడు వాళ్ల కాళ్ల కింద పడి ఇబ్బందిగా ఉంటాయని, ఒక్కోసారి వాటిని తట్టుకొని కింద పడిపోయే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అందుకే కనీసం నడిచే కాసేపైనా పొట్టి డ్రస్సులు వేయడం మంచిదని సూచిస్తున్నారు.

వాకర్‌తో కేర్‌ఫుల్‌గా: ఎప్పుడైతే పిల్లలు సొంతంగా నిలబడటం నేర్చుకుంటారో, వెంటనే వాళ్లకు వాకర్ ద్వారా సపోర్ట్ ఇవ్వాలంటున్నారు నిపుణులు. అంటే వాళ్లను వాకర్‌లో కూర్చోబెట్టాలని.. దాని వెనకాల తల్లిదండ్రులు స్తున్నారు నిపుణులు. ముఖ్యంగా బయటకు వెళ్లినప్పుడు షూస్ వేయడం మర్చిపోవద్దంటున్నారు. ఎందుకంటే నేలమీద నడిస్తే ఏవైనా గుచ్చుకోవడం, లేత పాదాలు కందిపోవడం లాంటివి జరిగే అవకాశం ఎక్కువని.. అలాగే నడిచేటప్పుడు ఒక్కసారి ముందుకు పడితే అరచేతులకు దెబ్బ తగిలే అవకాశం ఉంటుందంటున్నారు. కేవలం కాళ్లకు మాత్రమే కాకుండా వీలైతే చేతులకూ గ్లౌజులు వేయడం మరింత మంచిది అంటున్నారు నిపుణులు.

ఆ సమయంలో కూడా జాగ్రత్త ఉండాలి: ఇవి మాత్రమే కాకుండా పిల్లలు నడక నేర్చుకునే సమయంలో, ముఖ్యంగా రాత్రుళ్లు చాలా జాగ్రత్తగా వారిని కాపాడుకోవాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే రాత్రి మెలకువ వచ్చినప్పుడు చిన్నారులు నడవడానికి ప్రయత్నం చేస్తారని, ఈ నేపథ్యంలో అదుపు తప్పి కింద పడే ప్రమాదం ఉందంటున్నారు. కాబట్టి, పిల్లల్ని పక్కనే పడుకోబెట్టి, మధ్యమధ్యలో వారిని ఓ కంట కనిపెడుతూ



వాలని చెప్పి గంటల కొద్దీ వాకర్‌లో ఉంచితే వారికి నడుంనొప్పి వచ్చే ప్రమాదమూ ఉందని హెచ్చరిస్తున్నారు. కాబట్టి రోజుకు కాసేపే వాకర్‌లో వేయడం మంచిదంటున్నారు. అలాగే వాకర్‌లో ఉంచినంతసేపు పక్కన ఎవరో ఒకరు తప్పనిసరిగా ఉండాలని.. లేదంటే మెట్లు, నేలపై నీళ్లు లాంటి ప్రదేశాల్లో పిల్లలు పడిపోయే అవకాశం ఉందంటున్నారు.

చేయాతనివ్వండి: పిల్లలు త్వరగా నడక నేర్చుకోవాలని చెప్పి కొందరు తల్లిదండ్రులు.. పిల్లలకు ఏ విధమైన సపోర్ట్ ఇవ్వకుండా నడిపించడానికి ప్రయత్నిస్తుంటారు. దీంతో పిల్లలు పడిపోవడమే కాకుండా దెబ్బలు తగిలే అవకాశాలు కూడా ఎక్కువే అంటున్నారు. అందుకే నడవడానికి ప్రయత్నించే మొదట్లో కొన్ని రోజుల వరకు పేరెంట్స్? చేతి వేళ్లను వారికి ఆధారంగా అందించమంటున్నారు. దీంతో వారిలో నడవాలనే ఆకాంక్ష బలపడుతుందని.. ముందడుగు వేస్తారంటున్నారు.

సాక్సులు వేయాలి: నడిచేటప్పుడు పిల్లలకు తప్పనిసరిగా సాక్సులు వేయాలని సూచిస్తున్నారు నిపుణులు. ముఖ్యంగా బయటకు వెళ్లినప్పుడు షూస్ వేయడం మర్చిపోవద్దంటున్నారు. ఎందుకంటే నేలమీద నడిస్తే ఏవైనా గుచ్చుకోవడం, లేత పాదాలు కందిపోవడం లాంటివి జరిగే అవకాశం ఎక్కువని.. అలాగే నడిచేటప్పుడు ఒక్కసారి ముందుకు పడితే అరచేతులకు దెబ్బ తగిలే అవకాశం ఉంటుందంటున్నారు. కేవలం కాళ్లకు మాత్రమే కాకుండా వీలైతే చేతులకూ గ్లౌజులు వేయడం మరింత మంచిది అంటున్నారు నిపుణులు.

ఆ సమయంలో కూడా జాగ్రత్త ఉండాలి: ఇవి మాత్రమే కాకుండా పిల్లలు నడక నేర్చుకునే సమయంలో, ముఖ్యంగా రాత్రుళ్లు చాలా జాగ్రత్తగా వారిని కాపాడుకోవాలంటున్నారు నిపుణులు. ఎందుకంటే రాత్రి మెలకువ వచ్చినప్పుడు చిన్నారులు నడవడానికి ప్రయత్నం చేస్తారని, ఈ నేపథ్యంలో అదుపు తప్పి కింద పడే ప్రమాదం ఉందంటున్నారు. కాబట్టి, పిల్లల్ని పక్కనే పడుకోబెట్టి, మధ్యమధ్యలో వారిని ఓ కంట కనిపెడుతూ

ముఖంపై "నల్లటి మచ్చలు" ఉన్నాయా? - ఇంట్లో లభించే పదార్థాలతో పోగొట్టుకోవచ్చట!



మహిళ జీవితంలో అత్యంత మధురమైన సమయం ప్రెగ్నెన్సీ. ఈ క్రమంలోనే పుట్టే బిడ్డ కోసం ఎంతగానో ఎదురుచూస్తుంటారు. ఇక గర్భం ధరించినప్పుడు మహిళ శరీరంలో ఎన్నో మార్పులు చోటుచేసుకుంటాయి. అందులో పిగ్మెంటేషన్ ఒకటి. బుగ్గలు, నుదురు పైన ఏర్పడే నల్లటి మచ్చల కారణంగా ఒక్కోసారి ముఖంలో కళ లోపిస్తుంది. దీంతో చాలా మంది ఆందోళన చెందుతుంటారు. అయితే ఇంట్లోనే సులభంగా లభించే కొన్ని పదార్థాలు ఉపయోగించి ఈ సమస్యను పరిష్కరించవచ్చంటున్నారు నిపుణులు.

పిగ్మెంటేషన్?: గర్భధారణ సమయంలో పిగ్మెంటేషన్? అనేది సహజం అని నిపుణులు చెబుతున్నారు. వైద్య పరిభాషలో దీనిని 'మెలస్మా' లేదా 'ప్రెగ్నెన్సీ మాస్క్' అని పిలుస్తారంటున్నారు. శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్ల స్థాయిలు విపరీతంగా పెరుగుతాయని.. ఈ హార్మోన్ల మార్పుల వల్ల చర్మానికి రంగును ఇచ్చే 'మెలనిన్' ఉత్పత్తి చేసే కణాలు అతిగా ప్రేరేపించబడతాయని.. దీనివల్ల చర్మంపై నల్లటి మచ్చలు ఏర్పడతాయంటున్నారు. ముఖ్యంగా బుగ్గలు, నుదురు, ముక్కు భాగాలపై ఏర్పడే నల్లటి మచ్చల వల్ల ముఖంలో సహజమైన కళ లోపిస్తుందంటున్నారు. ఈ క్రమంలో ఈ పదార్థాలు ఉపయోగపడతాయంటున్నారు.

కలబంద గుజ్జు: ముఖంపై ఉండే మచ్చలను తొలగించడంలో కలబంద ఎఫెక్టివ్?గా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే టేబుల్‌స్పూన్ చొప్పున తేనె, కలబంద గుజ్జు తీసుకొని అందులో రెండు టేబుల్‌స్పూన్ల బొప్పాయి గుజ్జు వేసి ప్యాక్‌లాగా తయారుచేసుకోవాలంటున్నారు. దీన్ని మచ్చలున్న చోట రాసి అరగంట పాటు ఆరనివ్వాలని, ఆపై కడిగేసుకోవాలంటున్నారు. ఇలా తరచూ చేయడం వల్ల సమస్య తగ్గడంతో పాటు అక్కడ చర్మంపై ఏర్పడిన మృతకణాలు సైతం తొలగిపోయి స్కిన్? గ్లో అవుతుందని వివరిస్తున్నారు.ఆరెంజ్? పీల్?: విటమిన్? సి పుష్కలంగా ఉండే కమలా ఆరోగ్యానికి మంచిదన్న సంగతి తెలిసిందే. కేవలం పండు మాత్రమే కాదు దాని తొక్కలు కూడా చర్మానికి మేలు చేస్తాయంటున్నారు. ఈ నేపథ్యంలోనే కొన్ని కమలా తొక్కలను ఎండబెట్టి పొడి చేసుకుని.. ఇందులో పచ్చి పాలను చేర్చి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని మచ్చలు ఉన్న చోట అప్లై చేసి.. ఇరవై నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకుంటే మంచి ఫలితం ఉంటుందంటున్నారు.ఓట్స్?, టమాట, పెరుగు: ఈ మూడింటిని ఉపయోగించి కూడా ముఖంపై మచ్చలు తొలగించుకోవచ్చంటున్నారు. ఈ క్రమంలోనే రెండు టేబుల్‌స్పూన్ల ఓట్‌మీల్, అర టేబుల్‌స్పూన్ టమాట రసం, టేబుల్‌స్పూన్ పెరుగు తీసుకుని మిక్స్? చేసుకుని పేస్ట్‌లా తయారుచేసుకోవాలట. ఆ తర్వాత ఈ పేస్ట్?ను సమస్య ఉన్న చోట రాసుకొని ఇరవై నిమిషాల తర్వాత చల్లటి నీటితో కడిగేసుకుంటే ఫలితం ఉంటుందంటున్నారు. ఎందుకంటే టమాటలోని సహజసిద్ధమైన బ్లీచింగ్ గుణాలు చర్మాన్ని శుభ్రపరుస్తాయని, ఓట్‌మీల్ ఎక్స్‌ఫోలియేటింగ్ ఏజెంట్‌గా పనిచేసి సమస్యను తగ్గిస్తుందంటున్నారు. ఇక పెరుగు ముఖాన్ని స్మూత్?గా మారుస్తుందని చెబుతున్నారు.ఈ లోషన్? కూడా తప్పనిసరి: సన్‌స్క్రీన్ లోషన్లు రాసుకోకపోవడం వల్ల కూడా ఈ సమస్య తలెత్తే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి బయటికి వెళ్లేటప్పుడు ఎస్పీఎఫ్ 30 సన్‌స్క్రీన్ రాసుకోవడం, ముఖాన్ని స్కార్ఫ్‌తో కవర్ చేసుకోవడం మాత్రం మరవకూడదని సూచిస్తున్నారు.డైట్? కూడా ముఖ్యమే: పిగ్మెంటేషన్‌ని తగ్గించుకోవడానికి ఆహారం విషయంలో కూడా శ్రద్ధ వహించడం అవసరం అంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగానే దానిమ్మ, బెర్రీస్, నట్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే పదార్థాలతో పాటు కివీ, నిమ్మ, స్ట్రాబెర్రీ, కమలాఫలం, ద్రాక్ష వంటి విటమిన్-సి అధికంగా లభించే పండ్లను కూడా ఆహారంలో భాగం చేసుకుంటే చక్కటి ఫలితం ఉంటుందని చెబుతున్నారు. ఇవి కడుపులో పెరుగుతున్న బిడ్డ ఆరోగ్యానికీ మేలు చేస్తాయంటున్నారు.చివరగా, పైన చెప్పిన పదార్థాలు చర్మానికి మేలు చేసినా, అన్ని చర్మతత్వాల వారికి సరిపడకపోవచ్చని.. తద్వారా అలర్జీల బారిన పడే అవకాశం

సోదరి చేతి భోజనంతో అపమృత్యు దోషాలు తొలగిస్తుందా? భగినీ హస్త భోజనం వెనక కథ ఇదే!



సోదరీ సోదర ప్రేమకి అద్దం పట్టే పండుగల్లో రక్షాబంధనం పండుగ తర్వాత చెప్పుకోదగినది యమ విదియ లేదా భగినీ హస్తభోజనం! ఈ పండుగ సందర్భంగా అన్నదమ్ములు తమ తమ అక్కాచెల్లెళ్ల ఇంటికి వెళ్లి, వారి చేతి వంట తిని వారిచేత తిలకం దిద్దించుకుంటారు. తమ తోబుట్టువుల క్షేమాన్ని ఆకాంక్షిస్తూ ఒకరికొకరు కానుకలు ఇచ్చి పుచ్చుకుంటారు. అసలు ఈ సంప్రదాయం ప్రారంభం కావడానికి కారణం యమధర్మరాజు, ఆయన చెల్లెలు యమున. పురాణ ఇతిహాస గాథతో ముడిపడి ఉన్న ఈ వృత్తాంతాన్ని గురించి వివరంగా తెలుసుకుందాం.

భగినీ హస్త భోజనం ఎప్పుడు?

కార్తిక శుద్ధ విదియను యమ ద్వితీయ అని, భగినీ హస్త భోజనం అని అంటారు. ఈ ఏడాది నవంబర్ 11, బుధవారం రోజు కార్తిక శుద్ధ విదియ సందర్భంగా ఈ రోజునే యమ ద్వితీయగా జరుపుకోవాలని పండితులు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా భగినీ హస్త భోజనం అంటే ఏమిటి? ఈ సంప్రదాయం ఎలా ప్రారంభమైంది అనే విషయాలు విపులంగా తెలుసుకుందాం.

భగినీ హస్త భోజనం విశిష్టత

భగినీ హస్త భోజనం లేదా యమ ద్వితీయ అనేది దీపావళి పండుగ ముగిసిన రెండో రోజైన కార్తిక శుద్ధ విదియ రోజున జరుపుకుంటాం. ఈ పండుగ అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల అనురాగానికి చిహ్నంగా జరుపుకునే పవిత్రమైన పండుగ. భారతదేశంతో పాటు నేపాల్‌లో కూడా ఘనంగా నిర్వహించే ఈ పండుగయముడు అనుకోకుండా రావడంతో యమున ఆనందంతో తన అన్నకు తన స్వహస్తాలతో భోజనం పెడుతుంది. దీంతో ఆ అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని చూసిన శివుడు భోజనం చేసేవారిని సంహరించ రాదని తిరిగి వెళ్లిపోతాడు. ఆ విధంగా సూర్యుడు తన ను ఉత్తర భారతదేశంలో 'భాయ్ దూజ్' అని, నేపాల్‌లో 'భాయ్ టికా' అని పిలుస్తారు. ఈ పండుగకు సంబంధించిన పౌరాణిక ఇతివృత్తం చూద్దాం.

యమునకు అభయమిచ్చిన సూర్యుడు

సూర్యుని కుమారుడు యమధర్మరాజు, కుమార్తె యమున. యమునకు తన సోదరుడంటే వల్లమాలిన అభిమానం. వివాహం తరువాత పుట్టింటికి దూరంగా ఉన్న యమున, తన సోదరుని తన ఇంటికి రమ్మని ఎన్నిసార్లు పిలిచినా పనుల ఒత్తిడి వలన యముడు వెళ్లలేకపోతాడు. యమున ఎలాగైనా తన అన్న తన ఇంటికి వచ్చేలా చేయమని సూర్యుని ప్రార్థించింది. అప్పుడు సూర్యుడు అలాగే అని వరం ఇచ్చి అందుకు అనువైన అవకాశం కల్పించమని పరమేశ్వరుని ప్రార్థిస్తాడు.

మార్కండేయునిపై యమపాశం

పరమశివునికి పరమ భక్తుడైన మార్కండేయుడు అల్పాయుష్కుడు! కానీ అతను తనకు పూర్ణ ఆయుష్షుని ప్రసాదించమని శివలింగాన్ని ఆలింగనం చేసుకుని ప్రార్థిస్తాడు. మార్కండేయుని ప్రాణాలు తీయడానికి యముడు విసిరిన యమపాశం శివలింగాన్ని తాకుతుంది. దానితో శివుడు ఆగ్రహించి మార్కండేయుని చిరంజీవిగా వర్ధిల్లమని ఆశీర్వదించి, యమునిపైకి తన త్రిశూలాన్ని విసురుతాడు.

యముని తరిమిన త్రిశూలం

శివుడు త్రిశూలంతో యముని ముల్లోకాలు తరుముతాడు. ఆ త్రిశూలం బారి నుంచి రక్షించుకునే ప్రయత్నంలో యముడు ముల్లోకాలు తిరిగి అనుకోకుండా తన సోదరి అయిన యమున ఇంటికి వెళ్తాడు.

ఫలించిన వరం

ఎన్నిసార్లు పిలిచినా రాని తన సోదరుడు యముడు అనుకోకుండా రావడంతో యమున ఆనందంతో తన అన్నకు తన స్వహస్తాలతో భోజనం పెడుతుంది. దీంతో ఆ అన్నా చెల్లెళ్ల అనుబంధాన్ని చూసిన శివుడు భోజనం చేసేవారిని సంహరించ రాదని తిరిగి వెళ్లిపోతాడు. ఆ విధంగా సూర్యుడు తన కుమార్తె యమునకు ఇచ్చిన వరం నిజమైంది.

అప మృత్యు దోషాలు తొలగించే భగినీ హస్త భోజనం

అలా సోదరి చేతి భోజనం తిని యముడు ప్రాణాపాయం నుంచి రక్షింపబడ్డాడు కాబట్టి యమ ద్వితీయ రోజు సోదరి చేతి భోజనం తిన్న వారికి అపమృత్యు దోషాలు తొలగిపోతాయని శివుడు వరమిచ్చాడు. అలాగే సోదరుడు తనకు మరణ భయాన్ని తొలగించిన సోదరికి చీర, సారె కానుకలు ఇవ్వడం కూడా సంప్రదాయంగా మారింది. ఇదే భగినీ హస్త భోజనం వెనుక ఉన్న కథ.

దృఢపడే అన్నాచెల్లెళ్ల అనుబంధం

ఇలాంటి పండుగ వేడుకల వలన ఏడాదికోసారైనా అన్నా చెల్లెళ్లు ఒకరినొకరు కలుసుకోవడం, కానుకలు ఇచ్చి పుచ్చుకోవడం వల్ల కుటుంబ బంధాలు మెరుగవుతాయి. అన్నాచెల్లెళ్ల అనుబంధం దృఢపడుతుంది. ఈ యమ ద్వితీయ పండుగను మనం కూడా మన తోబుట్టువులతో ఆనందంగా జరుపుకుందాం. అపమృత్యు దోషాలు తొలగించుకుందాం.

శుభం భూయాత్!

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

పరీక్ష ముగిసిన 3 వారాల్లోపే ఫైనల్ రిజల్ట్స్ - టీజీపీఎస్సీ నియామకాల్లో కొత్త సంస్కరణలు

హైదరాబాద్ :టీజీపీఎస్సీ నియామక ప్రక్రియలో కొత్త సంస్కరణలను అమలు చేస్తోంది. కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్షలు (సీబీఆర్?టీ) ముగిసిన మూడు వారాల్లోపే తుది ఫలితాలను విడుదల చేస్తోంది. నోటిఫికేషన్ జారీ చేసినప్పటి నుంచి తుది నియామకాలు పూర్తయ్యే వరకు మొత్తం నియామక ప్రక్రియను గరిష్ఠంగా 6 నెలల్లోపు పూర్తి చేసేలా కమిషన్ ప్రణాళికాబద్ధంగా పని చేస్తోంది. నోటిఫికేషన్ వెలువడిన తర్వాత దరఖాస్తులు సమర్పించడానికి అభ్యర్థులకు ఒక నెల సమయం ఇస్తారు. పరీక్ష సన్నద్ధత కోసం రెండు నెలల సమయం కేటాయిస్తారు. పరీక్షా తేదీలను ప్రకటించిన 25 రోజుల్లోపు సీబీఆర్?టీ పరీక్షను నిర్వహిస్తారు.ఇక నుంచి పరీక్షలకు ఇదే పద్ధతిఇప్పటికే తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ), రోడ్లు భవనాల శాఖలో చేపట్టిన నియామకాలకు ఈ విధానాన్ని విజయవంతంగా అమలు చేశారు. పీసీబీలో అసిస్టెంట్ సైంటిస్ట్ (ఎనలిస్ట్ గ్రేడ్-2) పోస్టుల కోసం గత నెల 24న సీబీఆర్?టీ పరీక్ష ముగిసింది. కేవలం మూడు వారాల్లోపే ప్రాథమిక కీ విడుదల చేసి, ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేసి తుది ఎంపిక జాబితాను ప్రకటించారు. భవిష్యత్తులో నిర్వహించే అన్ని పరీక్షలకు ఇదే విధానాన్ని అనుసరిస్తామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు.ఎలాంటి వివాదాలు తలెత్తకుండా తగు జాగ్రత్తలుఒకే దశలో పరీక్షలు ఉండే నియామక ప్రక్రియలను మూడు నెలల్లోపు, రెండు దశల్లో పరీక్షలు ఉండే ప్రక్రియలను ఆరు నెలల్లోపు పూర్తి చేయాలనేది కమిషన్ లక్ష్యం. పరీక్ష ముగిసిన వెంటనే సమగ్రమైన ప్రాథమిక సమాధానాల కీని విడుదల చేస్తారు. ప్రక్రియలో ఎటువంటి వివాదాలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. పరీక్షలు కంప్యూటర్ ఆధారితం (సీబీఆర్?టీ) కావడంతో ఫలితాలను ప్రకటించే ప్రక్రియ మరింత సులభతరం, వేగవంతం అయ్యింది.అంతేకాకుండా అందుబాటులో ఉన్న ఖాళీల సంఖ్యకు అనుగుణంగా నిర్ణీత సంఖ్యలో అభ్యర్థులను ధ్రువీకరణ పత్రాల పరిశీలనకు పిలుస్తారు. పీసీబీ ఎనలిస్టు గ్రేడ్-2 పోస్టులకు ఈ నెల 12, 13 తేదీల్లో ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి కాగా, 14వ తేదీన తుది ఎంపిక జాబితాను విడుదల చేశారు. ఈ జాబితా సంబంధిత శాఖలకు చేరిన తర్వాత నియామక ఉత్తర్వులు జారీ చేశారు.పీసీబీలో అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టులకు సంబంధించి అక్టోబర్ 26న పరీక్ష నిర్వహించారు. ఇందులో ప్రతిభ కనబరిచిన అభ్యర్థులకు ఈ నెల 18, 19 తేదీల్లో ధ్రువీకరణ పత్రాల పరిశీలన జరుగుతుంది. ఆ తర్వాత రెండు మూడు రోజుల్లోనే తుది ఫలితాలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నెల 6, 7 తేదీలలో కంప్యూటర్ ఆధారిత నియామక పరీక్ష (సీబీఆర్?టీ) నిర్వహించిన ఏఈఈ (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్) పోస్టులకు సంబంధించి ప్రాథమిక సమాధానాల కీ విడుదల అయ్యింది. ఈ కీపై అభ్యంతరాలను తెలియజేయడానికి ఈ నెల 17వ తేదీని గడువుగా నిర్ణయించారు. ఆ తర్వాత ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేసి, ఈ నెలాఖరులోగా తుది జాబితాను విడుదల చేసే అవకాశం ఉంది.

మొయినాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారినిపై ఏసీబీ దాడులు.. అక్రమాస్తుల గుర్తింపు



హైదరాబాద్ :ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారనే ఆరోపణలతో మోయినాబాద్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి గుండు వాణిపై ఏసీబీ అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. సోమవారం హైదరాబాద్, మహబూబ్‌నగర్ సహా పలు ప్రాంతాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఆమెకు సంబంధించిన నివాసం, బంధువుల ఇళ్లు, ఇతర ప్రాంతాలు కలిపి మొత్తం 10 చోట్ల సోదాలు నిర్వహిస్తున్నారు.రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. స్థిర, చరాస్తులు, బ్యాంకు ఖాతాలు, ఆర్థిక లావాదేవీలు, ఆదాయ మార్గాలు, ఆస్తుల సమీకరణ వివరాలను అధికారులు పరిశీలిస్తున్నారు. ఆదాయ వనరులకు మించి భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు వాణిపై ఆరోపణలు ఉన్నాయి.సెప్టెంబర్ 30న లంచం కేసులో ఆమె ఏసీబీకి పట్టుబడిన ఘటన ఈ దర్యాప్తునకు కారణమైంది. అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు రూ.75 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆమె తరఫున ఆ మొత్తాన్ని స్వీకరిస్తుండగా మోయినాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యాలమోని సుదర్శన్‌ను ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆయన వద్ద నుంచి రూ.75 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరినీ అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు తర్వాత వాణిపై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి తాజా సోదాలు చేపట్టారు.

హైదరాబాద్‌లో మెడికల్ షాపులోకి దూసుకెళ్లిన కొత్త కారు



హైదరాబాద్:హైదరాబాద్‌లోని రాంనగర్ ప్రాంతంలో సోమవారం ఉదయం ఓ కారు తీవ్ర బీభత్సం సృష్టించింది. కొత్తగా కొనుగోలు చేసిన కారు అదుపుతప్పి రోడ్డుపై ఉన్న వాహనాలను, కూరగాయల బండిని ఢీకొడుతూ సమీపంలోని ఓ మెడికల్ షాపులోకి దూసుకెళ్లింది. ఈ ఊహించని ప్రమాదంలో కూరగాయలు విక్రయించుకునే ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికుల కథనం ప్రకారం.. రాంనగర్ కమాన్ వైపు నుంచి స్థానిక దేవాలయం వైపు వెళుతున్న కొత్త కారు ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయింది. అతివేగంతో ముందుకు దూసుకొచ్చిన ఆ వాహనం, తొలుత రోడ్డు పక్కన నిలిపి ఉంచిన పలు ద్విచక్ర వాహనాలను బలంగా ఢీకొట్టింది. అనంతరం సమీపంలోని కూరగాయల బండిపైకి దూసుకెళ్లి, చివరకు పక్కనే ఉన్న ఓ మెడికల్ షాపులోకి చొచ్చుకెళ్లి ఆగింది.ప్రమాదం జరిగిన సమయంలో మెడికల్ షాపు మూసి ఉండటంతో పెను ప్రమాదం తప్పింది. లోపల ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పినప్పటికీ, కూరగాయల బండి వద్ద వ్యాపారం చేసుకుంటున్న మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు.సమాచారం అందుకున్న వెంటనే ముషీరాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. డ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడానికి గల అసలు కారణాలు ఏమిటనే దానిపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి అతివేగమా, సాంకేతిక లోపమా లేక డ్రైవింగ్ వైఫల్యమా అనే కోణాల్లో విచారణ జరుపుతున్నారు.

'వాయిస్ శాంపిల్ ఇవ్వాల్సిందే' - పాడి కౌశిక్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

హైదరాబాద్ :బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. వాయిస్ శాంపిల్ ఇవ్వాలని సీఐడీ అధికారులు జారీ చేసిన నోటీసును సవాల్ చేస్తూ పాడి కౌశిక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్?ను హైకోర్టు కొట్టివేసింది.హుజూరాబాద్ పీఎస్?లలో కేసులు నమోదుఈ ఏడాది జనవరి నెలలో సమ్మక్క జాతరకు వెళ్తున్న క్రమంలో కరీంనగర్ జిల్లా వీణవంక వద్ద పోలీసులు పాడి కౌశిక్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం హుజూరాబాద్?కు తరలించారు. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుకు నిరసనగా కౌశిక్ రెడ్డి హుజూరాబాద్?లో రోడ్డుపై బైఠాయించారు. ఈ క్రమంలో కరీంనగర్ ఎస్పీని ధూషించడంతో పాటు పోలీసు అధికారుల విధులకు ఆటంకం కలిగించారనే ఫిర్యాదు మేరకు పాడి కౌశిక్ రెడ్డిపై వీణవంకతో పాటు హుజూరాబాద్ పీఎస్?లలో వేర్వేరుగా కేసులు నమోదయ్యాయి. పాడి కౌశిక్ రెడ్డిపై నమోదైన ఈ రెండు కేసులను పోలీసు అధికారులు సీఐడీకి బదిలీ చేశారు.వాయిస్ శాంపిల్స్ ఇవ్వాల్సిందేనని తీర్పుఈ కేసు దర్యాప్తులో భాగంగా సీఐడీ అధికారులు వాయిస్ శాంపిల్స్ ఇవ్వాలని పాడి కౌశిక్ రెడ్డికి నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులను సవాల్ చేస్తూ



కరీంనగర్ కోర్టులో కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణ నిర్వహించిన కరీంనగర్ కోర్టు వాయిస్ శాంపిల్స్ ఇవ్వాల్సిందేనని కౌశిక్ రెడ్డికి తేల్చి చెప్పింది. కింది కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ పాడి కౌశిక్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. రాజకీయ కక్షల కారణంగా నమోదైన కేసులో భాగంగా సీఐడీ అధికారులు వేధిస్తున్నారని కౌశిక్ రెడ్డి తరఫు న్యాయవాది వాదించారు.కరీంనగర్ కోర్టు ఉత్తర్వులను సమర్థించిన హైకోర్టుఎస్పీని ధూషించిన క్రమంలో సీఐడీ అధికారులు దర్యాప్తులో భాగంగా చట్ట ప్రకారం వాయిస్ శాంపిల్స్ సేకరిస్తున్నారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వర్ రావు కోర్టులో వాదించారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో తెలంగాణ హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది. కరీంనగర్ కోర్టు ఉత్తర్వులను సమర్థిస్తూ హైకోర్టు నేడు ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాడి కౌశిక్ రెడ్డి తన వాయిస్ శాంపిల్స్?ను సీఐడీ అధికారులకు ఇవ్వాల్సి ఉంటుంది.

తెలంగాణ పదో తరగతి విద్యార్థులకు ఊరట.. పరీక్ష ఫీజు గడువు పొడిగింపు



హైదరాబాద్ :తెలంగాణలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలు (ఎస్-ఎస్సీ 2027) రాయబోయే విద్యార్థులకు పాఠశాల విద్యాశాఖ కీలక సమాచారం అందించింది. పరీక్ష ఫీజు చెల్లింపు గడువును పొడిగిస్తూ, సవరించిన నూతన షెడ్యూల్‌ను అధికారికంగా విడుదల చేసింది. ఫీజు చెల్లింపు ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం.. ఎలాంటి ఆలస్య రుసుము (లేట్ ఫీజు) లేకుండా నవంబర్ 26 వరకు పరీక్ష ఫీజును చెల్లించవచ్చు. ఆ గడువు ముగిసిన తర్వాత రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబర్ 8 వరకు అవకాశం కల్పించారు. రూ.200 అపరాధ రుసుముతో డిసెంబర్ 10 నుంచి డిసెంబర్ 21 వరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 23 నుంచి జనవరి 4 వరకు ఫీజు చెల్లించేందుకు వెసులుబాటు కల్పించారు.ఫీజుల వివరాలను పరిశీలిస్తే.. రెగ్యులర్ విద్యార్థులు మూడు లేదా అంతకంటే ఎక్కువ సబ్జెక్టులు రాసేందుకు రూ.125 ఫీజుగా నిర్ణయించారు. మూడు సబ్జెక్టుల వరకు మాత్రమే రాసేవారు రూ.110 చెల్లించాల్సి ఉంటుంది. ఒకేషనల్ కోర్సు విద్యార్థులు రెగ్యులర్ ఫీజుకు అదనంగా మరో రూ.60 చెల్లించాలి. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులకు పరీక్ష ఫీజు నుంచి పూర్తి మినహాయింపు ఇచ్చారు.పరీక్ష ఫీజు చెల్లింపు విధానంపై విద్యాశాఖ స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. ఫీజు మొత్తాన్ని అధికారిక వెబ్‌సైట్ ద్వారా కేవలం ఆన్‌లైన్ పద్ధతిలోనే పాఠశాల లాగిన్ ఉపయోగించి చెల్లించాల్సి ఉంటుంది. మాన్యువల్ ఐఎఫ్ఎంఎస్ () చలాన్లు లేదా బ్యాంకుల ద్వారా నేరుగా తీసే ఫిజికల్ చలాన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించబోమని స్పష్టం చేసింది. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల వివరాలను పరిశీలించి, నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులు సూచించారు.

భారీ డిస్కౌంట్లు ఇస్తామంటే నమ్మొద్దు: టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో



హైదరాబాద్, నవంబర్ 11: రోజురోజుకూ సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో హెచ్చరికలు జారీ చేసింది. ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సైబర్ నేరగాళ్లు ముఖ్యంగా నకిలీ ఆన్‌లైన్ ప్రకటనలు, క్రెడిట్, డెబిట్ కార్డుల పేరుతో ఎక్కువగా మోసాలకు పాల్పడుతున్నారని.. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలంటూ సైబర్ సెక్యూరిటీ బ్యూరో.. ప్రజలకు పబ్లిక్ అడ్వైజరీ జారీ చేసింది. సోషల్ మీడియాలో నకిలీ ప్రకటనల పేరుతో.. వల పన్ని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఇందుకు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, వాట్సాప్‌లను వినియోగిస్తున్నట్లు గుర్తించామన్నారు. ముందుగా.. బ్రాండెడ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, దుస్తులపై భారీ డిస్కౌంట్లంటూ ప్రకటనలు ఇచ్చి.. అనంతరం డిజిటల్ వాలెట్లు, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ల ద్వారా డబ్బులు వసూలు చేస్తారని.. ఆ తర్వాత నకిలీ ఆర్డర్ కన్ఫర్మేషన్ పంపి డెలివరీ ఆలస్యమంటూ..డబ్బులు తీసుకున్న తర్వాత బాధితుల ఫోన్ నంబర్లు బ్లాక్ చేయడంతో పాటు.. నకిలీ వెబ్‌సైట్లను కూడా మాయం చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ఈ మేరకు వస్తువులు అందకపోవడంతో బాధితులు లబోదిబోమంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు.

ఓటుకు వెయ్యి, ఉచిత ప్రయాణం!.. హైదరాబాద్ వాసులకు ఏపీ పంచాయతీ నేతల ఆఫర్లు

హైదరాబాద్ :



ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి తారస్థాయికి చేరుకుంది. స్థానిక పోరులో గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు.. ఇప్పుడు హైదరాబాద్‌లో స్థిరపడిన ఆంధ్రా ఓటర్లపై దృష్టి సారించాయి. ఓటు వేసేందుకు వారిని సొంత గ్రామాలకు రప్పించేందుకు నగదు, ఉచిత ప్రయాణం వంటి ప్రలోభాలను ఎరగా వేస్తూ ప్రయత్నాలు ముమ్మరం చేశాయి.రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం, ఏపీలో పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. నవంబర్ 26, 29, డిసెంబర్ 2 తేదీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13,000 సర్పంచ్, 1.32 లక్షల వార్డు సభ్యుల స్థానాలకు ఈ ఎన్నికలు జరుగుతుండగా, మొత్తం 2.61 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తొలి విడత నామినేషన్ల గడువు నవంబర్ 17తో ముగియనుండటంతో ప్రచారం మరింత హోరాహోరీగా మారనుంది.ఈ నేపథ్యంలో, హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, అమీర్‌పేట, మియాపూర్, బేగంపేట వంటి ప్రాంతాల్లో ఆంధ్రా ఓటర్లు అధికంగా నివసించే చోట్ల అభ్యర్థులు, వారి అనుచరులు విస్తృతంగా పర్యటిస్తున్నారు. ఓటర్ల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, పోలింగ్ రోజున తప్పనిసరిగా గ్రామానికి వచ్చి ఓటు వేయాలని కోరుతున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఓ సర్పంచ్ అభ్యర్థి, తన గ్రామానికి చెందిన ఓటర్లకు ఓటుకు రూ.1,000 చొప్పున (ఒక కుటుంబంలో ఐదు ఓట్లు ఉంటే రూ.5,000), ప్రయాణ ఖర్చులు అదనంగా ఇస్తానని ఆఫర్ చేసినట్లు సమాచారం.

హైదరాబాద్‌లో ఆటోల సమ్మె.. నవంబర్ 30న బంద్‌కు పిలుపు

హైదరాబాద్ :కొత్త మీటర్ చార్జీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ గ్రీన్ క్యాబ్‌లు, బైక్ ట్యాక్సీలను నిషేధించాలని ఆటో సంఘాల పట్టు 15 రోజుల్లో డిమాండ్లు నెరవేర్చకపోతే బంద్ ఖాయమని హెచ్చరిక రవాణా శాఖ మంత్రి రాజీనామా చేయాలని జేఏసీ డిమాండ్ హైదరాబాద్ లో నవంబర్ 30న ఆటోల బంద్‌కు మహాత్మా గాంధీ తెలంగాణ ఆటో డ్రైవర్స్ జేఏసీ పిలుపునిచ్చింది. పెంచిన ఆటో మీటర్ చార్జీలను వెంటనే అమలు చేయాలని, గ్రీన్ క్యాబ్‌లను నిషేధించాలని డిమాండ్ చేస్తూ ఈ సమ్మెకు దిగుతున్నట్లు ప్రకటించింది. 15 రోజుల్లో తమ డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకపోతే బంద్ ఖాయమని, అప్పటికీ స్పందించకపోతే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తన పదవికి రాజీనామా చేయాలని హెచ్చరించింది.హైదర్‌గూడలో నేడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ కన్వీనర్ మహమ్మద్ అమానుల్లా ఖాన్ మాట్లాడారు.



ప్రభుత్వం గ్రీన్ క్యాబ్‌లకు అనుమతి ఇవ్వడం వల్ల ఆటో, ట్యాక్సీ డ్రైవర్ల ఉపాధి దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రీన్ క్యాబ్‌లను తక్షణమే నిషేధించడంతో పాటు బెంగళూరులో మాదిరిగా నగరంలో బైక్ ట్యాక్సీలను రద్దు చేయాలని కోరారు.ఆటో డ్రైవర్లకు గతంలో హామీ ఇచ్చిన ప్రకారం, ఏడాదికి రూ. 12,000 చొప్పున మొత్తం రూ. 36,000 బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటీవల దుండగుల దాడిలో మరణించిన ఆటో డ్రైవర్ మహమ్మద్ ముకరం కుటుంబానికి ప్రభుత్వం రూ. 10 లక్షల పరిహారం అందించాలని కోరారు.ఇటీవల ప్రభుత్వం ఆటో కనీస చార్జీని 1.6 కిలోమీటర్లకు రూ. 30గా, ఆ తర్వాత ప్రతి కిలోమీటర్‌కు రూ. 14గా నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే, ఈ చార్జీలు ఇంకా అమలులోకి రాకపోవడంతో డ్రైవర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నందికొట్కూరులో మరో 30-40 ఏళ్లు టీడీపీదే అధికారం:



నంద్యాల, నవంబర్ 16: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతోందని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. (సోమవారం) నందికొట్కూరు మున్సిపాలిటీ 29, 30వ వార్డు కౌన్సిలర్లు, కార్యకర్తలతో ఎంపీ సమావేశమయ్యారు. నందికొట్కూరులో గత ఎన్నికల్లో టీడీపీ ఓటమికి గల కారణాలపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. రాయలసీమను రత్నాల సీమగా మారుస్తున్నామని తెలిపారు. రాబోయే 30-40 ఏళ్ల పాటు నందికొట్కూరులో టీడీపీ జెండానే ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. బయటి నుంచి వచ్చి పెత్తనం చేస్తే కార్యకర్తలు చూస్తూ ఊరుకోరంటూ ఎంపీ వ్యాఖ్యానించారు. ?పార్టీ కోసం కష్టపడతామని.. ఎవరికీ తలవంచే ప్రసక్తే లేదని ఎంపీ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. ఈరోజు నందికొట్కూరులో ఎంపీ పర్యటించారు. ఈ సందర్భంగా ?హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జమ్మి చెట్టు వద్ద నూతన శివాలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి, అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని ఎంపీ శబరి హామీ ఇచ్చారు.

రాష్ట్రానికి 'అక్వాన్' ముప్పు - విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి ఆదేశం

అమరావతి: అర్నబ్, మురసు తుపానుల నుంచి ఇంకా కోలు కోకముందే తాజాగా మరో తుపాను రాష్ట్ర ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోం ది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం, తీవ్ర వాయుగుండంగా బలపడింది. ఇది రాష్ట్రంపై భారీగా ప్రభావం చూపనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ తుపాను తీవ్రత వల్ల విద్యుత్ శాఖకు ఎక్కువ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. దీంతో విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష నిర్వహించారు. అక్వాన్ తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు విద్యుత్ శాఖ యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. తుపాను తీవ్రతతో విద్యుత్ శాఖకు భారీ నష్టం వాటిల్లే అవకాశం ఉందని హెచ్చరించారు. అర్నాబ్, మురసు తుపానుల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ స్తంభాలు కూలినా, సరఫరాకు అంతరాయం కలిగినా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని స్పష్టం చేశారు.తగినంత సిబ్బందిని అందుబాటులో ఉంచి నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని ఆదేశించారు. శాఖాపరమైన నిర్లక్ష్యంతో ఎలాంటి నష్టం జరగడానికి వీల్లేదని



తేల్చిచెప్పారు. ఎక్కడా ప్రాణనష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేసినా, అంతరాయం ఏర్పడినా ప్రజలకు ముందుగానే సమాచారం ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు.తీవ్ర వాయుగుండంగా 'అక్వాన్' : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం, తీవ్ర వాయుగుండంగా బలపడింది. ఆగ్నేయ, ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఇది కేంద్రీకృతమై ఉంది. గడిచిన 6 గంటల్లో గంటకు 8 కి.మీ వేగంతో కదిలినట్లు వాతావరణశాఖ తెలిపింది. ప్రస్తుతం ఇది అండమాన్‌కు 640 కి.మీ. చెన్నైకు 760 కి.మీ, విశాఖకు 870 కి.మీ, గోపాల్‌పూర్‌కు 980 కి.మీ దూరంలో కేంద్రీకృతమైనట్లు వెల్లడించింది.ప్రజలు, రైతులకు ముందస్తు జాగ్రత్తలు : దక్షిణ మధ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో నేడు (సోమవారం) సాయంత్రానికి తుపానుగా బలపడే అవకాశముందని తెలిపింది. మంగళవారం నాటికి పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్రతుపానుగా మారే వీలుందని పేర్కొంది. ఆ తదుపరి 48 గంటల్లో కోస్తాంధ్ర తీర ప్రాంతానికి చేరుకునే అవకాశముందని వెల్లడించింది. ఆగ్నేయ, ఆనుకొని ఉన్న నైరుతి బంగాళాఖాతంలో ఇది కేంద్రీకృతమై ఉంది. గడిచిన 6 గంటల్లో గంటకు 8 కి.మీ వేగంతో కదిలినట్లు వాతావరణశాఖ తెలిపింది. ప్రస్తుతం ఇది అండమాన్‌కు 640 కి.మీ. చెన్నైకు 760 కి.మీ, దీని ప్రభావంతో ఉత్తరాంధ్రలో గురు, శుక్రవారాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ తుపానుకు ఇరాన్ 'అక్వాన్'గా నామకరణం చేసింది. ప్రజలు, రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ సూచించారు.

ఏపీలో రెండో విడత పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల - 29న పోలింగ్

అమరావతి: ఏపీలో రెండో విడత పంచాయతీ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం తాజాగా విడుదల చేసింది. నవంబర్ 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ, నవంబర్ 21న నామినేషన్ల పరిశీలన ఉంటుంది. నవంబర్ 22న తిరస్కరించిన నామినేషన్లపై అప్పీళ్లకు అవకాశం కల్పించిన ఎస్?ఈసీ నవంబర్ 23న ఆ అప్పీళ్లను పరిష్కరిస్తుంది. నవంబర్ 24 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పించింది.నవంబర్ 24 మధ్యాహ్నం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నారు. నవంబర్ 29 ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ ఉంటుంది. అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఉంటుంది. నవంబర్ 30న అవసరమైన ప్రాంతాల్లో రీపోలింగ్ నిర్వహిస్తారు. అనంతరం ఫలితాలను ప్రకటిస్తారు.

రెండో విడత ఎన్నికల షెడ్యూల్ ఇలా..

నవంబర్ 18 నుంచి 20 వరకు నామినేషన్ల స్వీకరణ
నవంబర్ 21 ఉదయం 8 నుంచి నామినేషన్ల పరిశీలన
నవంబర్ 22 సా.5 వరకు తిరస్కరించిన నామినేషన్లపై అప్పీళ్లకు అవకాశం నవంబర్ 23న నామినేషన్ల అప్పీళ్ల పరిష్కారం
నవంబర్ 24 మ.3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం నవంబర్ 24 మ.3 తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితా ప్రకటన నవంబర్ 29 ఉ.7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ నవంబర్ 29 మధ్యాహ్నం 2 గంటల



నుంచి ఓట్ల లెక్కింపు నవంబర్ 30న అవసరమైన ప్రాంతాల్లో రీపోలింగ్, అనంతరం ఫలితాల ప్రకటనటమూడు దశల్లో పోలింగ్ : రాష్ట్రంలో 13,171 పంచాయతీలకు మూడు దశల్లో పోలింగ్ నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 26, 29, డిసెంబరు 2న మూడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. ఇప్పటికే తొలి విడత పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయింది. ఈనెల 17న సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 21 తుదిగడువు. ఈనెల 26న పంచాయతీ ఎన్నికలకు పోలింగ్ జరగనుంది. అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. రీపోలింగ్ అవసరమైతే ఈనెల 27న నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది.చిటికెలో పంచాయతీ ఎన్నికల సమాచారం : రాష్ట్రంలో మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏ ఊరిలో ఎప్పుడు పోలింగ్ జరుగుతుందో తెలుసుకునేందుకు ప్రభుత్వం స్వర్ణ పంనుంచి ఓట్ల లెక్కింపు నవంబర్ 30న అవసరమైన ప్రాంతాల్లో చాయతీ పోర్టల్ వివరాలు పొందుపరిచింది. మొబైల్ ఫోన్‌లో ఈ సైట్ ద్వారా వివరాలు తెలుసుకోవచ్చు. జిల్లా, మండలం, పంచాయతీని ఎంపిక చేసి సెర్చ్ చేయగానే గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూలు వివరాలు వస్తాయి. ఆస్తి పన్నుతో పాటు వివిధ రుసుముల వసూళ్ల కోసం ప్రారంభించిన స్వర్ణ పంచాయతీ పోర్టల్ ఇప్పటికే బాగా ప్రాచుర్యం పొందింది.

శ్రీకాళహస్తిలో గంజాయి స్వాధీనం.. ఒకరి అరెస్ట్



తిరుపతి, నవంబర్ 11: జిల్లాలోని శ్రీకాళహస్తి ప్రాంతంలో గంజాయి అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తిని రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు అక్కుర్తి రైల్వే గేటు సమీపంలో తనిఖీలు నిర్వహించి.. అనుమానాస్పదంగా ఉన్న బర్రి మోహన్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి అక్రమంగా విక్రయించేందుకు తీసుకొచ్చిన 1,100 గ్రాముల గంజాయితో పాటు ఒక బైక్, సెల్‌ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడిని విచారించగా, ఒడిశా రాష్ట్రం నుంచి గంజాయిని తీసుకొచ్చి స్థానికంగా విక్రయిస్తున్నట్లు వెల్లడించినట్లు సమాచారం. గంజాయి అక్రమ రవాణా, విక్రయాల వెనుక మరెవరైనా ఉన్నారా? ఈ వ్యవహారంలో ఇతర వ్యక్తుల ప్రమేయం ఉందా? అనే కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న గంజాయి వంటి మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పోలీసులు స్పష్టం చేశారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి నిల్వలు.. అక్రమ విక్రయాలు లేదా రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే ప్రజలు నిర్భయంగా పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల గురించి సమాచారం ఉంటే వెంటనే డయల్ 112కు ఫోన్ చేసి పోలీసులకు సహకరించాలని కోరారు.

విదేశీ ఉద్యోగాల పేరుతో మోసం.. ఏజెంట్‌పై పీడీ యాక్ట్ నమోదు

విశాఖపట్నం, కంబోడియా, మయన్మార్ దేశాలకు నిరుద్యోగ యువతను తరలించి సైబర్ నేరాలకు పాల్పడుతున్న ప్రధాన ఏజెంట్ చుక్క రాజేశ్ వినయ్ కుమార్‌పై విశాఖపట్నం పోలీసులు పీడీ (గ్రాణ) యాక్ట్ నమోదు చేశారు. తక్కువ చదువుకున్నా పర్లేదంటూ, ఏసీ రూముల్లో లక్షల్లో జీతమంటూ ఆశచూపించి అమాయకులను ఏజెంట్ మోసం చేసినట్లుగా పోలీసులు గుర్తించారు. గాజువాక కేంద్రంగా ఇన్‌స్టిట్యూట్ నడుపుతున్న రాజేశ్ పలువురు



నిరుద్యోగులను విదేశాలకు పంపి మోసం చేసినట్లుగా పోలీసులు నిర్ధారించారు.కంబోడియా, బ్యాంకాక్ వెళ్లిన యువకులతో ఇండియాకు వ్యతిరేకంగా సైబర్ స్కామ్స్ చేయిస్తూ అక్కడ తీవ్ర వేధింపులకు గురిచేశారని బాధితులు పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు. నిరుద్యోగుల నుంచి నగదు, ఫోన్‌పే ద్వారా డబ్బులు వసూలు చేసి ఫ్లైట్ టికెట్లు, ఈ-వీసాలను ఏజెంట్ రాజేశ్ ఏర్పాటు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడ ఉండే విదేశీ ఏజెంట్లకు ఇక్కడి నిరుద్యోగులను అమ్ముకుంటున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు.చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై తమకు ఫిర్యాదు చేయాలని విశాఖపట్నం పోలీసులు పేర్కొన్నారు.

16 రకాలు, 9 టన్నులు - తిరుమలలో వైభవంగా పుష్పాల ఊరేగింపు

తిరుపతి: కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారి ఆలయంలో కార్తిక మాసం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని నిర్వహించే పుష్పయాగానికి అవసరమైన పుష్పాల ఊరేగింపు (సోమవారం) ఘనంగా జరిగింది. తిరుమలలోని కల్యాణవేదిక వద్ద గల ఉద్యాన విభాగంలో పుష్పాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్.వెంకయ్య చౌదరి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్, ఉద్యాన విభాగం డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, సిబ్బంది, శ్రీవారి సేవకులతో కలిసి పుష్పాలను ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వరకు తీసుకెళ్లారు.దోష నివారణకు పుష్పయాగం : అనంతరం టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ, శ్రీవారి బ్రహ్మో త్సవాల్లో తెలియక ఏమైనా దోషాలు జరిగి ఉంటే ఆ దోష



నివారణకు బ్రహ్మోత్సవాల తర్వాత వచ్చే కార్తిక మాసంలో శ్రీవారి జన్మనక్షత్రమైన శ్రవణా నక్షత్రం రోజున పుష్పయాగం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. లోక కల్యాణార్థం 15వ శతాబ్దం నుంచి పుష్పయాగం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ తరువాత నిలిచిపోయిన ఈ మహోత్సవాన్ని 1980 నుంచి టీటీడీ పునరుద్ధరించి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పుష్పయాగం కోసం 16 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలను వినియోగిస్తామన్నారు. తమిళనాడు నుంచి ఐదు టన్నులు, కర్ణాటక నుంచి రెండు టన్నులు, ఆంధ్రప్రదేశ్ నుంచి రెండు టన్నులు కలిపి మొత్తం 9 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారని ఈవో తెలిపారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ : శ్రీవారి ఆలయంలో పుష్పయాగం సందర్భంగా ఉదయం 9 నుంచి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేసి స్నపనతిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామి వారు భక్తులకు దర్శనమిస్తారు. ఈ కారణంగా ఆర్జితసేవలైన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవాన్ని టీటీడీ రద్దు చేసింది.పుష్పయాగానికి అంకురార్పణ : నేడు జరుగుతున్న పుష్పయాగానికి రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం శ్రీవారి ఆలయంలో మూలవిరాట్ ఎదురుగా ఆచార్య రుత్విక్‌వరణం నిర్వహించారు. అర్చకులకు విధుల కేటాయింపునే రుత్విక్‌వరణం అంటారు. ఇందులో వైదిక కార్యక్రమాల నిర్వహణ కోసం ఒక్కొక్కరికి ఒక్కో బాధ్యతను అప్పగిస్తారు. సాక్షాత్తు శ్రీవారి ఆజ్ఞ మేరకు విధులు పొందినట్టు అర్చకులు భావిస్తారు.

జగన్ అండ్ కో అవినీతి, అక్రమాలపై వెబ్‌సిరీస్ తీస్తే అంతం ఉండదు

అమరావతి, నవంబరు 16 ::

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ అండ్ కో అవినీతి, అక్రమాలపై వెబ్‌సిరీస్ తీస్తే దానికి అంతం ఉండదని ఎద్దేవా చేశారు. జగన్ రెడ్డితో పాటు ఆయన చుట్టూ ఉన్న వారి అవినీతి ఒక్కొక్కటిగా బయటపడుతోందని పేర్కొన్నారు. గతంలో తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని సూట్‌కేస్ కంపెనీలను ఆయన సృష్టించారని ధ్వజమెత్తారు. (సోమవారం) అమరావతి వేదికగా మీడియాతో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడారు. గతంలో సీఎంవోలో కీలకంగా పనిచేసిన వ్యక్తుల వద్ద రూ.వందల కోట్ల ఆస్తులు ఎలా



వచ్చాయి..? అని ప్రశ్నించారు.వందల కోట్ల ఆస్తులు ఎక్కడివి..?..కేవలం రూ.2 లక్షల జీతం తీసుకునే వారికి భార్యలు, బంధువుల పేరున వందల కోట్ల ఆస్తులు ఎక్కడివి..? అని మంత్రి కొల్లు రవీంద్ర నిలదీశారు. టిఫిన్ బండి నడిపిన వ్యక్తికి రూ.వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయో ప్రజలు గమనించాలని అన్నారు. మద్యం, మైనింగ్, భూముల దోపిడీ ద్వారా ప్రజాధనాన్ని విదేశాలకు జగన్ అండ్ కో తరలించారని ఆరోపించారు. దోచుకున్న సొమ్మును సౌతాఫ్రికా, ఫిలిప్పీన్స్, థాయి లాండ్, మలేషియా దేశాల్లో పెట్టుబడులుగా పెట్టారని మండిపడ్డారు. విదేశాలకు తరలించిన డబ్బును సాఫ్ట్‌వేర్ కంపెనీల పేరుతో మళ్లీ వెనక్కు తెచ్చుకుంటున్నారని ఆరోపించారు.ఎన్నికల్లో వైసీపీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదు..'జే బ్రాండ్స్' మద్యంతో 30 వేల మంది ఆడబిడ్డల తాళిబొట్లును తెంపారని మంత్రి దుయ్యబట్టారు. నాసిరకం మద్యం వల్ల కిడ్నీ, లివర్ వ్యాధులతో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని చెప్పుకొచ్చారు. సొంత తల్లిని, చెల్లిని జగన్ ఇంట్లోంచి పంపేశారని ఆగ్రహించారు. గతంలో ఓబులాపురం గనుల విషయంలో తాము చెప్పినట్లుగానే నేడు జడ్జిమెంట్ వచ్చిందని ప్రస్తావించారు. ప్రజల ఆగ్రహం వల్లే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు.

"మందుల ధరలు తగ్గించాలి" - పీఎం మోదీకి లింగంనేని రమేశ్ లేఖ

అమరావతి, నవంబరు 16 ::



మందుల ధరలను నియంత్రించేందుకు ఒక జాతీయ విధానాన్ని రూపొందించాలని కోరుతూ జనసేన రాజ్యసభ సభ్యుడు లింగంనేని రమేశ్? ప్రధానమంత్రి మోదీకి లేఖ రాశారు. క్యాన్సర్ మందులపై వ్యాపార మార్జిన్‌లను తగ్గించినందుకు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, మధుమేహం, గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధుల మందుల ధరలను కూడా సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అభ్యర్థించారు.అత్యవసర, ప్రాణరక్షక మందుల వ్యాపార మార్జిన్‌లపై శాస్త్రీయ, పారదర్శకమైన పరిమితులను విధించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాలు, ప్రభుత్వ ఆసుపత్రులలో మరిన్ని 'జన్ ఔషధి' (సరసమైన మందుల) కేంద్రాలను ఏర్పాటు చేయాలని కూడా ఎంపీ రమేశ్? పిలుపునిచ్చారు. తన లేఖలో, 'ఆయుష్మాన్ భారత్' పథకాన్ని వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు నడుపుతున్న ఆరోగ్య బీమా కార్యక్రమాలతో అనుసంధానించాలని ఆయన అభ్యర్థించారు. మలేరియా, ఇతర అంటువ్యాధుల బారిన తరచుగా పడే గిరిజన ప్రాంతాలలో వైద్య మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలని ఆయన కోరారు.

ముంబై వీధుల్లో యువరాజు దంపతుల గల్లీ క్రికెట్ సందడి!

సచిన్ టెండూల్కర్‌తో కలిసి బ్యాటింగ్, బౌలింగ్.. స్థానిక విద్యార్థులతో సరదాగా ఆట.. మట్టి కప్పుల్లో చాయ్ ఆస్వాదించిన ప్రిన్స్ విలియం, కేట్



హైదరాబాద్: బ్రిటన్ యువరాజు ప్రిన్స్ విలియం, ఆయన భార్య ప్రిన్సెస్ కేట్ మిడిల్టన్ ముంబై వీధుల్లో సందడి చేశారు. తమ అధికారిక పర్యటనలో భాగంగా సంప్రదాయ కార్యక్రమాలకు భిన్నంగా స్థానిక చిన్నారులతో కలిసి గల్లీ క్రికెట్ ఆడుతూ అందరినీ ఆకట్టుకున్నారు. భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కూడా ఈ ఆటలో పాల్గొనడంతో కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. యువరాజు దంపతులు చిన్నారులతో కలిసిపోయి సరదాగా క్రికెట్ ఆడిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.బ్రిటన్ యువరాజు విలియం, ఆయన భార్య కేట్ మూడు రోజుల భారత పర్యటనలో భాగంగా సోమవారం ముంబైకి చేరుకున్నారు. నగరంలోని బల్లార్డ్ ఎస్టేట్‌లో ఎన్. మొరార్జీ రోడ్డుపై ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అక్కడికి చేరుకున్న రాజదంపతులకు స్థానికులు సంప్రదాయ ఢోల్ తాషా వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక పాఠశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి గల్లీ క్రికెట్ ఆడారు.**సచిన్‌తో కలిసి క్రికెట్ ఆడిన యువరాజు**ఈ కార్యక్రమంలో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పాల్గొని రాజదంపతులకు ఆటలో సూచనలు చేశారు. ప్రిన్స్ విలియం బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ తన నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఆయన ఐదు బంతులు ఆడిన అనంతరం ఐదో బంతికి బౌల్డ్ అయ్యారు. అనంతరం బౌలింగ్‌కు దిగిన విలియం బంతులను ఎదుర్కొన్న కేట్ మిడిల్టన్ కూడా బ్యాటింగ్‌లో ఆసక్తి చూపించారు. ఆమె దాదాపు రెండు ఓవర్ల పాటు బ్యాటింగ్ చేయగా, ఎనిమిదో బంతికి విలియం ఆమెను అవుట్ చేశారు.ఈ సందర్భంగా స్థానిక పాఠశాలలకు చెందిన వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. కొందరు రాజదంపతులతో కలిసి క్రికెట్ ఆడగా, మరికొందరు ఆటను వీక్షిస్తూ ఉత్సాహంగా గడిపారు. సచిన్ టెండూల్కర్‌ను దగ్గరగా చూసి, ఆయనతో కలిసి క్రికెట్ ఆడే అవకాశం రావడం విద్యార్థులకు మధురానుభూతిగా మారింది.**మట్టి కప్పుల్లో చాయ్.. భారతీయ సంప్రదాయానికి ముగ్ధులు**క్రికెట్ ఆట ముగిసిన అనంతరం ప్రిన్స్ విలియం, కేట్ మిడిల్టన్ సచిన్ టెండూల్కర్‌తో కలిసి స్థానిక టీ దుకాణాన్ని సందర్శించారు. అక్కడ మట్టి కప్పుల్లో అందించిన సంప్రదాయ కుల్హడ్ చాయ్‌ను ఆస్వాదించారు. సాధారణ ప్రజల మధ్యకు వెళ్లి స్థానిక వాతావరణాన్ని అనుభవించడం ఈ పర్యటనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టీ దుకాణం నిర్వాహకులు కూడా రాజదంపతులకు చాయ్ అందించడం తమకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు.**పదేళ్ల తర్వాత మళ్లీ అదే సందడి**ప్రిన్స్ విలియం, కేట్ దంపతులు 2016లో కూడా భారతదేశంలో పర్యటించిన సందర్భంగా ముంబైలోని ఓవల్ మైదానంలో స్థానిక చిన్నారులతో కలిసి క్రికెట్ ఆడారు. అప్పట్లోనూ సచిన్ టెండూల్కర్ వారితో పాల్గొన్నారు. ఇప్పుడు పదేళ్ల తర్వాత మరోసారి ముంబైలో సచిన్‌తో కలిసి గల్లీ క్రికెట్ ఆడటంతో ఈ కార్యక్రమానికి మరింత ప్రత్యేకత ఏర్పడింది.**ఎర్త్‌షాట్ పురస్కారాల కోసం భారత్‌కు రాక**ప్రిన్స్ విలియం 2020లో ప్రారంభించిన 'ఎర్త్‌షాట్ ప్రైజ్' వార్షిక పురస్కారాల కార్యక్రమంలో పాల్గొనేందుకు ఈ రాజదంపతులు భారత్‌కు వచ్చారు. పర్యావరణ పరిరక్షణ, వాతావరణ మార్పుల నియంత్రణ, ప్రకృతి వనరుల సంరక్షణకు వినూత్న పరిష్కారాలు చూపుతున్న ప్రాజెక్టులను ఈ పురస్కారాల ద్వారా ప్రోత్సహిస్తున్నారు. నవంబర్ 17న జరిగే కార్యక్రమంలో ఐదు విభాగాల్లో ఎంపికైన విజేతలకు ఒక్కొక్కరికి మిలియన్ పౌండ్ల చొప్పున బహుమతి అందించనున్నారు.ఈ వేడుకకు బాలీవుడ్ దర్శకుడు కరణ్ జోహార్ వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు. బాలీవుడ్ నటీనటులు అలియా భట్, సోనమ్ కపూర్, రామీ మాలెక్ తదితర ప్రముఖులు హాజరుకానున్నారు. గాయని శ్రేయా ఘోషల్‌తో పాటు బ్రిటిష్ పాప్ సంగీత బృందం టేక్ దట్ ప్రత్యేక సంగీత ప్రదర్శనలు ఇవ్వనుంది.

ముంబై మెట్రో ప్రయాణం.. మోదీతో భేటీమూడు రోజుల పర్యటనలో భాగంగా రాజదంపతులు ముంబైలో మెట్రో రైలులో ప్రయాణించడంతో పాటు భారతీయ సినిమా, ఫ్యాషన్, పర్యావరణ ఆవిష్కరణలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అనంతరం నవంబర్ 18న న్యూఢిల్లీకి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశం కానున్నారు. మొత్తంగా ప్రిన్స్ విలియం, కేట్ మిడిల్టన్ పర్యటనలో గల్లీ క్రికెట్ కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రాజభవనాలకే పరిమితమయ్యే రాజదంపతులు సాధారణ ప్రజల మధ్యకు వచ్చి చిన్నారులతో కలిసి ఆటలాడటం, స్థానిక సంప్రదాయాలను ఆస్వాదించడం అందరినీ ఆకట్టుకుంది. ముఖ్యంగా సచిన్ టెండూల్కర్‌తో కలిసి క్రికెట్ ఆడటం భారత అభిమానులకు మరపురాని దృశ్యంగా నిలిచింది.

48 బంతుల్లో 135 పరుగులు.. పాటిదార్ ప్రపంచ రికార్డు!

- 13 సిక్సర్లు, 8 ఫోర్లతో విధ్వంసం.. అస్సాంపై మధ్యప్రదేశ్ ఘన విజయం



హైదరాబాద్: భారత క్రికెటర్, ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్ సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీలో సంచలన ఇన్నింగ్స్‌తో ప్రపంచ రికార్డు సృష్టించాడు. అస్సాంతో జరిగిన మ్యాచ్‌లో మధ్యప్రదేశ్ తరపున బరిలోకి దిగిన పాటిదార్ కేవలం 48 బంతుల్లోనే అజేయంగా 135 పరుగులు సాధించాడు. ఇందులో 13 సిక్సర్లు, 8 ఫోర్లు ఉన్నాయి. 281.25 స్ట్రైక్‌రేట్‌తో బ్యాటింగ్ చేస్తూ ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడ్డాడు.మధ్యప్రదేశ్ 57 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న సమయంలో క్రీజులోకి వచ్చిన పాటిదార్ జట్టును ఆదుకున్నాడు. శివాంగ్ కుమార్‌తో కలిసి నాలుగో వికెట్‌కు 62 బంతుల్లో 153 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. కేవలం 41 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించాడు. దీంతో మధ్యప్రదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 250 పరుగులు సాధించింది.251 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన అస్సాం 17.4 ఓవర్లలో 119 పరుగులకే ఆలౌటైంది. దీంతో మధ్యప్రదేశ్ 131 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది.

సిరీస్ గెలిచినా.. బ్యాటింగ్‌పై ఆందోళన!

● కోహ్లీ మినహా ఎవరూ అర్ధశతకం చేయలేదు.. బౌలర్లే భారత్‌కు విజయాన్ని అందించారు



హైదరాబాద్: న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు వన్డేల సిరీస్‌ను భారత్ 3-1తో కైవసం చేసుకున్నప్పటికీ బ్యాటర్ల ప్రదర్శన అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది. 2027 వన్డే ప్రపంచకప్‌కు సన్నాహకంగా భావిస్తున్న ఈ సిరీస్‌లో భారత బ్యాటర్లు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు.విరాట్ కోహ్లీ మినహా మరే భారత బ్యాటర్ కూడా అర్ధశతకం సాధించలేదు. తొలి వన్డేలో కోహ్లీ 51 బంతుల్లో 74 పరుగులు చేయగా, ఆ తర్వాత వరుసగా 7, 0, 5 పరుగులకే పరిమితమయ్యాడు. ఇషాన్ కిషన్, అక్షర్ పటేల్ చివరి వన్డేలో చెరో 46 పరుగులు చేసి జట్టుకు అండగా నిలిచారు.రోహిత్ శర్మ సిరీస్ మొత్తంలో కేవలం 30 పరుగులే చేశాడు. శుభ్‌మన్ గిల్ అత్యధిక స్కోరు 37 పరుగులు కాగా, శ్రేయస్ అయ్యర్ 30 పరుగులకే పరిమితమయ్యాడు. కీలక ఆటగాళ్లు విఫలమవడం జట్టు యాజమాన్యానికి ఆందోళన కలిగిస్తోంది.మరోవైపు భారత బౌలర్లు అద్భుత ప్రదర్శనతో జట్టుకు విజయాన్ని అందించారు. అన్షుల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్, అర్ష్‌దీప్ సింగ్ మ్యాచ్‌లలో కీలకంగా నిలిచారు. నాలుగు మ్యాచ్‌ల్లో తొమ్మిది వికెట్లు తీసిన గుర్నూర్ బ్రార్‌కు సిరీస్ ఉత్తమ ఆటగాడి అవార్డు లభించింది. సిరీస్ గెలిచినా, ప్రపంచకప్‌కు ముందు బ్యాటింగ్ లోపాలను సరిదిద్దుకోవాల్సిన అవసరం భారత్‌పై ఉంది

ఐసీసీ ఛైర్మన్‌గా జై షా మరోసారి ఏకగ్రీవ ఎన్నిక



● రెండోసారి బాధ్యతలు..

ప్రపంచ క్రికెట్ అభివృద్ధిపై దృష్టి

హైదరాబాద్: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఛైర్మన్‌గా జై షా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండోసారి ఈ పదవికి ఎంపిక కావడంతో ప్రపంచ క్రికెట్ పాలనా వ్యవహారాల్లో ఆయన నాయకత్వం కొనసాగనుంది. ఇండోనేషియాలోని బాలిలో జరిగిన ఐసీసీ బోర్డు సమావేశాల్లో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఐసీసీ డైరెక్టర్లు ఆయన పేరును మరోసారి ప్రతిపాదించగా, సభ్యుల నుంచి ఏకగ్రీవ మద్దతు లభించింది. ప్రపంచ క్రికెట్ కీలక మార్పుల దశలో ఉన్న సమయంలో జై షా నాయకత్వాన్ని కొనసాగించాలని ఐసీసీ నిర్ణయించింది.2024 ఆగస్టులో తొలిసారిగా ఐసీసీ ఛైర్మన్‌గా ఎన్నికైన జై షా అదే ఏడాది డిసెంబర్ 1న బాధ్యతలు స్వీకరించారు. అప్పటికి 35 ఏళ్ల వయసులోనే ఈ పదవిని చేపట్టి ఐసీసీ చరిత్రలో అత్యంత పిన్న వయస్కుడైన ఛైర్మన్‌గా గుర్తింపు పొందారు. అంతకుముందు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) కార్యదర్శిగా పనిచేశారు. భారత క్రికెట్ పరిపాలనలో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన, అనంతరం అంతర్జాతీయ క్రికెట్ వ్యవహారాల్లోనూ తనదైన పాత్ర పోషిస్తున్నారు.**ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు ప్రాధాన్యం** జై షా రెండోసారి బాధ్యతలు చేపట్టనున్న సమయంలో క్రికెట్‌కు అంతర్జాతీయంగా మరింత ఆదరణ పెరుగుతోంది. ముఖ్యంగా 2028లో అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో జరిగే ఒలింపిక్ క్రీడల్లో క్రికెట్ తిరిగి ప్రవేశించనుండటం ఐసీసీకి కీలక పరిణామం. వందేళ్లకు పైగా విరామం తర్వాత ఒలింపిక్స్‌లో క్రికెట్‌కు అవకాశం లభించడం ఈ క్రీడకు ప్రపంచవ్యాప్తంగా కొత్త అభిమానులను సంపాదించిపెట్టే అవకాశంగా భావిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఒలింపిక్స్‌లో క్రికెట్ పోటీలను విజయవంతంగా నిర్వహించడం, కొత్త దేశాలకు ఈ ఆటను విస్తరించడం, యువతను క్రికెట్ వైపు ఆకర్షించడం జై షా ముందున్న ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. అంతర్జాతీయ క్రికెట్ పోటీలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు సభ్య దేశాల మధ్య సమన్వయాన్ని పెంపొందించాల్సిన బాధ్యత కూడా ఆయనపై ఉంది.**మహిళా క్రికెట్‌కు ప్రోత్సాహం**ప్రపంచవ్యాప్తంగా మహిళా క్రికెట్‌కు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో ఈ విభాగానికి మరింత ప్రోత్సాహం అందించాలని ఐసీసీ నిర్ణయించింది. మహిళా క్రీడాకారిణులకు మెరుగైన అవకాశాలు కల్పించడం, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనే దేశాల సంఖ్యను పెంచడం, అభివృద్ధి చెందుతున్న క్రికెట్ దేశాలకు అవసరమైన సహకారం అందించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు.అసోసియేట్ సభ్య దేశాలకు అంతర్జాతీయ స్థాయి పోటీల్లో మరిన్ని అవకాశాలు కల్పించడం కూడా ఐసీసీ దీర్ఘకాలిక ప్రణాళికలో భాగంగా ఉంది. క్రికెట్‌ను కొన్ని దేశాలకే పరిమితం చేయకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలనే లక్ష్యంతో కొత్త కార్యక్రమాలను చేపట్టనున్నారు.**సభ్య దేశాల విశ్వాసం.. జై షా కృతజ్ఞతలు**రెండోసారి ఐసీసీ ఛైర్మన్‌గా ఎన్నిక కావడంపై జై షా హర్షం వ్యక్తం చేశారు. తనపై విశ్వాసం ఉంచిన ఐసీసీ బోర్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచ క్రికెట్ అభివృద్ధికి సభ్య దేశాలతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. అభిమానులు, క్రీడాకారులు, వాణిజ్య భాగస్వాములు, ఇతర భాగస్వాముల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని క్రికెట్ భవిష్యత్తును మరింత బలోపేతం చేయడమే తన లక్ష్యమని వెల్లడించారు.లాస్ ఏంజెలెస్ ఒలింపిక్స్‌లో క్రికెట్ పునరాగమనం కొత్త తరానికి ఈ ఆటను పరిచయం చేసే గొప్ప అవకాశమని ఆయన అభిప్రాయపడ్డారు. కేవలం అంతర్జాతీయ టోర్నమెంట్ల నిర్వహణకే పరిమితం కాకుండా, క్రికెట్‌కు స్థిరమైన భవిష్యత్తును నిర్మించాల్సిన బాధ్యత ఐసీసీపై ఉందన్నారు.ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ రిచర్డ్ థాంప్సన్ కూడా జై షా పునర్నియామకంపై అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్‌ను బలోపేతం చేయడంతో పాటు ద్వైపాక్షిక సిరీస్‌ల ప్రాధాన్యతను కాపాడాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. జింబాబ్వే క్రికెట్ ఛైర్మన్, ఐసీసీ డిప్యూటీ ఛైర్మన్ టావెంగ్వా ముకుహ్లానీ సైతం ఆయన నాయకత్వాన్ని స్వాగతించారు.**ప్రపంచ క్రికెట్‌కు కీలక దశ**ప్రస్తుతం అంతర్జాతీయ క్రికెట్ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. ద్వైపాక్షిక సిరీస్‌లు, ప్రపంచకప్‌లు, ఫ్రాంచైజీ లీగ్‌ల మధ్య సమతుల్యత సాధించడం, క్రీడాకారుల ప్రయోజనాలను కాపాడటం, చిన్న క్రికెట్ దేశాలకు ఆర్థికంగా అండగా నిలవడం ఐసీసీ ముందున్న ప్రధాన సవాళ్లు. వాణిజ్యపరమైన అభివృద్ధితో పాటు ఆటలో సంప్రదాయ విలువలను కాపాడటం కూడా అవసరం.ఈ నేపథ్యంలో జై షా రెండోసారి ఐసీసీ ఛైర్మన్‌గా ఎన్నిక కావడం ప్రపంచ క్రికెట్ పరిపాలనలో కీలక పరిణామంగా నిలిచింది.

అర్ష్‌దీప్ విజయాల వెనుక సమ్రీన్ ప్రోత్సాహం!



- కాబోయే భార్య సహకారంతోనే మానసిక ధైర్యం.. ఆసక్తికర విషయాలు వెల్లడించిన భారత పేసర్

స్పోర్ట్స్ డెస్క్: భారత యువ క్రికెటర్, పేసర్ అర్ష్‌దీప్ సింగ్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. క్రికెట్‌లో తన ప్రదర్శన మెరుగుపడటానికి కాబోయే భార్య సమ్రీన్ కౌర్ అందిస్తున్న ప్రోత్సాహం, సహకారం ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపాడు. మైదానంలో ఒత్తిడిని ఎదుర్కొనే సమయంలో ప్రశాంతంగా ఉండటం, సరైన నిర్ణయాలు తీసుకోవడంలో ఆమె మాటలు తనకు ఎంతో ధైర్యాన్ని ఇస్తాయని పేర్కొన్నాడు.క్రికెట్‌లో విజయాలు సాధించాలంటే శారీరక సామర్థ్యంతో పాటు మానసిక స్థైర్యం కూడా అవసరమని అర్ష్‌దీప్ అభిప్రాయపడ్డాడు. మ్యాచ్‌ల సమయంలో ఎదురయ్యే ఒత్తిడి, వైఫల్యాలను అధిగమించేందుకు కుటుంబ సభ్యులు, ఆత్మీయుల మద్దతు కీలకమని తెలిపాడు. సమ్రీన్ తనకు ఎప్పుడూ అండగా ఉంటూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగేందుకు ప్రోత్సహిస్తుందని వివరించాడు.**ప్రేమను వ్యక్తం చేసిన అర్ష్‌దీప్**గత నవంబర్ 11న న్యూజిలాండ్ పర్యటన సందర్భంగా అర్ష్‌దీప్ సింగ్ సమ్రీన్ కౌర్‌కు ప్రేమప్రతిపాదన చేశాడు. ఈ సందర్భంగా వారిద్దరి ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అప్పటి నుంచి ఈ జంటకు సంబంధించిన విషయాలపై అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. తాజాగా సమ్రీన్ గురించి అర్ష్‌దీప్ చేసిన వ్యాఖ్యలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.**మైదానంలోనూ సత్తా చాటిన పేసర్**న్యూజిలాండ్‌తో జరిగిన చివరి వన్డేలో అర్ష్‌దీప్ సింగ్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు. 30 పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టి భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. వ్యక్తిగత జీవితంలో సమ్రీన్ ప్రోత్సాహం, మైదానంలో తన కష్టపడి ఆడే తత్వం తనకు మరింత ఆత్మవిశ్వాసాన్ని ఇస్తున్నాయని అతడి వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది.



ఘనంగా తేజ సజ్జా నిశ్చితార్థం..

తరలివచ్చిన సినీ, రాజకీయ ప్రముఖులు

'హనుమాన్' చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో తేజ సజ్జా ఓ ఇంటివాడు కాబోతున్నారు. ఆయన తన బ్యాచిలర్ జీవితానికి ముగింపు పలుకుతూ పెళ్లి పీటలెక్కేందుకు సిద్ధమయ్యారు. నేడు హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల మధ్య తేజ నిశ్చితార్థ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావుతో పాటు మెగాస్టార్ చిరంజీవి, రవితేజ, నాని, రానా, రాఘవేంద్రరావు, ప్రశాంత్ వర్మ తదితరులు హాజరయ్యారు. ప్రస్తుతం ఈ వేడుకకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



వచ్చే డిసెంబర్‌లో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో తేజ వివాహం జరగనుంది. ఈ పెళ్లి వేడుకను కేవలం కుటుంబ సభ్యుల సమక్షంలోనే ప్రైవేట్‌గా నిర్వహించనున్నారు. అనంతరం హైదరాబాద్‌లో స్నేహితులు, సినీ ప్రముఖుల కోసం గ్రాండ్‌గా రిసెప్షన్ ఏర్పాటు చేయనున్నారు. కాగా, తేజ వివాహం చేసుకోబోయే అమ్మాయి వివరాలను గోప్యంగా ఉంచారు. ఆమె అమెరికాలో పెరిగారని, ఐటీ రంగంలో వ్యాపారం చేస్తున్నారని తెలుస్తోంది. ఇది పెద్దలు కుదిర్చిన వివాహం అని సమాచారం.ఇక సినిమాల విషయానికొస్తే, 'హనుమాన్', 'మిరాయ్' వంటి విజయాల తర్వాత తేజ పలు క్రేజీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఆయన గతంలో నటించిన 'జాంబిరెడ్డి' సినిమాకు సీక్వెల్‌తో పాటు 'హనుమాన్' సీక్వెల్‌లోనూ నటించనున్నారు.

'వారణాసి' షూటింగ్ పూర్తి..

అసలైన బ్లాస్ట్ ముందుందంటూ జక్కన్న టీమ్ సస్పెన్స్!

ప్రపంచవ్యాప్తంగా సినీ ప్రియులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్, ఎస్.ఎస్. రాజమౌళి, సూపర్ స్టార్ మహేశ్ బాబు కాంబినేషన్‌లో వస్తున్న 'వారణాసి'. 'బాహుబలి', 'ఆర్ఆర్ఆర్' చిత్రాలతో ప్రపంచ వేదికపై తెలుగు సినిమా సత్తాను చాటిన రాజమౌళి తదుపరి చిత్రం కావడంతో దీనిపై అంచనాలు ఆకాశాన్ని అంటాయి. ఈ నేపథ్యంలో చిత్ర బృందం తాజాగా ఒక కీలకమైన అప్‌డేట్‌తో పాటు అభిమానుల్లో మరింత ఉత్కంఠను రేకెత్తించే ఒక హింట్ ఇచ్చింది.

'వారణాసి' చిత్రం షూటింగ్ మొత్తం పూర్తయినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సినిమా అధికారిక 'ఎక్స్' (ట్విట్టర్) ఖాతాలో ఒక పోస్ట్ చేసింది. ప్రస్తుతం సినిమా కీలకమైన పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉందని, విజువల్ ఎఫెక్ట్స్ పనులతో పాటు రీ-రికార్డింగ్ కూడా జరుగుతోందని స్పష్టం చేసింది. త్వరలోనే డబ్బింగ్ పనులు ప్రారంభం కానున్నాయని తెలిపింది. సరిగ్గా ఏడాది క్రితం అత్యంత వైభవంగా జరిగిన ఈ సినిమా అనౌన్స్‌మెంట్ ఈవెంట్ ఎంతటి సంచలనం సృష్టించిందో తెలిసిందే. ఇప్పుడు షూటింగ్ పూర్తికావడంతో సినిమా నిర్మాణంలో మరో ముఖ్యమైన ఘట్టం ముగిసినట్లయింది.

అయితే, ఈ అప్‌డేట్‌లో అసలైన కిక్ చివర్లో ఉంది. "ఇది అప్‌డేట్ అనుకుంటే అప్‌డేట్. కానీ, అసలైన బ్లాస్ట్ కోసం మరికొంత కాలం వేచి ఉండండి" అన్నట్లుగా చిత్ర బృందం తన పోస్ట్‌లో పేర్కొంది. ఈ ఒక్క వ్యాఖ్యతో అభిమానుల్లో, సినీ వర్గాల్లో కొత్త చర్చ మొదలైంది. ఇంతకీ రాజమౌళి ప్లాన్ చేస్తున్న ఆ 'బ్లాస్ట్' ఏంటి? సినిమాకు సంబంధించిన గ్లింప్స్ లేదా మేకింగ్ వీడియో విడుదల చేస్తారా? లేక మహేశ్ బాబు పాత్రకు సంబంధించిన లుక్ రివీల్ చేస్తారా? అంటూ సోషల్ మీడియాలో ఊహాగానాలు వెల్లువెత్తుతున్నాయి.ఈ చిన్న హింట్‌తోనే సినిమాపై అంచనాలు మరో స్థాయికి చేరాయి. ఏది ఏమైనా, పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండటంతో సినిమా అనుకున్న సమయానికే ప్రేక్షకుల ముందుకు రావడం ఖాయంగా కనిపిస్తోంది. ముందుగా ప్రకటించినట్లుగా 'వారణాసి' చిత్రాన్ని 2027 ఏప్రిల్ 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ గ్లోబల్ అడ్వెంచర్ థ్రిల్లర్‌లో మహేశ్ బాబును రాజమౌళి ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి సర్వత్రా నెలకొంది.



'ఆకాశంలో ఒక తార' ట్రైలర్

: అమ్మాయి స్పేస్ డ్రీమ్ వెనుక దుల్కర్!

తెలుగులో ఎప్పుడూ డిఫరెంట్ కథలను ఎంచుకునే దుల్కర్ సల్మాన్, మరోసారి ఒక ఫ్రెష్ కాన్సెప్ట్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. పవన్ సాధినేని దర్శకత్వంలో నటించిన లేటెస్ట్ మూవీ 'ఆకాశంలో ఒక తార'. గీతా ఆర్ట్స్, స్వప్న సినిమా సమర్పణలో సందీప్ గుణ్ణం, రమ్య గుణ్ణం నిర్మించిన ఈ సినిమా ట్రైలర్ రిలీజైంది. కమర్షియల్ హంగుల జోలికి వెళ్లకుండా, ఒక ఎమోషనల్ డ్రామాను తెరపైకి తెస్తున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. అబ్దుల్ కలాం కొటేషన్ తో మొదలైన ట్రైలర్, గోదావరి పల్లెటూరి బ్యాక్ డ్రాప్ లో సాగే ఒక సింపుల్ కథను పరిచయం చేసింది. ఇందులో కల్పన పాత్రలో సాత్విక వీరవల్లి కనిపిస్తున్నారు. ఇంగ్లీష్ కూడా సరిగ్గా రాని ఒక సాధారణ అమ్మాయి, ఆస్ట్రోనాట్ అయి స్పేస్ లోకి వెళ్లాలని పెద్ద కల కంటుంది. చుట్టుపక్కల వాళ్లంతా ఆమె ఆశను చూసి నవ్వుతున్నా, కృష్ణ పాత్రలో దుల్కర్ సల్మాన్ ఆమెకు సపోర్ట్ గా నిలుస్తారు. తన కల కోసం తానే కాలిలా మారి నడిపించాలనుకునే పల్లెటూరి కుర్రాడిగా దుల్కర్ లుక్, బాడీ లాంగ్వేజ్ నేచురల్ గా ఉన్నాయి. ూశ్రీంశీ =ఘఽ – ఇప్పుడు వదలకపోతే.. పెళ్లి జరగదు.. నన్ను వదిలేయండి ప్లీజ్! ట్రైలర్ లో డైలాగ్స్ కంటెంట్ కు తగ్గట్లు సింపుల్ గా, ఎమోషనల్ గా కుదిరాయి. "పది మంది నవ్వితే ఏంటి.. ఒక్కళ్లు నమ్మితే చాలదా కృష్ణ గారూ" అని హీరోయిన్ చెప్పే డైలాగ్ తో పాటు, చివర్లో కారులో దుల్కర్ ఎమోషనల్ అవుతూ "రేపు నువ్వు నన్ను వదిలి వేల కిలోమీటర్లు వెళ్తావ్.. అలవాటు చేసుకో" అని చెప్పే సీన్ టచ్ చేసేలా ఉంది. గ్రామీణ వాతావరణం నుంచి డీఆర్డీవో, ప్రైవేట్ స్పేస్ మిషన్ వరకు కథ మారే తీరును నీట్ గా కట్ చేశారు.ఈ ట్రైలర్ లో శ్రుతి హాసన్ రోల్ సర్ ప్రైజ్ ట్విస్ట్ లా కనిపిస్తోంది. రాకెట్ ప్రయోగాలు చేసే ఒక బోల్డ్ స్పేస్ సైంటిస్ట్ గా, సిగరెట్ తాగుతూ కాస్త రఫ్ యాటిట్యూడ్ ఉన్న 'రోహిణి' పాత్రలో శ్రుతి కొత్తగా కనిపించారు. కల్పన టాలెంట్ ను గుర్తించి తన టీమ్ లోకి తీసుకునే కీలక పాత్రలో ఆమె నటించారు. ఇక ట్రైలర్ ఎండింగ్ లో రుహాని శర్మ ఎంట్రీ ప్లెజెంట్ గా ఉంది. "ఆప్ దోనో కా కహానీ బహుత్ ప్యారా హై" అంటూ ఆమె చెప్పిన డైలాగ్ తో ట్రైలర్ ను కూల్ గా ముగించారుటెక్నికల్ వర్క్ కూడా సినిమాకు బాగానే సెట్ అయినట్లు కనిపిస్తోంది. సుజిత్ సారంగ్ కెమెరా వర్క్ ఒకవైపు గోదావరి విలేజ్ విజువల్స్ ను, మరోవైపు స్పేస్ సెటప్ ను రిచ్ గా చూపించింది. జీవీ ప్రకాష్ కుమార్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సన్నివేశాల్లోని ఎమోషన్ ను బాగా క్యారీ చేసింది. గుణ్ణం గంగరాజు రైటింగ్, ప్రవీణ్ కెఎల్ ఎడిటింగ్ సినిమాకు ప్లస్ అయ్యేలా ఉన్నాయి. రొటీన్ ఫార్ములా సినిమాలకు భిన్నంగా ఒక ఇన్‌స్పైరింగ్ డ్రామాగా 'ఆకాశంలో ఒక తార' రూపొందినట్లు ట్రైలర్ క్లారిటీ ఇస్తోంది. ఎక్కడా ఓవర్ డ్రామా లేకుండా, కంటెంట్ మీద నమ్మకంతో తీసిన సినిమా లాగా అనిపిస్తోంది. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ భాషల్లో నవంబర్ 20న ఈ మూవీ థియేటర్లలో రిలీజ్ కానుంది. మరి ఈ పల్లెటూరి అమ్మాయి స్పేస్ జర్నీ ఆడియన్స్ కు ఏ రేంజ్ లో కనెక్ట్ అవుతుందో చూడాలి.



సంగీత దర్శకుడిగా 15 ఏళ్లు.. అనిరుధ్ భావోద్వేగ సందేశం



సంగీత దర్శకుడిగా 15 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. ఇన్నేళ్ల ప్రయాణంలో ఎన్నో మధుర జ్ఞాపకాలు, విజయాలు సొంతమయ్యాయని పేర్కొంటూ.. ఇంకా సాధించాల్సిన కలలు ఎన్నో ఉన్నాయని, తన అత్యుత్తమ సంగీతం ముందుందని వెల్లడించారు. 15 ఏళ్ల క్రితం ఇదే రోజున తమ తొలి పాట ప్రేక్షకుల ముందుకు వచ్చిందని అనిరుధ్ గుర్తుచేసుకున్నారు. అప్పటి నుంచి ఆగకుండా సాగుతున్న ప్రయాణంలో సంగీతం, జ్ఞాపకాలు, అద్భుతమైన అనుభవాలు ఎన్నో ఉన్నాయని తెలిపారు. తమిళం, తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో పాటలు రూపొందించే అవకాశం దక్కిందని చెప్పారు. స్వతంత్ర సంగీతం, అంతర్జాతీయ కళాకారులతో కలసి పనిచేయడం, వివిధ భాషల్లో పాటలు పాడటం తన ప్రయాణంలో ప్రత్యేక అనుభవాలని పేర్కొన్నారు.

దేశంలోని ప్రముఖ దర్శకులు, నటులు, నిర్మాతలతో కలిసి పనిచేసే అవకాశం లభించిందని అనిరుధ్ తెలిపారు. ట్యూమింగ్ రికార్డులు సృష్టించడం, కోట్లాది మంది శ్రోతలకు చేరువ కావడం, ప్రపంచవ్యాప్తంగా సంగీత కచేరీలు నిర్వహించడం మరచిపోలేని అనుభవాలని చెప్పారు. చార్ట్‌బస్టర్ పాటల నుంచి వేలాది మంది అభిమానులు తమ పాటలను గొంతెత్తి పాడటం వరకు ప్రతి సందర్భం ఎంతో ప్రత్యేకమని పేర్కొన్నారు.ఈ ఏడాది తనకు మరింత ప్రత్యేకమని అనిరుధ్ వెల్లడించారు. 2026లో ఆయన సంగీతం అందించిన ఐదు సినిమాలు ూ×ఖ', 'జననాయగన్', 'ణజ', 'పారడైజ్', 'జైలర్ 2' ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. వీటిలోని పలు పాటలు ఇప్పటికే హిట్‌లుగా నిలిచాయి. 15 ఏళ్ల సంగీత ప్రస్థానానికి ఇంతకంటే మంచి వేడుక ఉండదని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.ఎత్తుపల్లాలు, సవాళ్లు ఎదురైనా ఒక్కరోజు కూడా విరామం తీసుకోకుండా పనిచేశామని అనిరుధ్ చెప్పారు. సంగీతంపై మొదటిరోజు ఉన్న ప్రేమే ఇప్పటికీ తమను ముందుకు నడిపిస్తోందన్నారు. ఇటీవలే కావ్య మారన్‌ను వివాహం చేసుకున్న అనిరుధ్.. అభిమానులు, శ్రోతలు తన పాటలను మళ్లీ మళ్లీ వింటూ, పాడుతూ, ఆదరిస్తూ అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు. 15 ఏళ్ల ప్రయాణం ముగిసినా, ఇంకా లక్షలాది కలలు సాకారం చేసుకోవాల్సి ఉందని, మళ్లీ స్టూడియోలోకి అడుగుపెడుతున్నానని పేర్కొన్నారు.

గడ్డకట్టే నీటిలో 6 గంటలు..

'మాతృభూమి' సినిమా కోసం సల్మాన్ కష్టాన్ని వెల్లడించిన దర్శకుడు



బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ తన సినిమా కోసం ఎంతటి కష్టానికైనా సిద్ధపడతారని మరోసారి నిరూపించారు. ఆయన నటిస్తున్న తాజా చిత్రం 'మాతృభూమి: మే వార్ రెస్ట్ ఇన్ పీస్' షూటింగ్‌లో భాగంగా గడ్డకట్టే చల్లని నీటిలో రోజుకు ఆరు గంటల పాటు గడిపారని దర్శకుడు అపూర్వ లఖీయా వెల్లడించారు. తడిసిన దుస్తులతోనే భోజనం చేస్తూ చిత్రీకరణలో పాల్గొన్నారని తెలిపారు.ఈ సినిమా కోసం తొలుత ముంబైలోని స్టూడియోలో ఓ కీలక సన్నివేశాన్ని చిత్రీకరించాలని భావించారట. అయితే సహజత్వం కోసం సెట్‌లో కాకుండా నిజమైన ప్రదేశంలోనే షూట్ చేయాలని సల్మాన్ సూచించడంతో సెప్టెంబర్ చివర్లో చల్లని నీటిలో చిత్రీకరణ జరిపినట్లు దర్శకుడు చెప్పారు. ఆ నీటి ఉష్ణోగ్రత దాదాపు సున్నా డిగ్రీలకు దగ్గరగా ఉందని వివరించారు. సల్మాన్‌తో పాటు ఇతర నటులు చలికి వణికిపోవడం నటన కాదని, నిజంగానే అంతటి చలిని భరించారని పేర్కొన్నారు.ఈ సన్నివేశాన్ని ఒక్కరోజులో పూర్తి చేయాలనుకున్నా.. రెండున్నర రోజులు పట్టిందని అపూర్వ తెలిపారు. నటీనటులు ఎదుర్కొన్న కష్టాన్ని చూసిన సిబ్బంది, తామే ఆ సీన్ చేస్తున్నంత ఇబిగా చలికి వణికిపోయారని చెప్పారు.సల్మాన్ ఖాన్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి జియో స్టూడియోస్ ఆల్ ఇండియా పంపిణీ బాధ్యతలు చేపట్టగా, విదేశీ పంపిణీని జీ స్టూడియోస్ నిర్వహిస్తోంది. 2026 డిసెంబర్ 4న ఈ సినిమా విడుదల కానుంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com